ప్రభాతనవ

SINGIDI | తెలుగు దినపత్రిక

# సింగిడి

ప్రతి రంగూ ఓ నిజం

singidinews.com

మంగళవారం 28 జులై 2026 | సంపుటి: 1 సంచిక: 41 | పేజీలు 12 | వెల: 6.50

Published from: Hyderabad, Karimnagar, Warangal, Khammam, Nizamabad,Mahabubnagar

## విద్యార్థులకు క్షమాపణలు చెప్పాల్సిందే

### ఎక్స్ వేదికగా రాహుల్ గాంధీ డిమాండ్

**న్యూఢిల్లీ,జులై 27 (సింగిడి):**
దేశవ్యాప్తంగా నిరసనలు చేపడుతున్న విద్యార్థులపై కేంద్ర ప్రభుత్వం, బీజేపీ పాలిత రాష్ట్ర ప్రభుత్వాలు అణచివేత ధోరణిని అవలంబిస్తున్నాయని కాంగ్రెస్ అగ్రనేత, ఎంపీ రాహుల్ గాంధీ మండిపడ్డారు. విద్యార్థులపై కాల్పులు, లాఠీఛార్జీలు, కేసులు నమోదు చేయడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని ఆయన ఆగ్రహించారు.



2



## కరూర్ నియామకాలు చెల్లవ్..

**విజయ్ సర్కార్‌కు హైకోర్టులో షాక్**

2

# గల్లీలో బకాయిలు ఢిల్లీలో డప్పులు!

## రూ.10 వేల కోట్లు ఇంకా పెండింగ్

- విడతలకే పరిమితమైన ప్రభుత్వ చెల్లింపులు
- బకాయిలతో విద్యార్థుల భవిష్యత్తు ప్రశ్నార్థకం
- ముందు బకాయిలు తీర్చండి... తర్వాత ఢిల్లీ చూడండి

**జాతీయ రాజకీయాల్లో తనదైన ముద్ర వేయాలని ప్రయత్నిస్తున్న తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి... ఇప్పుడు సొంత రాష్ట్ర విద్యార్థుల నుంచే ప్రశ్నలు ఎదురవుతున్నాయి. ఇంట గెలిచి రచ్చ గెలవాలి అన్న సామెతను గుర్తు చేస్తూ... ముందుగా తెలంగాణ విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు పూర్తిగా చెల్లించాలని డిమాండ్ చేస్తున్నారు. ఒకవైపు జాతీయ రాజకీయాలపై చర్చలు కొనసాగుతుండగా... మరోవైపు వేలాది మంది విద్యార్థులు తమ ఫీజుల కోసం, సర్టిఫికెట్ల కోసం ఎదురుచూడాల్సిన పరిస్థితి నెలకొంది. ప్రభుత్వం చెబుతున్న కారణాలు ఒకవైపు ఉంటే... విద్యార్థుల ఆవేదన మరోవైపు కనిపిస్తోంది.**

**- స్పెషల్ కరస్పాండెంట్ - సింగిడి**



**బకాయిలు ఇంకా కొండంతే**
విద్యార్థి సంఘాలు, ప్రైవేట్ కళాశాలల యాజమాన్యాలు, ప్రతిపక్ష పార్టీల లెక్కల ప్రకారం... 2020–21 నుంచి 2024–25 విద్యా సంవత్సరాల వరకు ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు పేరుకుపోయి ప్రస్తుతం రూ.10 వేల కోట్ల నుంచి రూ.12 వేల కోట్ల వరకు చేరినట్లు అంచనా. ఈ బకాయిల ప్రభావం రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 20 లక్షల మంది ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, ఈబీసీ విద్యార్థులపై పడిందని వారు చెబుతున్నారు. ప్రభుత్వం ఈ మొత్తాన్ని అధికారికంగా ధృవీకరించకపోయినా... బకాయిల సమస్య తీవ్రతను మాత్రం అంగీకరిస్తోంది.

**విడతలే కొనసాగుతున్నాయి**
ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఒకేసారి భారీ మొత్తాన్ని విడుదల చేయకుండా... దశలవారీ చెల్లింపుల విధానాన్ని అమలు చేస్తోంది. 2026–27 విద్యా సంవత్సరం నుంచి ప్రతి నెల సంక్షేమ శాఖలకు రూ.250 కోట్ల చొప్పున విడుదల చేయాలని నిర్ణయించింది. గత జూన్ నెలాఖరులో తొలి విడతగా రూ.250 కోట్లు విడుదల చేసింది. అయితే ఇది మొత్తం బకాయిలతో పోలిస్తే చాలా తక్కువ మొత్తమే కావడంతో... ఇంకా వేల కోట్ల రూపాయల బకాయిలు అలాగే మిగిలిపోయాయి.

**కారణాలే చెబుతున్నారు**
ప్రభుత్వం మాత్రం ఆలస్యానికి పలు కారణాలు చెబుతోంది. ఈ భారీ బకాయిలు ప్రస్తుత ప్రభుత్వ హయాంలో ఏర్పడినవి కాదని... గత బీఆర్ఎస్ ప్రభుత్వ కాలం నుంచే పేరుకుపోయిన వారసత్వ బకాయిలని వివరిస్తోంది. అదే సమయంలో జీవో నంబర్–9 ద్వారా ఫీజు రీయింబర్స్‌మెంట్ విధానాన్ని పూర్తిగా మార్చి... నిధులను నేరుగా విద్యార్థుల లేదా తల్లిదండ్రుల బ్యాంకు ఖాతాల్లోకి డైరెక్ట్ బెనిఫిట్ ట్రాన్స్‌ఫర్ (డీబీటీ) ద్వారా జమ చేసే విధానాన్ని అమలు చేస్తోంది. ఆధార్ ఈ–కేవైసీ, ఎన్‌పీసీఐ మ్యాపింగ్ వంటి సాంకేతిక ప్రక్రియలు పూర్తికావాల్సి ఉండటంతో చెల్లింపులు ఆలస్యం అవుతున్నాయని ప్రభుత్వం చెబుతోంది. మరోవైపు నిబంధనలు పాటించని కళాశాలలకు నిధులు వెళ్లకుండా తనిఖీలు నిర్వహించడం కూడా ఆలస్యానికి మరో కారణంగా పేర్కొంటోంది.

విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్ అంశం కేవలం బకాయిల చెల్లింపుల సమస్య కాదు... అది లక్షలాది మంది యువత భవిష్యత్తుకు సంబంధించిన సామాజిక బాధ్యత. గత ప్రభుత్వాల నుంచి వచ్చిన బకాయిలైనా, ప్రస్తుత ప్రభుత్వం తీసుకొచ్చిన కొత్త విధానాలైనా... వాటి భారం చివరికి విద్యార్థులపైనే పడకూడదు. ప్రభుత్వం చెప్పే ఆర్థిక, పరిపాలనా కారణాలు ఒకవైపు ఉంటే... చదువు, సర్టిఫికెట్లు, ఉద్యోగ అవకాశాలు కోల్పోతున్న విద్యార్థుల వాస్తవ పరిస్థితి మరోవైపు ఉంది. అందుకే విద్యార్థులు అడుగుతున్నారు.. ముందు మన ఇంట్లో పరిస్థితిని సరి చేయండని.

**విద్యార్థులు నష్టపోతున్నారు**
ప్రభుత్వ వివరణలు ఎలా ఉన్నప్పటికీ... ప్రభావం మాత్రం నేరుగా విద్యార్థులపైనే పడుతోంది. ఫీజు రీయింబర్స్‌మెంట్ అందకపోవడంతో అనేక ప్రైవేట్ కళాశాలలు ఒరిజినల్ సర్టిఫికెట్లు, డిగ్రీ పట్టాలను నిలిపివేస్తున్నాయని విద్యార్థులు ఆరోపిస్తున్నారు. దీంతో ఉన్నత విద్య, ఉద్యోగాల కోసం దరఖాస్తు చేసుకునే అవకాశాలు కూడా దెబ్బతింటున్నాయని ఆవేదన వ్యక్తమవుతోంది. ఈ వివాదంపై తెలంగాణ హైకోర్టు జోక్యం చేసుకుని జూలై 31, 2026లోగా పాత బకాయిలను క్లియర్ చేయాలని, ఆగస్టు 15లోగా తొలి విడత నిధులు జమ చేయాలని ప్రభుత్వాన్ని ఆదేశించింది.



## తెలంగాణ కాంగ్రెస్ వ్యవహారాలపై ఏఐసీసీ సమావేశం

### హాజరైన సీఎం రేవంత్, పీసీసీ చీఫ్

- రాష్ట్రంలో పార్టీ బలోపేతం, పార్టీ నిర్మాణం, సంస్థాగత అంశాలపై సమావేశంలో చర్చ
- తెలంగాణలో చేపడుతున్న కార్యక్రమాలను అధిష్ఠానానికి వివరించిన నేతలు
- వివిధ అంశాలపై అధిష్ఠానానికి నివేదిక అందజేసిన పీసీసీ అధ్యక్షుడు

కాంగ్రెస్ అధిష్ఠానం నిర్దేశించిన ఆరుపాయింట్ల ఫార్ములాపై తెలంగాణకు చెందిన నాయకులతో ఏఐసీసీ చర్చించింది.

- న్యూఢిల్లీ, జులై 27 (సింగిడి)

2

## అయోధ్య విరాళాల చోరీ కేసు

**నివేదిక సమర్పించాలన్న సుప్రీం కోర్టు**

2





## పంజాబ్‌లో మళ్లీ రైతుల ఆందోళన

**ఎన్నికల ముందు బిజెపికి కొత్త తలనొప్పి**

2

## ఫీజు రియంబర్స్‌మెంట్ చెల్లింపులో విఫలం

- విద్యారంగ సమస్యల పరిష్కారంలో అలసత్వం
- యువ ఎమ్మెల్యే యశస్విని రెడ్డికి విద్యాశాఖ అప్పగించాలి
- బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు డిమాండ్

2

**హైదరాబాద్,జులై 27 (సింగిడి):**
ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు చెల్లించకుండా విద్యార్థి, యువత జీవితాలతో సీఎం రేవంత్ రెడ్డి చెలగాటమాడుతున్నారని భాజపా రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు మండిపడ్డారు. మరోవైపు యువత ఎన్నికల్లో పోటీ చేసేలా వయసును 21 ఏళ్లకు తగ్గించాలని కొత్త డ్రామా షురూ చేశారని విమర్శించారు.





## సింగరేణిని భ్రష్టు పట్టించిన కేసీఆర్

2

- కాంగ్రెస్ వచ్చినా మారని పరిస్థితి
- కేంద్రమంత్రి కిషన్ రెడ్డి విమర్శలు

బీఆర్ఎస్ ప్రభుత్వం సింగరేణికి తీవ్ర నష్ట చేకూర్చిందని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత కూడా సింగరేణి మెరుగుపడటం లేదని వ్యాఖ్యానించారు. – న్యూఢిల్లీ,జూలై27 (సింగిడి)

## విద్యార్థుల సంక్షేమమే మా ప్రభుత్వ లక్ష్యం

### ఆకలితో ఏ విద్యార్థి ఉండకూడదు

- ఆర్థిక ఇబ్బందులు ఉన్నా పథకం ప్రారంభిస్తున్నాం
- అల్పాహార పథకాన్ని ప్రారంభించిన డిప్యూటి సిఎం భట్టి

2

తెలంగాణ ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థుల కోసం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన అల్పాహార పథకాన్ని ఖమ్మం జిల్లాలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. రాష్ట్రంలో ఏ విద్యార్థి కూడా అర్ధాకలితో పాఠశాలకు వెళ్లకూడదన్న లక్ష్యంతో సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఈ పథకాన్ని అమలు చేస్తోందని తెలిపారు.

**ఖమ్మం,జూలై27 (సింగిడి)**





## శాంతియుత నిరసనలు తెలిపే హక్కు ఉంది

- ఇది ప్రజాస్వామ్యంలో రాజ్యాంగ్ ఇచ్చిన భరోసా
- చీఫ్ జస్టిస్ జస్టిస్ సూర్యకాంత అభిప్రాయం

నీట్ పేపర్ లీక కేసుకు సంబంధించి విద్యార్థులపై జరిగిన లాఠీచార్జ్ వ్యవహారంపై సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. భారత రాజ్యాంగం ప్రతి పౌరుడికి శాంతియుతంగా నిరసన తెలిపే హక్కును కల్పిస్తుందని, కేవలం నిరసన వ్యక్తం చేస్తున్నారనే కారణంతో పోలీసు బలప్రయోగానికి పాల్పడకూడదని అత్యున్నత న్యాయస్థానం స్పష్టం చేసింది.

2

**న్యూఢిల్లీ,జులై 27 (సింగిడి)**



## భారీ వర్ష సూచన

- బంగాళాఖాతంలో తీవ్ర వాయుగుండం..!
- ఆంధ్రప్రదేశ్, తెలంగాణలో పలు జిల్లాల్లో భారీ వర్షాలు

2

## మాజీ ఎమ్మెల్యే పెద్దికి కేసీఆర్ పరామర్శ

**ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్న మాజీ సిఎం**



2

మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డిని మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ పరామర్శించారు. మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డిని పరామర్శించేందుకు యశోద ఆస్పత్రికి చేరుకున్నారు.

**హైదరాబాద్,జూలై27 (సింగిడి)**

# హైడ్రా కమిషనర్‌ను తొలగించండి

### పదేపదే కోర్టు ఉల్లంఘనలకు పాల్పడడంపై ఆగ్రహం

- ఇలాంటి వ్యక్తి అదే పోస్టులో కొనసాగడం సరికాదు
- లోతుకుంట భూముల వ్యవహారంపై హైకోర్టు విచారణ
- కోర్టులంటే గౌరవం ఉందంటూ క్షమాపణలు కోరిన రంగనాథ్

హైడ్రా కమిషనర్ రంగనాథ్‌కు తెలంగాణ హైకోర్టులో గట్టి ఎదురుదెబ్బ తగిలింది. ఆయన్ను హైడ్రా కమిషనర్ పోస్టు నుంచి తప్పించాలని సీఎస్‌ను ఆదేశించింది. రంగనాథ్‌పై 63 కోర్టు ధిక్కరణ పిటిషన్లు ఉన్నాయని ఉన్నత న్యాయస్థానం ఆగ్రహం వ్యక్తం చేసింది. కోర్టులను ఆశ్రయించే హక్కు ప్రతి ఒక్కరికీ ఉంటుందని పేర్కొంది. ఉన్నతాధికారిగా ఉన్న రంగనాథ్.. కోర్టు ఉత్తర్వులను ఇన్నిసార్లు ధిక్కరించడం సరికాదని ఆక్షేపించింది.

**హైదరాబాద్, జూలై 27 (సింగిడి)**



2



## రాజ్యాంగ స్ఫూర్తితోనే విధులు నిర్వర్తిస్తున్నా

రాజ్యాంగ స్ఫూర్తితోనే తాను విధులు నిర్వర్తిస్తున్నట్లు హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ స్పష్టం చేశారు.

ప్రభాతనవ సింగిడి
ప్రతి రంగూ ఓ నిజం
Singidi
మంగళవారం 28 జులై 2026



# పంజాబ్‌లో మళ్లీ రైతుల ఆందోళన

### ఎన్నికల ముందు బిజెపికి కొత్త తలనొప్పి

**చండీఘడ్,జూలై27 (సింగిడి):**

పంజాబ్‌లో అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో రాజకీయ సమీకరణాలు వేగంగా మారుతున్నాయి. ఇటీవల ప్రధాన నరేంద్ర మోదీ ఆ రాష్ట్ర పర్యటనతో అభివృద్ధి, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల అంశాలను తెరపైకి తీసుకువచ్చి, నూతన రాజకీయ ఒరవడిని సృష్టించాలని భావించిన బీజేపీకి.. ప్రస్తుతం ఇలా రైతులు ఆందోళనకు దిగడం సవాల్‌గా మారింది. భారత్-అమెరికా ప్రతిపాదిత వాణిజ్య ఒప్పందానికి వ్యతిరేకంగా వేలాది మంది రైతులు మరోసారి శంభు సరిహద్దు వద్ద గుమిగూడారు. వారిని ఢిల్లీ వైపు వెళ్లనీయకుండా హరియాణా పోలీసులు అడ్డుకున్నారు. దీంతో అక్కడి పరిస్థితులు 2020-21 వ్యవసాయ చట్టాల ఉద్యమం, 2024 అన్నదాతల ఆందోళనలను గుర్తుచేస్తున్నాయి. ఇరుదేశాల మధ్య ఈ ప్రతిపాదిత వాణిజ్య ఒప్పందం అమల్లోకి వస్తే.. అమెరికా నుంచి భారీ సబ్సిడీలతో వచ్చే వ్యవసాయ, పాల ఉత్పత్తులు భారత మార్కెట్‌లోకి ప్రవేశించే అవకాశముందని రైతు సంఘాలు ఆందోళన చెందుతున్నాయి. ఫలితంగా.. దేశంలో రైతు ఉత్పత్తులకు ధరలు తగ్గి ఆదాయం దెబ్బతింటుందని వారు వాపోతున్నారు. మరోవైపు.. ఒప్పందం పూర్తయ్యే వరకు వేచి చూడాలని ప్రభుత్వం చెబుతున్నప్పటికీ.. ఆ తర్వాత రైతుల ప్రయోజనాలను కాపాడుకునే అవకాశం ఉండదని రైతు సంఘాలు వాదిస్తున్నాయి. ఈ అంశంపై పంజాబ్ బీజేపీ అధ్యక్షుడు కేవల్ సింగ్ ధిల్లాన్ స్పందిస్తూ.. ఇప్పటివరకు ఎలాంటి తుది ఒప్పందం కుదరలేదని, రైతులు తొందరపాటు నిర్ణయాలు తీసుకోవద్దని సూచించారు. అన్నదాతలు, పశుపోషకుల ప్రయోజనాలకు ఎలాంటి భంగం వాటిల్లకుండా కేంద్ర ప్రభుత్వం ఆలోచిస్తోందని ప్రధాని మోదీ కూడా హామీ ఇచ్చారన్నారు. అయితే.. ఈ ప్రతిపాదిత ఒప్పందాన్ని కాంగ్రెస్ తీవ్రంగా తప్పుబడుతోంది. ఈ డీల్ ద్వారా వ్యవసాయం, పాల పరిశ్రమకు తీవ్ర నష్టం వాటిల్లుతుందని ఆరోపిస్తోంది. ఆమ్ ఆద్మీ పార్టీ కూడా ఈ డీల్‌ను రైతులపై 'అతిపెద్ద ద్రోహం'గా అభివర్ణిస్తూ.. ముసాయిదా ఒప్పందాన్ని బహిర్గతం చేయాలని డిమాండ్ చేస్తోంది. అటు.. శిరోమణి అకాలీదళ్ కూడా ఈ ఉద్యమానికి మద్దతు తెలిపింది. పంజాబ్‌లో రైతులు మరోసారి ఇలా ఉద్యమ బాటపట్టడంతో ఎన్నికల వేళ అన్నదాతల సమస్యలే ప్రధాన చర్చాంశంగా మారే అవకాశం కనిపిస్తోంది. 2020లోనూ ఇదే తరహాలో సాగు చట్టాలను వ్యతిరేకిస్తూ నిరసన చేపట్టిన రైతులు.. మరలా ఇప్పుడు అంతర్జాతీయ వాణిజ్య ఒప్పందానికి ప్రతికూలంగా ఆందోళనలకు దిగడం విశేషం. ఇదిలాగే తీవ్రరూపం దాల్చితే విదేశీ వాణిజ్య ఒప్పందానికి వ్యతిరేకంగా దేశంలో జరిగే తొలి భారీ రైతు ఉద్యమం కానుంది.

# కరూర్ నియామకాలు చెల్లవ్..

### విజయ్ సర్కార్‌కు హైకోర్టులో షాక్

**చెన్నై, (సింగిడి)**

విజయ్ ప్రభుత్వానికి మద్రాస్ హైకోర్టులో ఎదురుదెబ్బ తగిలింది. కరూర్ తొక్కిసలాటలో మృతి చెందిన వారి కుటుంబాలకు ఇచ్చిన ఉద్యోగాలు చెల్లవని ఉన్నత న్యాయస్థానం తేల్చి చెప్పింది. రాజ్యాంగ పరిమితులకు లోబడి ప్రభుత్వం వ్యవహరించాలని సూచించింది. ప్రభుత్వ చర్యలపై నియంత్రణ లేకపోతే.. అరాచకం, అశాంతి రాజ్యమేలుతాయని పేర్కొంది. "ప్రభుత్వ ఉద్యోగం అనేది ఉచితంగా పంచిపెట్టేది కాదు. దాన్ని కష్టపడి సాధించాలి. ప్రభుత్వ ఉద్యోగం కోసం ఎంతోమంది ఎదురుచూస్తున్నారు" అని వ్యాఖ్యానించింది. గతేడాది సెప్టెంబర్‌లో జరిగిన టీవీకే ర్యాలీలో చోటుచేసుకున్న తొక్కిసలాటలో 41 మంది మరణించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో బాధితుల కుటుంబాలకు ప్రభుత్వ ఉద్యోగాలు కల్పిస్తామని విజయ్ హామీ ఇచ్చారు. ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత మరోసారి కరూర్ వెళ్లి అర్హతలున్న 32 మందికి వివిధ ప్రభుత్వ శాఖల్లో తాత్కాలిక నియామక పత్రాలను అందజేశారు.

**రెండు వారాల్లోగా నివేదిక సమర్పించండి: అయోధ్య విరాళాల చోరీపై సుప్రీం**

దీనిపై అన్నాడీఎంకే నేత ఆర్.బి. ఉదయ్‌కుమార్ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. చట్టపరమైన విధానాలను పక్కనపెట్టి తాత్కాలిక ప్రాతిపదికన ఉద్యోగాలు ఇచ్చారంటూ హైకోర్టును ఆశ్రయించారు. ప్రభుత్వ ఉద్యోగాల కోసం ఎంతో మంది యువత తీవ్రంగా శ్రమిస్తున్నారని, ప్రభుత్వం ఏ ఉద్యోగ నియామక ప్రక్రియ చేపట్టినా తమిళనాడు పబ్లిక్ సర్వీస్ కమిషన్ ద్వారానే చేపట్టాలని కోరారు. దీనిపై తాజాగా విచారణ చేపట్టి న్యాయస్థానం సీఎం విజయ్ చేపట్టిన ఈ నియామకాలు చెల్లబోవని తీర్పునిచ్చింది.

# భారీ వర్ష సూచన

బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం తీవ్ర వాయుగుండంగా మారనున్న నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్, తెలంగాణలో మంగళవారం పలు జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. ఏపీ, తెలంగాణలోని పలు జిల్లాలకు ఆరెంజ్, ఎల్లో అలర్ట్‌లు జారీ చేయగా.. గంటకు 40 నుంచి 60 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశం ఉందని హెచ్చరించింది.ఏపీ, తెలంగాణకు వాతావరణ శాఖ శుభవార్త చెప్పింది. బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం.. తీవ్ర వాయుగుండంగా మారబోతోందని తెలిపింది. దీంతో.. ఏపీ, తెలంగాణలోని పలు జిల్లాల్లో ఆరెంజ్, ఎల్లో అలర్ట్‌లు జారీ చేసింది. మంగళవారం ఆయా జిల్లాల్లో తెలికపాటి నుంచి మోస్తరు, భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ ప్రకటించింది. దీంతోపాటు.. ఈదురుగాలులు వీచే అవకాశం ఉందని పేర్కొంది.అమరావతి వాతావరణ కేంద్రం ప్రకారం.. ఆంధ్రప్రదేశ్‌లో అక్కడక్కడ భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. అల్లూరి సీతారామరాజు, పోలవరం, కాకినాడ, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి ఏలూరు జిల్లాలో అక్కడక్కడ ఉరుములతో కూడిన తేలికపాటి నుండి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని APSDMA వెల్లడించింది. దీంతోపాటు 40నుంచి 60కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశం ఉంది.అదేవిధంగా శ్రీకాకుళం, విజయనగరం, బాపట్ల, శ్రీ సత్యసాయి, తిరుపతి జిల్లాల్లో చెదురుమదురుగా తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. ఉరుములు, మెరుపులు ఉన్నప్పుడు చెట్లు, హోర్డింగ్‌లు, విద్యుత్ స్తంభాల కింద నిలబడవద్దని హెచ్చరించింది .తెలంగాణ రాష్ట్రంలో కూడా.. చాలా చోట్ల వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. భారీవర్షాలు అక్కడక్కడ కురిసే అవకాశం ఉందని.. గంటకు 30-40 కి.మీ వేగంతో బలమైన ఉపరితల గాలులు వీచే అవకాశం ఉందని పేర్కొంది.ముఖ్యంగా.. పెద్దపల్లి, కరీంనగర్, సిద్దిపేట, మెదక్, యాదాద్రి, మేడ్చల్, హైదరాబాద్, రంగారెడ్డి, వికారాబాద్, నల్గొండ, సూర్యాపేటలో వర్షాలు కురిసే అవకాశం ఉంది. వీటితోపాటు.. అక్కడక్కడ భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది.

# అయోధ్య విరాళాల చోరీ కేసు

### నివేదిక సమర్పించాలన్న సుప్రీం కోర్టు

**న్యూఢిల్లీ,జూలై27 (సింగిడి):**

అయోధ్య రామమందిర విరాళాల చోరీ ఆరోపణల సంబంధిత కేసులో సుప్రీంకోర్టు కీలక ఆదేశాలు జారీచేసింది. కేసు దర్యాప్తు పారదర్శకంగా, సమగ్రంగా చేపట్టేందుకు ప్రత్యేక దర్యాప్తు బృందం(సిట్)లో ఫోరెన్సిక ఆడిటర్‌ను తప్పనిసరిగా చేర్చాలని ఉత్తర్వులిచ్చింది. అలాగే దర్యాప్తు పురోగతిపై కూడా రెండు వారాల్లోగా స్టేటస్ రిపోర్ట్ సమర్పించాలని సిట్‌ను ఆదేశించింది. ఈ కేసు విచారణ కోసం ఐజీ కిరణ్ నేతృత్వంలో సిట్‌ను ఏర్పాటుచేసినట్లు ఉత్తర్‌ప్రదేశ్ ప్రభుత్వం సుప్రీంకోర్టుకు తెలిపింది. కేసు విచారణ వేగంగా, నిష్పాక్షికంగా జరిగేలా అన్ని చర్యలు తీసుకోవాలని ధర్మాసనం స్పష్టం చేసింది. విచారణ సందర్భంగా పిటిషనర్ తరఫు న్యాయవాది ఆలయానికి వచ్చిన విరాళాల వివరాలను ప్రజలకు అందుబాటులో ఉండేలా అధికారిక వెబ్‌సైట్‌లో ఉంచాలని కోరారు. అయితే.. ప్రస్తుతం తాము దర్యాప్తును పూర్తి చేయడంపైనే ప్రధానంగా దృష్టి సారిస్తున్నామని న్యాయస్థానం పేర్కొంది. ఈ నేపథ్యంలో సదరు వివరాలను వెలువరించడంపై ఎలాంటి ఆదేశాలూ ఇవ్వలేదు. సిట్ సమర్పించే నివేదికను పరిశీలించాకే తదుపరి చర్యలపై నిర్ణయం తీసుకుంటామని స్పష్టం చేసింది. దీంతో ఈ కేసు దర్యాప్తు మరింత వేగవంతం కానుంది.

# తెలంగాణ కాంగ్రెస్ వ్యవహారాలపై ఏఐసీసీ సమావేశం

ఈ మేరకు ఏఐసీసీ సంస్థాగత ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్‌తో సమావేశమైన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్, రాష్ట్ర వ్యవహారాల ఇంఛార్జి మీనాక్షి నటరాజన్‌లు సమావేశం అయ్యారు.

తెలంగాణ కాంగ్రెస్ పార్టీ సంస్థాగత బలోపేతం, పార్టీ-ప్రభుత్వం మధ్య సమన్వయం, ఎస్ఐఆర్ అమలు తీరు వంటి కీలక అంశాలపై దిల్లీలో సమీక్ష నిర్వహించారు. తాజా రాజకీయ పరిణామాలపై చర్చ :తెలంగాణ రాష్ట్రంలో తాజా రాజకీయ పరిణామాలు, పార్టీ సంస్థాగత నిర్మాణం, పార్టీ కార్యక్రమాలు, పార్టీ బలోపేతం, పార్టీ-ప్రభుత్వం మధ్య సమన్వయం, ఎస్ఐఆర్ అమలు తీరు, క్షేత్రస్థాయి పార్టీ కార్యకలాపాలపై రాష్ట్ర నాయకత్వం అధిష్ఠానానికి వివరించింది. సంఘటన్ సృజన్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా జాతీయ స్థాయి నుంచి పోలింగ్ బూత్ స్థాయి వరకు పార్టీని బలోపేతం



చేసేందుకు చేపడుతున్న చర్యలను కేసీ వేణుగోపాల్‌కు తెలిపారు. పార్టీ బాధ్యతల అప్పగింత, శిక్షణ కార్యక్రమాలు, సంస్థాగత క్రమశిక్షణ, సమావేశాల నిర్వహణ, అనుసంధాన కేంద్రాల పనితీరు సమీక్ష, కాంగ్రెస్ కనెక్ట్ డిజిటల్ ప్లాట్‌ఫారమ్ వినియోగం వంటి అంశాలపై టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ సమగ్ర నివేదికను అధిష్ఠానానికి సమర్పించారు.

పార్టీ బలోపేతానికి చేపడుతున్న చర్యలపై చర్చ :ఈ సమీక్షలో పార్టీ నిర్మాణాన్ని మరింత బలోపేతం చేయడంతో పాటు, క్షేత్రస్థాయిలో పార్టీ కార్యకలాపాలను వేగవంతం చేయడంపై అధిష్ఠానం పలు సూచనలు చేసినట్లు తెలుస్తోంది. తెలంగాణ కాంగ్రెస్ వ్యవహారాలపై ఏఐసీసీ కీలక సమీక్ష నిర్వహించింది. అదేవిధంగా తెలంగాణలో పార్టీ బలోపేతానికి చేపడుతున్న చర్యలు, ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్-ఎస్ఐఆర్ అమలు తీరు, పార్టీ-ప్రభుత్వం మధ్య సమన్వయం, క్షేత్రస్థాయిలో పార్టీ కార్యక్రమాల నిర్వహణ తదితర అంశాలపై గంటకు పైగా చర్చించినట్లు పార్టీ వర్గాలు తెలిపాయి. అలాగే ఏఐసీసీ అన్ని రాష్ట్రాలకు సూచించిన ఆరు అంశాల కార్యాచరణ-6-పాయింట్ ఫార్ములా అమలు పురోగతిని కూడా కేసీ వేణుగోపాల్ సమీక్షించారు. పార్టీ నిర్ణయాలను క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలు చేయాలని నేతలకు ఆయన సూచించినట్లు తెలిసింది.

# సింగరేణిని భ్రష్టు పట్టించిన కేసీఆర్

కేంద్రం 49 శాతం, తెలంగాణ ప్రభుత్వం 51 శాతం వాటాతో సింగరేణి కొనసాగుతోందని కేంద్ర మంత్రి తెలిపారు. దక్షిణ భారతదేశంలోనే అతిపెద్ద బొగ్గు కంపెనీ సింగరేణి అని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి అన్నారు. సింగరేణి నుంచి కర్ణాటక, ఏపీ, మహారాష్ట్ర, ఎన్‌టీపీసీ కి బొగ్గు సరఫరా అవుతుందని తెలిపారు. మాజీ సీఎం కేసీఆర్.. సింగరేణికి తీరని ద్రోహం చేశారని కిషన్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. సింగరేణి ఆదాయానికి గత ప్రభుత్వం గండికొట్టిందని ఆరోపించారు. రాజకీయ వేదికలకు సింగరేణిని వాడుకున్నారంటూ బీఆర్ఎస్, కేసీఆర్‌పై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ వింత ప్రవర్తన, మొండి వైఖరి వల్లే సింగరేణి సంస్థ తీవ్రంగా నష్టపోయిందని కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. 2014లో సుప్రీంకోర్టు తీర్పు ఆధారంగా బొగ్గు గనులను పారదర్శకంగా వేలం పాట ద్వారా కేటాయించాలని ఆదేశించినప్పటికీ, గత బీఆర్ఎస్ ప్రభుత్వం వేలం పాటల్లో పాల్గొనకుండా నిర్లక్ష్యం వహించిందన్నారు. నూతన బొగ్గు బ్లాకులు లభించక, ఆదాయ మార్గాలు మూసుకుపోయి సింగరేణి వెనుకబడిపోవడానికి కేసీఆర్ ద్రోహమే కారణమని ఆయన ఆరోపించారు. సంస్థను రాజకీయ ప్రయోజనాల కోసం వాడుకున్నారని, గతంలో కేంద్రం ఇచ్చే రూ. 525 కోట్ల నిధులను సక్రమంగా వినియోగించుకోలేకపోయారని విమర్శించారు. 2015లోనే ఒడిశాలోని నైని కోల్ బ్లాకును కేంద్ర ప్రభుత్వం సింగరేణికి కేటాయించినప్పటికీ, నాటి కేసీఆర్ ప్రభుత్వం ఒడిశా ముఖ్యమంత్రితో కనీసం మాట్లాడలేదని కిషన్ రెడ్డి గుర్తుచేశారు. అయితే, ఇటీవల ఒడిశాలో బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత తాము చొరవ తీసుకుని నైని కోల్ బ్లాకకుసంబంధించి అవసరమైన అన్ని అనుమతులను ఇప్పించినట్లు వెల్లడించారు. అలాగే తాడిచర్ల-2 బ్లాకనూకూడా కేంద్రం సింగరేణికి కేటాయించిందని, మణుగూరులోని ఒక బ్లాకనూవేలంలో ఉంచామని తెలిపారు. అయితే ఈ వేలంలో సింగరేణికి పోటీగా తెలంగాణ జెన్కో పాల్గొనడంపై ఆయన అభ్యంతరం వ్యక్తం చేశారు. జెన్కో టెండర్ నుంచి తప్పుకుని, ఆ బ్లాకులు సింగరేణికి దక్కేలా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ విషయమై సీఎంకు లేఖ రాయనున్నట్లు వెల్లడించారు. ఈ మూడు కొత్త బ్లాకులు సింగరేణికి దక్కితే సుమారు 6,500 మందికి ఉద్యోగావకాశాలు రావడంతో పాటు, 830 మిలియన్ మెట్రిక టన్నుల బొగ్గు ఉత్పత్తి జరిగి, దాదాపు రూ. 1.95 లక్షల కోట్ల టర్నోవర్‌తో సంస్థకు, రాష్ట్ర ప్రభుత్వానికి భారీగా ఆదాయం చేకూరుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పబ్లిక పరీక్షల చట్టం గురించి మాట్లాడుతూ.. 2024లోనే ఎలాంటి డిమాండ్లు, నిరసనలు లేకపోయినా ముందస్తు జాగ్రత్తగా ఈ యాంటీ-పేపర్ లీక బిల్లును తీసుకొచ్చామని తెలిపారు. భవిష్యత్తులో ఎవరైనా పేపర్ లీకేజీలకు పాల్పడాలంటే భయపడేలా, గుండెలాగిపోయే స్థాయిలో అత్యంత కఠినమైన నిబంధనలతో ఈ చట్టాన్ని రూపొందించామని చెప్పారు. విద్యా వ్యవస్థలో మార్పుల కోసం ప్రతిపక్ష కాంగ్రెస్ కూడా స్వాగతిస్తుందని భావిస్తే, వారు చట్టాన్ని అడ్డుకునే ప్రయత్నం చేయడం విచారకరమన్నారు. ఫలితాలు వచ్చిన వేళ నిరాశతో విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని, వారిలో ధైర్యాన్ని నింపాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. చివరగా, ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద జరిగిన దాడి ఘటన తీవ్ర బాధాకరమని, దీనిపై ప్రస్తుతం సుప్రీంకోర్టు విచారణ జరుపుతోందని కిషన్ రెడ్డి పేర్కొన్నారు.



# విద్యార్థులకు క్షమాపణలు చెప్పాల్సిందే

ఈ మేరకు ఎక్స వేదికగా పోస్టు పెడుతూ కేంద్ర ప్రభుత్వం, ప్రధాని నరేంద్ర మోదీపై రాహుల్ గాంధీ తీవ్ర విమర్శలు గుప్పించారు. ఇందుకు క్షమాపణలు చెప్పాల్సిందేనని డిమాండ్ చేశారు. బిహార్‌లో నిరసన తెలుపుతున్న విద్యార్థులపై ఏకే-47తో కాల్పులు జరిపారని, వందలాది మంది విద్యార్థులను అరెస్టు చేసి వారిపై ఎఫ్ఐఆర్‌లు నమోదు చేశారనే వార్తలు వస్తున్నాయని రాహుల్ గాంధీ అన్నారు. విద్యార్థులపై ఎలాంటి ఎఫ్ఐఆర్‌లు నమోదు చేయబోమని, వారిని విడుదల చేస్తామని ప్రధాని నరేంద్ర మోదీ ఇచ్చిన హామీ ఏమైందని ఆయన ప్రశ్నించారు. హామీకి విరుద్ధంగా వారిపై క్రూరమైన దాడులు జరుగుతున్నాయని మండిపడ్డారు. ఢిల్లీలో విద్యార్థులపై పె, -లలెట్ గన్‌లు ప్రయోగించారని, బిహార్‌లో ఏకే-47తో కాల్పులు జరిగాయని రాహుల్ ఆరోపించారు. ఉత్తరప్రదేశ్, పశ్చిమ బెంగాల్, బిహార్, ఢిల్లీ.. రాష్ట్రం ఏదైనా విద్యార్థుల గొంతు నొక్కివేయాలనే ధోరణెలి కనిపిస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు.కేంద్ర ప్రభుత్వం నిజాయతీ లేనిదని తాను గతంలోనే చెప్పానని, నిజమైన సంస్కరణలు తీసుకురావడం ఈ ప్రభుత్వానికి సాధ్యం కాదని రాహుల్ విమర్శించారు. ఇచ్చిన హామీల నుంచి వెనక్కి తగ్గడంతో పాటు, విద్యార్థుల గొంతు అణచివేసేందుకు అన్ని మార్గాలను ఉపయోగిస్తోందని చెప్పుకొచ్చారు. దేశంలోని విద్యార్థులందరికీ ప్రధాని మోదీ బహిరంగంగా క్షమాపణ చెప్పాలన్నారు. విద్యార్థులపై కేసులు పెట్టడం కాకుండా, వారిపై దాడులకు పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలని ఈ సందర్భంగా రాహుల్ గాంధీ డిమాండ్ చేశారు. కాగా, జులై 25న బిహార్ బంద్ సందర్భంగా సివాన్ జిల్లాలో పోలీసులు ఏకే-47తో కాల్పులు జరిపినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో ఓ పోలీసు అధికారిని ఉన్నతాధికారులు సస్పెండ్ చేశారు.



### మాజీ ఎమ్మెల్యే పెద్దికి

# కేసీఆర్ పరామర్శ

కేసీఆర్ యశోద ఆస్పత్రి వైద్యులతో మాట్లాడి పెద్ది సుదర్శన్ రెడ్డి ఆరోగ్య పరిస్థితిని, ఆయనకు అందుతున్న చికిత్స వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం పెద్ది సుదర్శన్ రెడ్డి కుటుంబసభ్యులను పరామర్శించారు. పెద్ది కుటుంబసభ్యులకు కేసీఆర్ మనోధైర్యాన్ని అందించారు. కేసీఆర్ వెంట బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్ రావు, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి సత్యవతి రాథోడ్, మాజీ ఎంపీ జోగినపల్లి సంతోష్ కుమార్, మాజీ మంత్రి, ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్, ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డితో పాటు పలువురు పార్టీ నాయకులు ఉన్నారు. రెండు రోజుల క్రితమే యశోద హాస్పిటల్‌లో వైద్య పరీక్షలు చేయించుకున్న పెద్దికి ఆదివారం హనుమకొండలోని ఇంట్లో ఉదయం 7 గంటలకు తీవ్రమైన గుండెపోటు రాగా.. ఆయన భార్య స్వప్న వెంటనే దగ్గరలోని రోహిణి హాస్పిటల్‌కు తీసుకెళ్లారు. కార్డియాలజిస్ట్ మమతారెడ్డి నేతృత్వంలో వైద్యుల బృందం వేగంగా స్పందించి అత్యవసర వైద్యం అందించారు. అత్యవసర సీపీఆర్ అనంతరం మెరుగైన వైద్యం కోసం పెద్ది సుదర్శన్ రెడ్డిని గ్రీన్ ఛానల్ ద్వారా హైదరాబాద్‌లోని యశోద దవాఖానకు తరలించారని తెలిసిందే.

### హైడ్రా కమిషనర్‌ను

# తొలగించండి

మల్కాజిగిరి పరిధిలోని లోతుకుంట భూములకు సంబంధించి గతంలో ఉన్నత న్యాయస్థానం ఆదేశాలను హైడ్రా ఉల్లంఘించిందంటూ శాంతా శ్రీరాం కన్‌స్ట్రక్షన్స్ ప్రైవేట్ లిమిటెడ్ కోర్టు ధిక్కరణ పిటిషన్ దాఖలు చేసింది. హైకోర్టు ఆదేశాలు ఉన్నా.. ఫెన్సింగ్‌ను హైడ్రా సిబ్బంది తొలగించారని పేర్కొంది. ఒకే పిటిషన్‌కు సంబంధించి పలుమార్లు కోర్టు ఉత్తర్వులను హైడ్రా కమిషనర్ ధిక్కరించడం నేరమని హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. ఈ క్రమంలో కోర్టుకు ఆయన హాజరుకావాలని ఆదేశించింది. మరోవైపు రాష్ట్ర ప్రభుత్వం తరఫున అడ్వకేట్ జనరల్ జోక్యం చేసుకుని దీనిపై పూర్తిస్థాయిలో అఫిడవిట్ దాఖలు చేస్తామని తెలిపారు. అఫిడవిట్‌లో రంగనాథ్ క్షమాపణ కోరారు. కోర్టుల పట్ల పూర్తిస్థాయి నమ్మకముందని పేర్కొన్నారు. లోతుకుంట సర్వే నంబర్ 1, 2లో ఉన్న 40 ఎకరాల భూమిలోకి వెళ్లలేదని తెలిపారు. దీనిపై స్పందించిన హైకోర్టు.. రంగనాథ్‌పై 63 కోర్టు ధిక్కరణ పిటిషన్లు ఉన్నాయని, దీనికి కారణమేంటని ప్రభుత్వం తరఫు న్యాయవాదిని ప్రశ్నించింది. ఈ క్రమంలో రంగనాథ్‌ను తొలగించాలని పేర్కొంటూ.. ఆయన స్థానంలో మరొకరిని నియమించాలని ఆదేశించింది. లోతుకుంట భూముల వ్యవహారానికి సంబంధించి తెలంగాణ హైకోర్టులో కీలక పరిణామాలు చోటుచేసుకున్నాయి. ఈ కేసు విచారణ సందర్భంగా హైడ్రా కమిషనర్ రంగనాథ్‌పై హైకోర్టు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసింది. హైడ్రా కమిషనర్ పదవి నుంచి రంగనాథ్‌ను తొలగించాలంటూ.. తెలంగాణ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి ఆదేశాలు జారీ చేసింది. సెక్రటరీ ర్యాంక స్థానంలో ఉన్న ఉన్నతాధికారి.. కోర్టు ఉత్తర్వులను ధిక్కరించడం ఏ మాత్రం సమంజసం కాదని ధర్మాసనం పేర్కొంది. అర్హత కలిగిన అధికారిని హైడ్రా కమిషనర్‌గా నియమించాలని హైకోర్టు సూచించింది. 63 కోర్టు ధిక్కరణ పిటిషన్లపై ఆగ్రహం వ్యక్తం చేసిన న్యాయస్థానం.. లోతుకుంట ప్రైవేటు భూములపై హైడ్రా జోక్యాన్ని తప్పుబట్టింది. హైడ్రా కమిషనర్‌గా రంగనాథ్ కొనసాగితే రూల్ ఆఫ్ లా తప్పుతుందని పేర్కొంది. ఇన్ని ఉల్లంఘనలకు పాల్పడుతున్న అధికారిని ఇంకా అదే పోస్టులో కొనసాగించడం సరికాదని.. రంగనాథ్‌ను తొలగించడం తప్ప మరో ఆప్షన్ లేదని తెలంగాణ హైకోర్టు స్పష్టం చేసింది. ఈ కేసు విచారణ సందర్భంగా హైకోర్టుకు హైడ్రా కమిషనర్ రంగనాథ్ క్షమాపణలు తెలిపారు. కోర్టులు, న్యాయ వ్యవస్థపై తనకు ఎంతో నమ్మకం ఉందని అఫిడవిట్‌లో పేర్కొన్నారు. అలాగే లోతుకుంట సర్వే నంబర్లు 1, 2 పరిధిలోని 40 ఎకరాల భూమిలోకి హైడ్రా బృందం వెళ్లలేదని కోర్టుకు వివరించారు. ఈ విషయంలో పిటిషనర్ అసత్య ఆరోపణలు చేస్తున్నారని కూడా రంగనాథ్ తన అఫిడవిట్‌లో తెలిపారు.

# రాజ్యాంగ స్ఫూర్తితోనే విధులు నిర్వర్తిస్తున్నా: రంగనాథ్

ఆర్టికల్ 21, 48A ప్రకారమే ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణ చేస్తున్నట్లు ఆయన వివరించారు. నిజాయితీ, నిర్భయంతో పనిచేయడమే హైడ్రా ధైర్యం అని అభివర్ణించారు. తెలంగాణ హైకోర్టు ఆదేశాల నేపథ్యంలో హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ సోమవారం హైదరాబాద్‌లో స్పందించారు.

ఇప్పటి వరకు రూ.1.50 లక్షల కోట్ల విలువైన ప్రభుత్వ ఆస్తులను కాపాడామని తెలిపారు. 6 చెరువులను పూర్తిగా పునరుద్ధరించాం.. 20 చెరువుల పనులు కొనసాగుతున్నాయని వివరించారు. వేల ఎకరాల ప్రభుత్వ భూములను తిరిగి ప్రభుత్వానికి అప్పగించామని అన్నారు. బడా భూ కబ్జాదారులపై చర్యల వల్లే హైడ్రాపై దాడులు జరిగాయని పేర్కొన్నారు. ల్యాండ్ మాఫియా తప్పుడు సమాచారంతో కోర్టులను తప్పుదోవ పట్టిస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు.

లోతుకుంటలో రూ.10 వేల కోట్ల విలువైన ప్రభుత్వ భూమిని కాపాడామని హైడ్రా కమిషనర్ వివరించారు. అనుమతులు లేకుండా హెరిటేజ్ గుట్టలను బ్లాస్టింగ్ చేశారని విమర్శించారు. Save the Rocks Society.. స్థానికుల ఫిర్యాదుతోనే హైడ్రా చర్యలు చేపట్టిందని అన్నారు. ప్రభుత్వ భూమిని ఆక్రమించిన వారే తనపై కోర్టు ధిక్కరణ కేసులు వేశారని పేర్కొన్నారు. తనపై మొత్తం 63 కోర్టు ధిక్కరణ కేసులు ఉన్నాయని గుర్తు చేశారు. ఈ కేసులన్నింటినీ చట్టపరంగా ఎదుర్కొంటానని స్పష్టం చేశారు. ఈ కేసుల వెనుక భూ కబ్జాదారులే ఉన్నారని ఆరోపించారు. కోర్టులపై తనకు సంపూర్ణ విశ్వాసం ఉందన్నారు. ప్రభుత్వం ఏ బాధ్యత అప్పగించినా 100 శాతం ఫలితాలు ఇస్తానని రంగనాథ్ చెప్పుకొచ్చారు. చెరువులు, పార్కులతోపాటు ప్రభుత్వ భూముల రక్షణే తమ లక్ష్యమని హైడ్రా కమిషనర్ రంగనాథ్ వివరించారు.

లోతుకుంట భూముల కేసు విచారణ నేపథ్యంలో హైడ్రా కమిషనర్ ఎ.వి.రంగనాథ్‌పై తెలంగాణ హైకోర్టు సోమవారం తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసింది. హైడ్రా కమిషనర్ పదవి నుంచి రంగనాథ్‌ను తొలగించాని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని ఆదేశించింది. సెక్రటరీ ర్యాంక్ స్థానంలో ఉన్న ఉన్నతాధికారి.. కోర్టు ఉత్తర్వులను ధిక్కరించడం ఏ మాత్రం సమంజసం కాదని ఈ సందర్భంగా తెలంగాణ హైకోర్టు ధర్మాసనం వ్యాఖ్యానించింది. అర్హత కలిగిన అధికారిని హైడ్రా కమిషనర్‌గా నియమించాలని ఈ సందర్భంగా ప్రభుత్వానికి సూచించింది. హైడ్రా కమిషనర్‌గా రంగనాథ్ కొనసాగితే రూల్ ఆఫ్ లా తప్పుతుందని అభిప్రాయపడింది. ఆయన్ని తొలగించడం మినహా మరో ప్రత్యామ్నాయం లేదని తెలంగాణ హైకోర్టు పేర్కొంది. ఈ నేపథ్యంలో హైడ్రా కమిషనర్ రంగనాథ్ పై విధంగా స్పందించారు.

# శాంతియుత నిరసనలు తెలిపే హక్కు ఉంది

జూలై 20న 'సంసద్ చలో' కార్యక్రమంలో భాగంగా నీట్ పేపర్ లీక కేసుపై న్యాయం కోరుతూ విద్యార్థులు నిర్వహించిన నిరసన సందర్భంగా పోలీసులు లాఠీచార్జ్ చేయడంతో పాటు టియర్ గ్యాస్ ప్రయోగించారు. ఈ ఘటనపై స్వతంత్ర విచారణ జరపాలని కోరుతూ పలువురు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ఈ పిటిషన్లపై విచారణ సందర్భంగా సుప్రీంకోర్టు రాజ్యాంగబద్ధ హక్కులపై కీలక వ్యాఖ్యలు చేసింది. విచారణ సందర్భంగా చీఫ్ జస్టిస్ మాట్లాడుతూ, భారత రాజ్యాంగం శాంతియుతంగా నిరసన తెలిపే హక్కును పౌరులకు కల్పించిందని పేర్కొంది. ప్రజాస్వామ్య వ్యవస్థలో తమ అభిప్రాయాలను శాంతియుతంగా వ్యక్తం చేసే స్వేచ్ఛ ప్రతి పౌరుడికి ఉందని స్పష్టం చేసింది. అలాగే, కేవలం నిరసన జరుగుతోందనే కారణంతోనే లాఠీచార్జ్ లేదా బలప్రయోగాన్ని సమర్థించలేమని కోర్టు వ్యాఖ్యానించింది. విద్యార్థులపై జరిగిన లాఠీచార్జ్, టియర్ గ్యాస్ ప్రయోగంపై స్వతంత్ర విచారణ జరపాలని పిటిషనర్లు కోరారు. ఈ ఘటనలో పోలీసులు అనుసరించిన విధానంపై ప్రశ్నలు లేవనెత్తుతూ బాధ్యులపై చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ప్రజాస్వామ్య దేశంలో శాంతియుత నిరసనలు ప్రజల ప్రాథమిక హక్కుల్లో భాగమని న్యాయ నిపుణులు పేర్కొంటున్నారు. ప్రజలు తమ సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లేందుకు నిరసనలు ఒక ప్రజాస్వామ్య మార్గమని, అలాంటి సందర్భాల్లో చట్టాన్ని అమలు చేసే సంస్థలు కూడా రాజ్యాంగబద్ధ హక్కులను గౌరవిస్తూ వ్యవహరించాలని అభిప్రాయపడుతున్నారు. సుప్రీంకోర్టు తాజా వ్యాఖ్యలు నిరసన హక్కు, పోలీసుల చర్యల పరిమితులపై మరోసారి దేశవ్యాప్తంగా చర్చకు దారితీశాయి.



# విద్యార్థుల సంక్షేమమే మా ప్రభుత్వ లక్ష్యం

రాష్ట్రానికి ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ విద్యార్థుల ఆరోగ్యం, భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని ఆరోగ్యకరమైన అల్పాహారం అందించాలని ప్రభుత్వం నిర్ణయించిందని భట్టి పేర్కొన్నారు. ఖాళీ కడుపుతో పాఠశాలకు వచ్చే విద్యార్థులు పాఠాలపై ఏకాగ్రత చూపలేకపోతున్నారని, వారి అభ్యాస సామర్థ్యాన్ని పెంచడమే ఈ పథకం ప్రధాన ఉద్దేశమని చెప్పారు. సహజ వనరులు ఎంత ముఖ్యమో, మానవ వనరులు కూడా అంతే ముఖ్యమని పేర్కొన్న డిప్యూటీ సీఎం.. మానవ వనరుల అభివృద్ధిపై పెట్టుబడి పెడితేనే రాష్ట్రం, దేశం అభివృద్ధి చెందుతుందని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న 22 లక్షల మంది విద్యార్థులకు ప్రతిరోజూ అల్పాహారం అందించడం చిన్న విషయం కాదని, ఇది దేశంలోనే కాక ప్రపంచ స్థాయిలో కూడా అరుదైన కార్యక్రమమని వ్యాఖ్యానించారు. ఈ పథకాన్ని రాబోయే మూడు నెలల్లో రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలకు విస్తరిస్తామని తెలిపారు. విద్యార్థులకు వారంలో మూడు రోజులు పాలు, మరో మూడు రోజులు రాగి జావ అందించేలా మెనూను రూపొందించామని వెల్లడించారు. పాలన అంటే అధికారం చెలాయించడం కాదని.. ప్రజల జీవితాల్లో సానుకూల మార్పు తీసుకురావడమే నిజమైన పాలన అని భట్టి విక్రమార్క అన్నారు. ఇందిరమ్మ ఇళ్లను లబ్ధిదారులకు అందించిన సమయంలో వారి కళ్లలో కనిపించిన ఆనందమే ప్రభుత్వ పనితీరుకు నిజమైన గుర్తింపు అన్నారు. మధిర ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో ప్రజా సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకున్నామని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే వాటిని పరిష్కరిస్తామని ఇచ్చిన హామీలను ఇప్పుడు అమలు చేస్తున్నామని చెప్పారు. రైతుల ఖాతాల్లో తొమ్మిది రోజుల్లోనే రూ.9 వేల కోట్లు రైతు భరోసా నిధులు జమ చేశామని, మహిళలకు ప్రతి ఏడాది రూ.20 వేల కోట్ల వడ్డీలేని రుణాలు అందిస్తున్నామని వెల్లడించారు. అలాగే రాజీవ్ ఆరోగ్యశ్రీ కింద చికిత్స పరిమితిని రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షలకు పెంచినట్లు గుర్తు చేశారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ఉచితాలుగా అభివర్ణించడం సరైంది కాదని.. అలా మాట్లాడే వారు పూర్తి అవగాహన లేకుండా వ్యాఖ్యానిస్తున్నారని భట్టి విమర్శించారు. మధిర ప్రజలు తనను గెలిపించడంతోనే కాంగ్రెస్ పార్టీ తనకు డిప్యూటీ సీఎం బాధ్యతలు అప్పగించిందని వారికి కృతజ్ఞతలు తెలిపారు. అల్పాహార పథకం కేవలం మధిర నియోజకవర్గానికే పరిమితం కాదని, తెలంగాణలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో దశలవారీగా అమలు చేయనున్నట్లు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క స్పష్టం చేశారు.

ప్రభాతనవ
SINGIDI తెలుగు దినపత్రిక
సింగిడి
ప్రతి రంగూ ఓ నిజం
Singidi
మంగళవారం
28-7-2026




### రహదారి నిర్మాణ పనులు నాణ్యత ప్రమాణాలతో..

# సకాలంలో పూర్తిచేయాలి

**తెలంగాణ రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు**

**కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో రహదారి అభివృద్ధి పనులను పరిశీలించిన మంత్రి**

**కుత్బుల్లాపూర్, జులై 27 (సింగిడి) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ప్రజలు ఎన్నో సంవత్సరాలుగా ఎదురుచూస్తున్న ప్రధాన రహదారుల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. కొంపల్లి--బహదూర్‌పల్లి రహదారి విస్తరణకు రూ. 130 కోట్లు, గండిమైసమ్మ--మియాపూర్ రహదారి నిర్మాణానికి రూ. 140 కోట్లు, మొత్తం రూ. 270 కోట్లతో చేపట్టిన అభివృద్ధి పనులను తెలంగాణ రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సోమవారం స్థానిక పార్టీ ముఖ్యఅతిలతో కలిసి పరిశీలించి సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ, గత దశాబ్ద కాలంగా అటవీ శాఖ అనుమతులు లభించక ఈ రహదారి పనులు నిలిచిపోయాయని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం అవసరమైన అనుమతులను వేగంగా సాధించి పనులు ప్రారంభించినట్లు పేర్కొన్నారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి ప్రత్యేక కృషితో ఈ రహదారి అభివృద్ధి పనులు వేగవంతమయ్యాయని మంత్రి తెలిపారు. అనంతరం బౌరంపేట్ రోడ్డులో జరుగుతున్న రహదారి విస్తరణ పనులను జిల్లా కలెక్టర్, సంబంధిత శాఖ కమిషనర్, మల్కాజ్‌గిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు, మేడ్చల్--మల్కాజ్‌గిరి జిల్లా కాంగ్రెస్ కమిటీ (డీసీసీ) అధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్, మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్, టీపీసీసీ మాజీ ప్రధాన కార్యదర్శి నర్సారెడ్డి భూపతి రెడ్డి, టీపీసీసీ ప్రోటోకాల్ వైస్ చైర్మన్ బొంగునూరి కిశోర్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బొంగునూరి శ్రీనివాస్ రెడ్డి, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఆర్ లక్ష్మీ, టీపీసీసీ మహిళా ఉపాధ్యక్షురాలు గంగుల అంజలి యాదవ్ లతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ



సందర్భంగా సంబంధిత అధికారులతో మంత్రి సమీక్ష నిర్వహించి, రహదారి నిర్మాణ పనులను నాణ్యతా ప్రమాణాలతో నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని ఆదేశించారు. అటవీ శాఖ, రెవెన్యూ శాఖ, ఇతర సంబంధిత విభాగాలు పరస్పర సమన్వయంతో పనిచేసి పనులను వేగవంతం చేయాలని సూచించారు. ఈ అభివృద్ధి పనులు పూర్తయిన అనంతరం కొంపల్లి, బహదూర్‌పల్లి, గండిమైసమ్మ, బాచుపల్లి, మియాపూర్ ప్రాంతాల మధ్య ట్రాఫిక్ రద్దీ గణనీయంగా తగ్గడంతో పాటు ప్రజలకు వేగవంతమైన, సురక్షితమైన రవాణా సౌకర్యాలు అందుబాటులోకి వస్తాయని మంత్రి వివరించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు, మాజీ కౌన్సిలర్లు, మాజీ సర్పంచ్‌లు, డీసీసీ కమిటీ సభ్యులు, డివిజన్ అధ్యక్షులు, మహిళా కాంగ్రెస్ నాయకులు, ఐ ఎన్ టి యు సి, ఎన్ ఎస్ యు ఐ, అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# ప్రజావాణి ఫిర్యాదులను సమగ్రంగా పరిష్కరించాలి

- జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్

**సంగారెడ్డి బ్యూరో, జూలై 27 (సింగిడి):** ప్రజావాణిలో ప్రజలు సమర్పించే ప్రతి ఫిర్యాదు, వినతిని అత్యంత బాధ్యతతో పరిశీలించి, నిర్దిష్ట రిమార్కులతో సకాలంలో, సమగ్రంగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అధికారులను ఆదేశించారు. ప్రజావాణి ఫిర్యాదుల పరిష్కారంలో జాప్యానికి తావు లేకుండా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచిం చారు. సోమవారం కలెక్టరేట్ గ్రీవెన్స్ హాల్‌లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, అదనపు కలెక్టర్లు సంగీత, పాండులతో కలిసి ప్రజల నుంచి వివిధ సమస్యలకు సంబంధించిన వినతులను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ,



ముఖ్యమంత్రి ప్రజావాణి ద్వారా జిల్లాకు వచ్చిన ఫిర్యాదులతో పాటు జిల్లా ప్రజావాణిలో అందిన వినతులను కూడా సంబంధిత శాఖలు అత్యంత ప్రాధాన్యతతో పరిష్కరించాలని ఆదేశించారు. ప్రతి ఫిర్యాదును వాస్తవ పరిస్థితుల ఆధారంగా క్షుణ్ణంగా పరిశీలించి, స్పష్టమైన నివేదికలు, నిర్దిష్ట రిమార్కులతో పరిష్కరించాలని సూచించారు. పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులపై ప్రత్యేక దృష్టి సారించి త్వరితగతిన పరిష్కరించాలని, ప్రజావాణి ఫిర్యాదులు పెండింగ్‌లో లేకుండా ఎప్పటికప్పుడు క్లియర్ చేయాలని ఆదేశించారు. నేటి ప్రజావాణిలో మొత్తం 99 వినతులు అందాయి. వాటిలో సంగారెడ్డి డివిజన్‌కు 14, నారాయణఖేడ్ డివిజన్‌కు 5, జహీరాబాద్ డివిజన్‌కు 39, కలెక్టరేట్‌కు 41 వినతులు అందగా, అందోల్ డివిజన్‌కు ఎలాంటి ఫిర్యాదులు అందలేదు. అందిన వినతులు ప్రధానంగా రెవెన్యూ, ఉద్యానవన, వ్యవసాయం, పెన్షన్లు, ఇంటర్మీడియట్ విద్యాశాఖ, ఎస్సీ సంక్షేమం, బీసీ సంక్షేమం, పంచాయతీరాజ్, నీటిపారుదల, పోలీసు, రిజిస్ట్రేషన్, కార్మిక, విద్య, ఆర్టీసీ, పౌరసరఫరాలు, మహిళా మరియు శిశు సంక్షేమం, దివ్యాంగులు మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖలు, పురపాలక సంస్థలకు సంబంధించినవి. ఈ కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, సంగారెడ్డి ఆర్డీఓ, కలెక్టరేట్ రెవెన్యూ శాఖ అధికారులు పాల్గొన్నారు.

# ఘనంగా వరుణ యాగం

**కొమురవెల్లి జూలై 27 (సింగిడి):** సిద్దిపేట జిల్లా కొమురవెల్లి మండల కేంద్రం లోని ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీ మల్లికార్జున స్వామి వారి దేవస్థానంలో సోమవారం నాడు వరుణ యాగం అత్యంత వైభవంగా నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, దేవాదాయ శాఖ ఆదేశాల మేరకు ఆలయ ప్రాంగణంలో ఈ ప్రత్యేక పూజా కార్యక్రమాలు జరిగాయి. యాగంలో భాగంగా వేద పండితులు ముందుగా మహాగణపతి పూజ, గౌరీ పూజ, రక్షాబంధనం, స్వస్తి పుణ్యాహవాచనం, నాంది సమారాధన తదితర వైదిక క్రతువులను ప్రారంభించారు. అనంతరం నవగ్రహ, దిక్పాలక, ఏకాదశ రుద్ర, ఋష్యశృంగ పంచాచార్య కలశ స్థాపన, వరుణ కలశ స్థాపన మరియు ప్రధాన రుద్ర కలశ స్థాపన చేసి ప్రత్యేక ఆరాధనలు నిర్వహించారు అటు పిమ్మట మహాగణపతి హోమం, ఆవాహిత మండపదేవతా హవనం, రుద్ర హోమం, వరుణ మూలమంత్ర మరియు జయాది హోమాలతో పూర్ణాహుతి కార్యక్రమాన్ని శాస్త్రోక్తంగా పూర్తి చేశారు. పూర్ణాహుతి అనంతరం స్వామివారికి



అష్టోత్తర శత (108) ఘటాలతో మహా స్నపనం, మహా మంగళహారతి నిర్వహించి, మహామంత్ర పుష్ప సమర్పణ చేశారు. ఈ పూజా కార్యక్రమాలన్నీ వీరశైవ ఆగమోక్త ప్రకారంగా శాస్త్రోక్తంగా కొనసాగాయి. అనంతరం భక్తులకు తీర్థప్రసాద వితరణ మరియు పండితులచే మహాదాశీర్వచనం అందించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కార్యనిర్వహణాధికారి కట్టా సుధాకర్ రెడ్డి, ప్రధాన అర్చకులు మహాదేవుని మల్లిఖార్జున్, సహాయ కార్యనిర్వహణాధికారి బుద్ధి శ్రీనివాస్, పర్యవేక్షకులు, అర్చక బృందం మరియు ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

### ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను

# సత్వరమే పరిష్కరించాలి

**జిల్లా కలెక్టర్ దీపక్ తివారి**



**వికారాబాద్, జూలై 27(సింగిడి):** కలెక్టరేట్ లో సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో అందిన ప్రతి దరఖాస్తూ పై సత్వరమే చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ దీపక్ తివారి అధికారులకు సూచించారు. ప్రజావాణి సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఇ. వెంకటా చారి, ట్రైని కలెక్టర్ సచిన్ బస్వరాజ్ గుట్టుర్, డీఆర్ఓ స్వర్ణలత, డిప్యూటీ కలెక్టర్ (ట్రైనీ) పూజ, జడ్పీ సీఈఓ సుధీర్, లతో కలిసి ప్రజల నుండి ( 165) ప్రజా ఫిర్యాదు లను జిల్లా కలెక్టర్ స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట స్థాయి లో సి ఎం ప్రజావాణికి వచ్చిన ప్రజా వాణి ఫిర్యాదుల రిపోర్ట్ ను జిల్లా కు పంపించారని, జిల్లాకు సంబంధించి వచ్చిన దరఖా స్తులను జిల్లా అధికారులు ప్రత్యేక ద్రుష్టి సారించి పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో వివిధ శాఖల్లో పెండింగ్ లో ఉన్న ప్రజావాణి దరఖాస్తు లను పెండింగ్ ఉంచకుండా సత్వరమే పరిష్కరించాలన్నారు. రెవెన్యూ సమస్యల పరిష్కారానికి మండల స్థాయి అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, వచ్చిన ఫిర్యాదును మీ స్థాయిలో పరిశీలించి పూర్తి చేయాలనీ ఆయన అన్నారు. దీర్ఘకాలికంగా ఉన్న సమస్యలపై దృష్టి సారించి పరిష్కరించే దిశగా అధికారులు పని చేయాలన్నారు. ప్రజావాణిలో ఆరోగ్యం, వ్యవసాయం, గిరిజన సంక్షేమం ,గ్రామీణ అభివృద్ధి, గ్రామ పంచాయతి, హౌసింగ్, పెన్షన్, విద్యుత్తు, విద్యా, శిశు సంక్షేమ శాఖ, మిషన్ భగీరథ, గురుకులాలు తదితర అంశాలపై దరఖాస్తులు వచ్చాయని తెలిపారు.

## పట్నం మహేందర్ రెడ్డి కుటుంబానికి పరామర్శ

**కుత్బుల్లాపూర్, జూలై 27 (సింగిడి):** మాతృ యోగానికి గురైన శాసన మండలి ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డిని కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కోలాను హనుమంత రెడ్డి పట్నం మహేందర్ రెడ్డి నివాసానికి వెళ్లి పరామర్శించారు. మహేందర్ రెడ్డి తల్లి రుక్కమ్మ ఇటీవల మృతి చెందిన నేపథ్యంలో షాబాద్ లోని ఆయన నివాసానికి వెళ్లి రుక్కమ్మ చిత్రపటానికి పూలతో నివాళులర్పించి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో మహాదేవపురం డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సిద్ధనోళ్ల సంజీవరెడ్డి, టౌన్ ప్రెసిడెంట్ కొలను రాజశేఖర్ రెడ్డి , బహదూర్ పల్లి మాజీ సర్పంచ్ శ్రీనివాస్, అంజలి యాదవ్ ఆలేటి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# శెట్టిపల్లిలో పచ్చదనానికి శ్రీకారం

- మొక్కలు నాటిన సర్పంచ్

**ఆమనగల్లు, జూలై 27(సింగిడి):** అమనగల్లు మండలం శెట్టిపల్లి గ్రామంలో గ్రామ సర్పంచ్ తెల్గమల్ల జంగమ్మ-వెంకటయ్య ఆధ్వర్యంలో మొక్కల పంపిణీ నాటే కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. పర్యావరణ పరిరక్షణతో పాటు గ్రామాన్ని పచ్చదనంతో నింపాలనే లక్ష్యంతో చేపట్టిన ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు ఉత్సాహంగా పాల్గొన్నారు. ప్రతి ఒక్కరూ ఒక మొక్క నాటి సంరక్షించాలని సర్పంచ్ పిలుపునిచ్చారు. అనంతరం కేశ ఎల్లయ్య పొలంలో ఫార్మ్ పండ్‌కు ముగ్గు పోశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి లక్ష్మణ్, ఫీల్డ్ అసిస్టెంట్ కొమ్ము కృష్ణయ్య, రైతులు పాల్గొన్నారు.



# నెల్లుట్ల నరసవ్వకు ఉమెన్ లీడర్‌షిప్ డాక్టర్ నేషనల్ అవార్డు

- సామాజిక సేవలకు జాతీయ స్థాయిలో అరుదైన గుర్తింపు
- అవార్డులు బాధ్యతను మరింత పెంచుతాయి
- బీఎస్ఏ జాతీయ అధ్యక్షుడు నల్లా రాధాకృష్ణ

**దుబ్బాక,, జూలై 27 (సింగిడి):** మహిళా సాధికారత, సామాజిక న్యాయం, గ్రామీణాభివృద్ధి, బలహీన వర్గాల సంక్షేమం, మహిళల్లో చైతన్యం కల్పించడం, ప్రజా సేవా కార్యక్రమాల అమలులో విశిష్ట సేవలు అందించిన ప్రముఖ సామాజిక కార్యకర్త నెల్లుట్ల నరసవ్వకు ప్రతిష్ఠాత్మకమైన "ఉమెన్ లీడర్‌షిప్ డాక్టర్ నేషనల్ అవార్డు--2026" ఘనంగా ప్రదానం చేశారు. హైదరాబాద్ బాగ్‌లింగంపల్లిలోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో బహుజన సాహిత్య అకాడమీ (బీఎస్ఏ) ఆధ్వర్యంలో నిర్వహించిన 19వ పశ్చిమ భారతదేశ సదస్సు సందర్భంగా తెలంగాణ రాష్ట్ర షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి, గిరిజన సంక్షేమ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, తెలంగాణ రాష్ట్ర సమాచార కమిషనర్ దేశాల భూపాల్, తెలంగాణ రాష్ట్ర ఎస్సీ--ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య, బీఎస్ఏ జాతీయ అధ్యక్షుడు నల్లా రాధాకృష్ణ చేతుల మీదుగా ఈ జాతీయ పురస్కారాన్ని ఆమెకు అందజేశారు. శాలువా కప్పి, జ్ఞాపిక, ప్రశంసాపత్రం అందించి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ, సమాజ అభివృద్ధిలో మహిళల పాత్ర అత్యంత కీలకమైందని, నిస్వార్థ సేవాభావంతో ప్రజల కోసం పనిచేస్తున్న మహిళలను గుర్తించి జాతీయ స్థాయిలో సత్కరించడం అభినందనీయమని పేర్కొన్నారు. ఇటువంటి పురస్కారాలు సమాజానికి సేవ



చేస్తున్న మహిళలకు మరింత ఉత్సాహాన్ని, బాధ్యతను కల్పిస్తాయని అన్నారు. బీఎస్ఏ జాతీయ అధ్యక్షుడు నల్లా రాధాకృష్ణ మాట్లాడుతూ, సమాజంలో నిశ్శబ్దంగా సేవలందిస్తున్న వ్యక్తులను వెలుగులోకి తీసుకువచ్చి గౌరవించడం ప్రతి సంస్థ బాధ్యత అని అన్నారు. అవార్డులు కేవలం గౌరవ సూచికలు మాత్రమే కాకుండా, మరింత సేవ చేయాలనే బాధ్యతను పెంచే ప్రేరణగా నిలుస్తాయని పేర్కొన్నారు. మహిళా నాయకత్వాన్ని ప్రోత్సహించడం, సేవాభావాన్ని సమాజంలో విస్తరించడం బీఎస్ఏ ప్రధాన లక్ష్యమని తెలిపారు. మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ, నేటి మహిళలు విద్య, వైద్యం, పరిపాలన, సామాజిక సేవ, రాజకీయాలు, వ్యాపారం వంటి అన్నిరంగాల్లో విశేష ప్రతిభ కనబరుస్తున్నారన్నారు. అలాంటి మహిళలను జాతీయ స్థాయిలో సత్కరించడం ద్వారా మరెందరో మహిళలకు స్ఫూర్తి లభిస్తుందని, మహిళా సాధికారత ద్వారానే సమాజ సమగ్రాభివృద్ధి సాధ్యమవుతుందని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర సమాచార కమిషనర్ దేశాల భూపాల్ మాట్లాడుతూ, మహిళల నాయకత్వం కుటుంబానికే కాకుండా సమాజ నిర్మాణానికి కూడా బలమైన పునాదిగా నిలుస్తుందని అన్నారు. ఇలాంటి జాతీయ అవార్డులు మహిళల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించి, మరింత సేవా దృక్పథంతో ముందుకు సాగేందుకు ప్రేరణనిస్తాయని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ఎస్సీ--ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య మాట్లాడుతూ, సేవాభావంతో ప్రజల మధ్య పనిచేస్తున్న మహిళలను గుర్తించి గౌరవించడం గొప్ప విషయమని అన్నారు. అవార్డు స్వీకరించిన అనంతరం నెల్లుట్ల నరసవ్వ మాట్లాడుతూ, ఈ జాతీయ పురస్కారం తన ఒక్కరికే దక్కిన గౌరవం కాదని, తనతో కలిసి పనిచేసిన సహచరులు, మహిళా సంఘాలు, గ్రామ ప్రజలు, తనకు అండగా నిలిచిన ప్రతి ఒక్కరికీ దక్కిన గుర్తింపుగా భావిస్తున్నానని తెలిపారు. ఈ అవార్డు తనపై మరింత బాధ్యతను పెంచిందని, భవిష్యత్తులో కూడా మహిళా సాధికారత, సామాజిక న్యాయం, గ్రామీణాభివృద్ధి, బలహీన వర్గాల సంక్షేమం, ప్రజా సేవా కార్యక్రమాల్లో మరింత అంకితభావంతో పనిచేస్తానని పేర్కొన్నారు. బీఎస్ఏ జాతీయ అధ్యక్షుడు నల్లా రాధాకృష్ణ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో దేశవ్యాప్తంగా విద్య, వైద్యం, సాహిత్యం, సామాజిక సేవ, మహిళా సాధికారత, మానవ హక్కులు, ప్రజా సంక్షేమం తదితర రంగాల్లో విశిష్ట సేవలు అందించిన పలువురు ప్రముఖులకు జాతీయ అవార్డులను ప్రదానం చేశారు. వారి సేవలు సమాజాభివృద్ధికి మార్గదర్శకంగా నిలుస్తాయని, భావితరాలకు స్ఫూర్తినిస్తాయని వక్తలు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ దిలీప్ కుమార్, బీఎస్ఏ రాష్ట్ర కమిటీ ఎగ్జిక్యూటివ్ సభ్యులు గుర్రాల శ్రీనివాస్, కుంబాల రవి, జాతీయ, రాష్ట్ర స్థాయి నాయకులు, సాహితీవేత్తలు, సామాజిక కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, మహిళా సంఘాల ప్రతినిధులు, విద్యావేత్తలు, యువజన నాయకులు, వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# నవాబుపేట మండలానికి ఇద్దరు పార్టీ అధ్యక్షులు

**ఇద్దరు సర్పంచ్ సంఘాల అధ్యక్షులు**

**గెలిచిన ఓడిన వారి మధ్య కోల్డ్ వార్**

**అయోమయంలో కార్యకర్తలు**

**వికారాబాద్, జూలై 27(సింగిడి):** వికారాబాద్ జిల్లాలోనే నవాబుపేట మండలంలో కొంత రాజకీయ చైతన్యం అధికమని చెప్పవచ్చు. ఈ మండలం నుండి ఇద్దరు ఎమ్మెల్యే లు, ఒక ఎమ్మెల్సీ, ఒక రాష్ట్ర స్థాయిలో నామినేటెడ్ పదవిని అలంకరించిన ఉద్దండులు ఈ మండలానికి చెందిన వారుకావడం విశేషం. అంతే కాకుండా వికారాబాద్ రాజకీయాలను నాటినుండి నేటి వరకు ప్రభావితం చేయడంలో ఈ మండలం నాయకులకు చెల్లింది. నాటి సమితి పాలన నుండి నేటి అసెంబ్లీ స్థానం రాజకీయాల వరకు ఎందరో నాయకులు నవాబుపేట మండలం నుండి ఉన్నత మైన ప్రాతినిధ్యం వహించారు. అయితే ప్రస్తుతం చేవెళ్ళ నియోజకవర్గం పరిధిలో ఉన్న ఈ మండలం జిల్లా వికారాబాద్ పరిధిలో ఉండటంతో వికారాబాద్ రాజకీయాలపై కొంత ప్రభావం తగ్గుముఖం పట్టిన నేపథ్యం కొనసాగుతున్నది. అయితే గత అసెంబ్లీ ఎన్నికల్లో బీ ఆర్ ఎస్ నుండి కాలె యాదయ్య, కాంగ్రెస్ పార్టీ నుండి పమేన భీమ్ భరత్, బీజేపీ నుండి మాజీ ఎమ్మెల్యే కె ఎస్ రత్నం, తదితరులు ఎమ్మెల్యే అభ్యర్థులుగా పోటీ పడ్డారు స్వల్ప మెజారిటీ తో కాంగ్రెస్ అభ్యర్థి పై బీ ఆర్ ఎస్ అభ్యర్థి కాలె యాదయ్య విజయం ఆధించారు. కొన్నాళ్లకు ఆయన అధికార పార్టీ కాంగ్రెస్ లో చేరారు. దీంతో యాదయ్య స్వంత మండలమైన నవాబుపేట లో అసలు రాజకీయం మొదలైయింది. ఇక్కడే సానుభూతి సంపాధించాలని ఓడినా అభ్యర్థులు వారి అనుచరఘనాన్ని ఒడిసి పట్టుకుని పరోక్షంగా ప్రత్యక్షంగా ఎమ్మెల్యే యాదయ్య





పై యుద్ధం మొదలు పెట్టారు. ఈ నేపథ్యంలో పార్టీ మారిన ఎమ్మెల్యే వర్గీయులు ఒక వర్గంగా, ఓటమి చెందిన భీమ్ భరత్ అనుచరులు ఒక వర్గంగా మారారు. ఒకరిపై ఒకరు పరోక్ష, ప్రత్యక్ష దూషణలు, దాడులు చేసుకుంటూనే ఉన్నారు. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్ష పదవి ఆశం ముందుకు వచ్చింది. దీంతో అధ్యక్షునిగా ఉన్న మేడి పల్లి వెంకటయ్య స్థానంలో మరొకరిని నియమించే యత్నం జరుగుతుందని తెలుసుకున్న వెంకటయ్య ఆయన ఆరాధ్యుడు మండలానికి చెందిన నాయకుడు ఎమ్మెల్సీ కొంపల్లి యాదవరెడ్డి వరకు విషయం చేరింది. దీంతో ఎమ్మెల్యే యాదయ్య అనుకున్న వ్యక్తికి కాకుండా వెంకటయ్యనే కొనసాగించడానికి నిర్ణయం తీసుకున్నారు. దీంతో కొన్నాళ్ళు ఈ విషయం సద్దు మణిగింది. మే 12, 26 న టి పి సిసి నుండి సీనియర్ నాయకుడు సామ వెంకట్ రెడ్డిని మండల అధ్యక్షునిగా నియమిస్తూ ఆర్డర్ విడుదలైయింది. అప్పటి నుండి ఇప్పటి వరకు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షునిగా సామ వెంకట్రెడ్డి కొనసాగుతున్న తరుణంలో ఈ నెల 20 అదే పి సీ సీ నుండి ఎమ్మెల్యే యాదయ్య వర్గానికి చెందిన రావుగారి వెంకట్ రెడ్డి ని మండల అధ్యక్షునిగా నియమిస్తూ మరో ఆర్డర్ విడుదల చేసింది. దీంతో యాదయ్య కు వ్యతిరేకంగా ఏకంగా గాంధీ భవన్ ముందు నిరసన తెలిపారు. అప్పటి నుండి ఇద్దరు అధ్యక్షులుగా కొనసాగుతున్న తీరు కార్యకర్తలను, ప్రజలను అయోమయానికి గురి చేస్తుంది. అంతేకాకుండా ఇప్పటి వరకు కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా గ్రూప్ ఒకటి ఉండేది. అది కూడా రెండు గ్రూపులుగా మారాయి. రెండు గ్రూపుల్లో ఇరువర్గాల నాయకులు కార్యకర్తలు ఉన్నారు. ఇదిలా ఉండగా మండల సర్పంచ్ ల సంఘం మండల అధ్యక్షినిగా ఎమ్మెల్యే యాదయ్య వర్గీయుడు దాతపూర్ సర్పంచ్ బల్వంత్ రెడ్డి ని కొందరు సర్పంచులు ఎన్నుకొన్నారు. అప్పటి నుండి ఆయన సంఘం పెద్దగా వ్యవహరిస్తున్నారు. అయితే ఇటీవల భీమ్ భరత్ వర్గీయులైన సర్పంచ్ లు ఎల్ల కొండ సర్పంచ్ కొండల్ యాదవ్ ను సర్పంచ్ ల సంఘం అధ్యక్షునిగా ఎన్నుకుని ప్రకటించుకున్నారు. ఆయన సంఘం పెద్దగా వ్యవహరిస్తున్నారు. మరో అడుగు ముందుకు వేసి ఒక వర్గం వారు ఆదివారం ఉప సర్పంచ్ ల సంఘాన్ని ఎన్నుకున్నారు. మరో వర్గం కూడా రేపో మాపో మరో సంఘం ఏర్పాటు చేయనున్నారని తెలుస్తోంది. ప్రస్తుతం రెండు వర్గాలుగా కొనసాగుతున్న వారిలో అధికులు ఎమ్మెల్యే యాదయ్య అనుచరులే ఉండటం కోసమేరుపు. ఈ పరిణామం ఇతర పార్టీలకు అలుసుగా మారే ప్రమాదాన్ని అధిష్ఠానం గుర్తించాలని క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని లేదంటే పార్టీకి జరిగే నష్టం స్వీయంకృపరాదం కాక తప్పదని పరిశీలకులు హెచ్చరిస్తున్నారు.

## విత్తన మేళాను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

**వ్యవసాయ అధికారి శ్రీనివాస్ గౌడ్**




**ఆమనగల్లు, జూలై 27(సింగిడి):** ఆమనగల్లు మండల రైతు వేదికలో రాష్ట్ర ప్రభుత్వం తరఫున వర్షాభావ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని ఈ నెల 27 నుంచి 29వ తేదీ వరకు ప్రత్యేక విత్తన మేళాను ఏర్పాటు చేశారు. ఈ మేళాలో కందులు, పెసర, మినుము, ఆముదాలు, కూరగాయల విత్తనాలు వంటి తక్కువ నీటి వసతితో పండే స్వల్పకాలిక విత్తనాలు రైతులకు అందుబాటులో ఉండనున్నాయి. వర్షాభావ పరిస్థితుల దృష్ట్యా వరి సాగుకు బదులుగా ఆరుతడి పంటలను సాగు చేసుకోవాలని వ్యవసాయ అధికారి పి. శ్రీనివాస్ గౌడ్ రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఈవోలు నికితా, మీనాక్షితో పాటు స్థానిక రైతులు మరియు డీలర్లు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులు ప్రారంభించిన మాజీ కార్పొరేటర్



**అల్వాల్, జులై 27 (సింగిడి):** అల్వాల్ జిహెచ్ఎంసి పరిధిలోనిమచ్చ బొల్లారం లో మౌలిక వసతులు కల్పన కోసం ప్రేమ్ నగర్ కాలనీలో 30 లక్షల వ్యయంతో కూడిన అభివృద్ధి పనులను శ్రీకారం చుట్టిన స్థానిక మాజీ కార్పొరేటర్ రాజ్ జితేంద్రనాథ్. ఈ కార్యక్రమంలో నాయకులు డివిజన్ ప్రెసిడెంట్ లడ్డు రెడ్డి,సురేందర్ రెడ్డి బొబ్బిలి, వెంకటేష్ గౌడ్, సర్వేష్ యాదవ్, శ్రీశైలం యాదవ్, సురేందర్, కెసిఆర్, దేవేందర్, కాలనీ వారు గిరి, రాజ్,సంతోష్, మనీ కుమార్, రవి, సాయి, ఎస్, వి రావు, విజయ్, భాస్కర్,నాయుడు, మంజుల, రాజ్యలక్ష్మి,వసుధ, అరుణ, రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## గనుల తవ్వకాలు ఆపాలి



**ఆమనగల్లు, జూలై 27(సింగిడి):** ఆకుతోటపల్లి గ్రామంలోని సర్వే నంబర్ 304లో జరుగుతున్న మైనింగ్, క్వారీ పనులను నిలిపివేయాలని కోరు తూ గ్రామస్థులు కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించారు. సర్వే నంబర్ 302, 304 పరిధి లోని స్టోన్ క్రషర్ల వల్ల పాఠశాల విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్లు వారు తెలిపారు. దుమ్ము, శబ్ద కాలుష్యం కారణంగా విద్యార్థుల ఆరోగ్యం క్షీణిస్తోందని ఆందోళన వ్యక్తం చేశారు. గ్రామస్థుల ఫిర్యాదుపై స్పందించిన అదనపు కలెక్టర్, తక్షణమే విచారణ జరిపి నివేదిక ఇవ్వాలని కాలుష్య నియంత్రణ మండలి మైనింగ్ శాఖ అధికారులను ఆదేశించిన్నట్లు గ్రామస్తులు తెలిపారు.

# ఎడిటోరియల్

Editorial

## జవాబుదారీతనం కోల్పోవడంతోనే ప్రజా ఉద్యమాలు!

దేశంలో యువత తక్షణ స్పందన కోరుకుంటోంది. సమస్యలపై తక్షణ చర్యలను కోరుతోంది. రాజకీయ నాయకులు లేదా పాలకులు సమస్యలపై తక్షణమే స్పందించి చర్యలు తీసుకోవడంలో విఫలం అవుతు న్నారు. కావాలనే తాత్సారం చేస్తున్నారు. దీంతో ప్రజల్లో తీవ్ర నిరాశా, నిస్పృహలు ఉన్నాయి. ఏ సమయంలో చేయాల్సిన పనిని అప్పుడే చేయడం లేదు. నాన్చివేత ధోరణి కారణంగా దేశం అడుగు ముందుకు వేయడం లేదు. జిఎస్టీని తీసుకుని వచ్చి గొప్పలు చెప్పారు. ప్రజలు దీనికి బలవుతున్నా పట్టించుకోలేదు. ఇప్పుడు జిఎస్టీ శ్లాబ్‌లను తగ్గించాలని కోరుతున్నా పట్టించుకోవడం లేదు. ఆహార ధరలు పెరుగుతున్నా పట్టింపు లేదు. మందుల మాఫియాను అరికట్టడం లేదు. అవినీతి వేళ్లూనుకుని పోయింది. అయినా పట్టించుకోవడం లేదు. ఇలా ఒకటేమిటి అనేకానేక సమస్యలు ఉన్నాయి. ఇవన్నీ పట్టించుకోక పోవడం వల్లనే ..నీట్ పేపర్ లీక్ తరవాత యువత ఉద్యమించింది. ఇది మొదలూ కాదు..అంతం కూడా కాదని పాలకులు గుర్తిం చాలి. ఇంతటితో ఇక పీడ విరగడ అయ్యిందని పాలకుల భావిస్తే అంతకుమించి మూల్యం చెల్లించుకో తప్పదు. యువత బొద్దింకలుగా మారి దేశ రాజధాని ఢిల్లీని చుట్టుముట్టే పరిస్థితి ఎందుకొచ్చిందని ఆత్మపరిశీలన చేసుకోవాలి. పార్లమెంట్ జరుగుతోంది. అయినా సమస్యలపై చర్చించడం లేదు. ఆరోరోజు కూడా విపక్షాలు ప్రధాని మోడీ, అమిత్ షాలు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేస్తూ సభాసమయాన్ని వృధా చేస్తున్నాయి. ఇది ప్రజల సమయం, ప్రజలు ఇచ్చిన అధికారం అని గుర్తించాలి. ఇలాగే చేస్తూ పోతే..పార్లమెంటులో గబ్బిలాల్లా ఏళ్ల తరబడి పట్టుకుని వేళ్లాడుతున్న నేతలను కూడా తొలగించడానికి ఉద్యమించక తప్పదేమో. ప్రశ్నపత్రాలు లీక్ కావడం ఇదే మొదటిసారి కాదు. గతంలో అనేక సందర్భాలలో జరిగాయి. దశాబ్దాల క్రితం ఇలాంటి ఘటనలు జరిగినప్పుడు మంత్రులు రాజీనామా చేసిన ఉదంతాలు కూడా ఉన్నాయి. కానీ ఇప్పుడే ఎందుకింత ఉద్యమం జరిగిందంటే కారణం యువతలో ఉన్న ఆక్రోశమని గుర్తించాలి. నాయకుల తీరుపట్ల ప్రజల్లో, ముఖ్యంగా యువతలో నిరాశా నిస్పృహలు పెరిగిపోతున్నాయని గ్రహించాలి. ప్రజాస్వామ్యాన్ని నిలబెట్టే మూల స్తంభాలు తమ బాధ్యతల నుంచి దూరం జరగడం కూడా ప్రస్తుత దుస్థితికి కారణం. చట్టసభల్లో సమస్యలపై చర్చించి, వాటికి పరిష్కారం చూపడం లేదు. అసలు సమస్యలనే గుర్తించడం లేదు. ఇకవాటిపై చర్చల గురించి ఆలోచన తరవాత. ప్రధాన ప్రతిపక్షం సమస్యలపై చర్చ చేయకుండా సభను స్తంభింప చేయడం మాత్రమే చేస్తోంది. అధికార పక్షం ప్రజల సమస్యలకు జవాబు ఇవ్వండ లేదు.

కేవలం తమ స్వప్రయోజనాల కోసం పార్లమెంటును నడపుతున్నారా అన్న భావన కులుగుతోంది. బొద్దింకలు చేపట్టిన ఆందోళన విరమణతో ప్రస్తుత సమస్య తాత్కాలికంగా సమసిపోతే పోవచ్చు. కానీ ప్రధాన వ్యవస్థలు తమ బాధ్యతను గుర్తించి మెలగని పక్షంలో మరో సమస్య వచ్చినప్పుడు ఆందోళనలు ఇంతకు మంచి ఊపందుకుంటాయి. మన దేశంలో ప్రజాస్వామ్య వ్యవస్థ బలంగా ఉన్నందువల్లే మనం స్వేచ్ఛగా జీవించగలుగుతున్నాం. దానిని బలహీనపరచడమంటే ప్రజాస్వామ్యం మనుగడే ప్రమాదంలో పడుతుంది. వ్యవస్థలకు వ్యతిరేకంగా కాకుండా వాటిల్లో జవాబుదారీ తనాన్ని తీసుకురావడానికి పోరాడవలసిన సమయం ఇప్పుడు ఆసన్నమైంది. కాక్రోచ్ జనతా పార్టీ కోరుతున్నది అదే కనుక నేతలు తమ పద్దతిని మార్చుకుంటే మంచిది. ముఖ్యంగా రాజకీయ పార్టీలు కూడా ఇప్పుడు ఆత్మపరిశీలన చేసుకోవాలి. ఒక సామాన్యుడైన అభిజీత్ దీప్కే ప్రారంభించిన కాక్రోచ్ జనతా పార్టీ వెనుక నిలబడడం ద్వారా కాంగ్రెస్ తదితర పార్టీలు ఓ రకంగా తమ ఉనికిని కోల్పోయానే చెప్పాలి. వారు చేయాల్సిన పనిని వారి పార్టీలు చేయలేకపోయాయి. ఈ దుస్థితి ఎందుకొచ్చిందో రాజకీయ పార్టీలు ప్రశ్నించుకోవాలి. సామాన్య ప్రజలు చేపట్టిన ఆందోళనకు దిగి రావాల్సిన పరిస్థితి ఎందుకొచ్చిందో పాలకులు కూడా గ్రహించాలి. ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రజలను, ప్రత్యర్థులను భయపెడుతూ ఎంతో కాలం మనుగడ సాగించలేమని పాలకులు గుర్తించాలి. ప్రజాస్వామ్యం మౌలిక సూత్రాలను ఆచరించి అమలు చేస్తామన్న నమ్మకాన్ని పాలకులు ప్రజల్లో కల్పించాలి. . పరిస్థితి చేయి దాటిపోతోందని గ్రహించిన తరవాతనే కేంద్ర ప్రభుత్వ పెద్దలు అప్పటికప్పుడు నిర్ణయాలు తీసుకున్నారు. సోషల్ మీడియా ఇంతలా విస్తరించిన ఈ కాలంలో ఏ విషయాన్ని కూడా దాచిపెట్టలేమని ప్రభుత్వాలు, ప్రధాన పార్టీలు గుర్తించాలి. ముఖ్యంగా యువతలో పేరుకుపోతున్న నిరాశా నిస్పృహలకు సమాధానం చెప్పాలి. పార్లమెంటులో ఎప్పటికప్పుడు ప్రధాన సమస్యలపై అర్థవంతమైన చర్చలు సాగాలి. సమస్యలు పరిష్కారం అయ్యేలా తక్షణ చర్యలకు పూనుకోవాలి. దాశాబ్దాలుగా సమస్యలను నానపెడుతూ మరిని కొత్త సమస్యలకు కారణం కారాదు. అలాగే పాలకలు విలాసాలు వీడాలి. ప్రజల సొమ్మకు జవాబుదారీ తనాన్ని అలవర్చుకోవాలి. జల్సాలు చేసేందుకు చేసే ప్రయత్నాలను ఇప్పటికైనా ముగించాలి. లేదంటే ఏ చిన్న సంఘటన జరిగినా ఆందోళనలు మరింత ఉదీథంగా పుట్టుకురావొచ్చు. ఇప్పుడున్న నేతలు ఎవరినీ ప్రజలు ఎవరినీ నమ్మలేని పరిస్థితి ఏర్పడుతోంది. దానిని అధిగమించకపోతే పాలకులకు ఎదురుదెబ్బలు తప్పవు..

## బహుముఖ ప్రజ్ఞాశాలి రావి కొండల రావు

### రావి కొండలరావు వర్ధంతి

ప్రముఖ సీనియర్ నటుడు, రచయిత, దర్శక నిర్మాత, సాహితీవేత్త, పాత్రికేయుడు రావి కొండలరావు. సినిమా రచనలే కాకుండా ఆంధ్రపత్రిక, ఆంధ్రప్రభ, ఆంధ్రజ్యోతి, జ్యోతి, రచన, యువ, ఉదయం, పుస్తకం, విపుల మొదలైన వివిధ పత్రికలలో రచనలు చేశారు.



హాస్య రచయితగా గుర్తింపు పొందారు. సుకుమార్ అనే కలంపేరుతో కూడా కొన్ని రచనలు చేశారు. ఆయన 1932, ఫిబ్రవరి 11న సామర్లకోటలో జన్మించారు. తండ్రి పోస్టుమాస్టరు పదవీ విరమణ తర్వాత శ్రీకాకుళంలో స్థిరపడ్డారు. వీరి పూర్వీకులు శ్రీకాకుళం జిల్లాకు చెందినవారు కావడంతో వీరు తండ్రి పదవీ విరమణ తర్వాత స్థిరపడ్డారు. కాకినాడలో మద్రాసు ఆనందవాణి పత్రికలో సర్‌ఎడిటర్ గా పని చేశారు. కొన్నాళ్ళు రమణ గారింట్లో ఉన్నారు.

కొన్నాళ్ళు కేరళ వెళ్ళి, ఒక మలయాళం సినిమాకు డబ్బింగ్ డైలాగులు రాశారు. నరసరాజుగారి సిఫార్సు ద్వారా కొండలరావుకు పొన్నలూరి బ్రదర్స్ వారి సినీ సంస్థలో స్టోరీ డిపార్ట్మెంట్లో ఉద్యోగం వచ్చింది. కామేశ్వరరావు సిఫార్సుతో శోభ సినిమాలో కొండలరావు సినీ నటుడుగా తొలిసారి కనబడ్డారు. ఆయనకు రాధాకుమారితో వివాహం అయింది. ఇద్దరూ తమిళ సినిమాలకు డబ్బింగ్ చెప్పేవారు. సినిమాలకు అసిస్టెంట్ డైరెక్టర్గా అవస్థలు పడేకంటే వేషాలే వెయ్యరాదా అని ముళ్ళపూడి వెంకటరమణ అనేవారట. ఆదుర్తి సుబ్బారావు తీసిన 'దాగుడు మూతలు' సినిమాలో డాక్టరు వేషం లభించింది. విజయచిత్ర సినీ మాసపత్రికలో ఎడిటర్ చేశారు. రాధాకుమారి జన్మించినది విజయనగరంలో. ముందు 'ముగ్గురు వీరులు' సినిమాలో ఆమె డబ్బింగ్ చెప్పింది. కొండలరావు ఇంట్లోనే ఆమె తన తండ్రిగారితో వుండేది. అభిరుచులూ, వ్యాపకాలూ ఒకటే కావడంతో కొండలరావు, రాధాకుమారి ప్రేమించుకుని వివాహం చేసుకున్నారు. ఆమె తొలి చిత్రం తేనె మనసులు. 1958 నుండి 2008 వరకు సినిమాలలో విభిన్న పాత్రలు పోషించి, ఒక ఇమేజ్ ను సొంతం చేసుకొన్నారు. అలాగే నీతిచంద్రిక, హ్యూమరథం (రెండు భాగాలు), మల్లీశ్వరి (సినిమా నవల), రావి కొండలరావు నాటికలు, రావి కొండలరావు కథలు, నాగావళి నుంచి మంజీర వరకు తదితర పుస్తకాలు రచించారు. రాష్ట్ర ప్రభుత్వ తామ్ర నంది పురస్కారం, 2004 సంవత్సరానికి అ.జో-వి.భొ. కందాళం ఫౌండేషన్ వారిచే జీవిత సాఫల్య పురస్కారం లభించాయి. జులై 28, 2020న 88ఏళ్ళ వయస్సులో తుది శ్వాస విడిచారు.

**రామ కిష్టయ్య సంగన భట్ల,**
**సీనియర్ ఇండిపెండెంట్ జర్నలిస్ట్ కాలమిస్ట్...**
**9440595494**


## ఇంద్రకీలాద్రిపై ఆషాఢ ఉత్సవాలు

### శాకంబరిగా దర్శనమిస్తున్న దుర్గమ్మ




విజయవాడ, (సింగిడి): ప్రముఖ పుణ్యక్షేత్రం ఇంద్రకీలాద్రిపై వెలసిన కనకదుర్గమ్మ సన్నిధిలో శాకంబరీ ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఉత్సవాల్లో భాగంగా వివిధ రకాల ఆకుకూరలు, పండ్లు, కూరగాయల అలంరాంతో దుర్గమ్మ దర్శనమిస్తున్నారు. మూలవిరాట్‌తో పాటు ఆలయ ప్రాంగణమంతా కూరగాయలతో అలకరించారు. ఆషాఢ మాసంలో ప్రత్యేకంగా శాకంబరీ ఉత్సవాలను నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. సకాలంలో వర్షాలు పడి, పాడిపంటలు పండి, దేశం సస్యశ్యామలంగా ఉండేందుకు ప్రతి ఏడాది శాకంబరీ ఉత్సవాలను నిర్వహిస్తారు. మూడు రోజులపాటు జరిగే ఈ ఉత్సవాల్లో శాకంబరీ దేవిగా దుర్గమ్మ దర్శనమిస్తారు. ఉత్సవాల సందర్భంగా దుర్గమ్మ సన్నిధికి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివస్తున్నారు. జై దుర్గా.. జై జై దుర్గా నామస్మరణతో ఇంద్రకీలాద్రి మారుమోగుతోంది. అమ్మవారి ఒంటి మీద నుంచి తీసిన శాఖాలతో కదంబ ప్రసాదాన్ని తయారు చేసి భక్తులకు పంపిణీ చేస్తారు. కదంబ ప్రసాదాన్ని స్వీకరిస్తే అనారోగ్యాలు పోయి ఆరోగ్యంగా ఉంటారని భక్తుల ప్రగాఢ విశ్వాసం. ఆలయానికి పెద్దఎత్తున భక్తులు తరలివస్తుండటంతో వారికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు.

# పరమ పుణ్యప్రదం... సింహాచలగిరి ప్రదక్షిణం



*విశాఖ పరిసర ప్రాంతాలతో పాటు ఉత్తరాంధ్ర, ఒడిశా ప్రాంత భక్తులంతా సింహాద్రి అప్పన్నగా పిలుచుకునే శ్రీ వరాహ లక్ష్మీ నరసింహ స్వామి కొలువై వున్న ప్రసిద్ధ వైష్ణవ పుణ్యక్షేత్రం సింహాచలం... దీనిని షిమాద్రి ఆలయం అని కూడా పిలుస్తారు. సింహాచలం... సింహం కొండ అని అర్థం. ఇది పద్దెనిమిది "నరసింహ క్షేత్రాలలో" ఒకటి. చందన రూపుడు, సింహాచలేశుడు దేశం లోని అన్ని నారసింహ క్షేత్రాల్లో విశాఖపట్నం జిల్లాలోని సింహాచలం క్షేత్రం అతి ప్రాచీనమైనది. విశాఖ పట్నానికి 11 కిలోమీటర్ల దూరంలో తూర్పు కనుమలలో, సముద్ర మట్టానికి 244 మీటర్ల ఎత్తున వున్న 'సింహగిరి' అనే పర్వతం మీద కొలువై వున్న సింహాచలం తెలుగు రాష్ట్రాల్లోనే సుప్రసిద్ధ నారసింహ క్షేత్రం.*

ఈ క్షేత్రంలో భక్తులందరూ 'సింహాద్రి అప్పన్న'గా పిలుచుకునే వరాహ లక్ష్మీ నరసింహ స్వామి కొలువై వున్నాడు. సింహాచలం క్షేత్రంలో రెండు విష్ణు అవతారాలు కలసిన మూర్తిని పూజిస్తారు. రెండు అవతారాలు ఒకదాని కొకటి సంబంధించి ఉన్నాయిని అర్థం. ఒకటి భూదేవి భర్తయైన వరహావతారం. రెండవది లక్ష్మీదేవి భర్తయైన నరసింహావతారం. వేదాలు అపహరించిన హిరణ్యాక్షుడిని సంహరించిన వరాహ అవతారం, ఆ తర్వాత యుగంలో హరి ద్వేషంతో.. భక్తులను హింసించిన హిరణ్యకశిపుని వధించిన నృసింహావతారాల కలయికగా.. స్వామి ఇక్కడ వరాహ నృసింహ స్వామిగా స్వయం వ్యక్తమయ్యారు. హిరణ్య కశిపుని వధానంతరం భక్తశ్రేష్టుడైన ప్రహ్లాదునిచేత ప్రతిష్టితమైనదిగా చెప్పుకుంటారు. చంద్రవంశానికి చెందిన పురూరవుడు అనే యాదవ రాజు గగన యానం చేస్తూ విమానం మీద వెళుతుండగా ఈ స్థలానికి ఉన్న అత్యంత ప్రశస్తమైన శక్తి ప్రభావం వల్ల పురూరవుడి విమానం క్రిందకు ఆకర్షించ బడింది. ఆరాజుకు భూమిలో కప్పబడి ఉన్న నరసింహస్వామి కనిపించాడు. విగ్రహాన్ని సంవత్సరకాలం పాటు చందనంతో కప్పి ఉంచి వైశాఖ శుద్ధ తదియ రోజు మాత్రమే చందనం లేకుండా నిజరూప దర్శనం కలిగే టట్లు చేయమని ఆకాశవాణి పురూరవుడికి వచించి నట్లు కథనం.



మూల విరాట్టు లింగము ఆకారంలో కనిపిస్తుంది. అసలు విగ్రహానికి మంచి గంధం పూత పూయటం వలన ఆ విధంగా కనిపిస్తుంది. విగ్రహం వేడిగా వుంటుందని, ఆ వేడిని ఉపశమింప జేయడానికి నిరంతరం చందనం లేపనంగా పూస్తూ వుంటారని చెబుతారు. దేవాలయపు గర్భగుడికి ఎదురుగా ఉన్న ప్రాకారములో కప్ప స్తంభం ఉంది. ఈ స్తంభం సంతాన గోపాల యంత్రం ప్రతిష్టితమై ఉంది. ఇది అత్యంత శక్తివంతమైనది అని భక్తుల నమ్మకం. సంతానం లేనివారు ఈ కప్ప స్తంభమును కౌగిలించుకొంటే సంతానం కలుగుతుందని భక్తుల నమ్మకం. స్వామి వారికి భక్తులు ఇక్కడే కప్పాలు (కప్పం/పన్ను) చెల్లించేవారు కనుక దీనిని కప్పపు స్తంభం అనేవారు. కాలక్రమేణా అది కప్ప స్తంభం అయింది.

సింహాచల క్షేత్రానికి సంబంధించి గిరి ప్రదక్షిణ ముఖ్య కార్యక్రమం. ఆషాఢ శుద్ధ చతుర్దశి సింహాచలం గిరిప్రదక్షిణ విశాఖపట్నంలో జూలై 28 మధ్యాహ్నం 2 గంటలకు సింహాచలం కొండ దిగువన ఉన్న తొలి పావంచా నుంచి అప్పన్న స్వామి విగ్రహంతో పుష్ప రథం ప్రారంభమవుతుంది.

సింహగిరి మెట్ల వద్ద ప్రారంభించి, కాలి నడకన సింహగిరి చుట్టూ ప్రదక్షిణ చేసి, కొండపైన స్వామిని దర్శించడం. ఆషాడ పౌర్ణమి నాడు గిరి పౌర్ణమిని సింహాద్రి అప్పన్న ఉత్సవంగా చేస్తారు. కొండ దిగువన వున్న తొలి పావంచా దగ్గర నుంచి భక్తులు గిరి ప్రదక్షిణ మొదలు పెడతారు. 32 కి.మీ వైశాల్యం కలిగిన అప్పన్న కొండ చుట్టూ భక్తులు ప్రదక్షిణం చేస్తారు. గిరి ప్రదక్షిణం చేసిన భక్తులు, మరునాడు ఆలయంలో అప్పన్నను దర్శించుకుంటారు. కొండ చుట్టూ తిరగలేని భక్తులు , ఆలయంలోనే ప్రదక్షిణం చేస్తారు. గిరి ప్రదక్షణ చేస్తే, భూ ప్రదక్షిణ చేసినంత ఫలితం లభించ గలదని భక్తుల నమ్మకం.

**రామ కిష్టయ్య సంగన భట్ల, సీనియర్ ఇండిపెండెంట్ జర్నలిస్ట్ కాలమిస్ట్...**
**9440595494**



## కలిసికట్టుగా ఎస్ఐఆర్ విజయవంతం చేయాలి



• ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణ రావు

**పెద్దపల్లి, జూలై 27(సింగిడి):** ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్ ) కార్యక్రమాన్ని కలిసికట్టుగా విజయవంతం చేయాలని ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు పిలుపునిచ్చారు. మున్సిపల్ పరిధిలోని ప్రతి అర్హ ఓటరు పేరు ఓటరు జాబితాలో నమోదయ్యేలా ప్రత్యేక చర్యలు చేపట్టాలని సూచించారు. జెండా చౌరస్తా నుంచి మసీదు చౌరస్తా వరకు 300 మీటర్ల ప్రధాన రోడ్డును 55 అడుగుల వెడల్పుతో అభివృద్ధి చేయనున్నట్లు తెలిపారు. పట్టణ అభివృద్ధికి పార్టీలకు అతీతంగా సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ నూగిల్ల మల్లయ్య, మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్, వైస్ చైర్‌పర్సన్ ముస్కాన్ నాజ్ నయ్యర్ అలీ, కౌన్సిలర్లు, టౌన్ ప్లానింగ్ అధికారులు, వార్డ్ ఆఫీసర్లు, మెప్మా ఆర్పీలు, బూత్ లెవెల్ ఆఫీసర్లు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి



• మద్దెల శ్రీనివాస్

**గోదావరిఖని, జూలై 27(సింగిడి):** సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల వేతనాలు పెంచి, ఉద్యోగ భద్రత కల్పించాలని తెలంగాణ కాంట్రాక్ట్ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మద్దెల శ్రీనివాస్ డిమాండ్ చేశారు. సింగరేణి డైరెక్టర్ (ప్రాజెక్ట్ ప్లానింగ్) పి.పి. వెంకటేశ్వర్లును కలిసి వినతిపత్రం అందజేశారు. 18 రోజుల సమ్మె అనంతరం కుదిరిన 12 డిమాండ్ల ఒప్పందాన్ని యాజమాన్యం అమలు చేయలేదని ఆయన ఆరోపించారు. సింగరేణిలోని 35 వేల మంది కాంట్రాక్ట్ కార్మికుల వేతనాలు పెంచడంతో పాటు నర్సరీ, ఆస్పత్రులు, ఓబీ తదితర విభాగాల్లో పనిచేస్తున్న కార్మికులకు కనీసం రూ ,వేల వేతనం, ఈఎస్ఐ, పీఎఫ్, క్వార్టర్స్ తదితర సౌకర్యాలు కల్పించాలని కోరారు. సమస్యలు పరిష్కరించకపోతే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

## అంధకారంలో జనగామ ప్రధాన రోడ్డు




• తక్షణమే సోలార్ లైట్లు ఏర్పాటు చేయాలి
• సీపీఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు తొడుపునూరి రమేశ్ కుమార్



**గోదావరిఖని, జూలై 27(సింగిడి):** రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ 6వ డివిజన్ జనగామ ప్రధాన రోడ్డుపై నెలలుగా లైట్లు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని సీపీఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు తొడుపునూరి రమేశ్ కుమార్ ఆరోపించారు. రోడ్డు విస్తరణ పనుల సందర్భంగా తొలగించిన విద్యుత్, సోలార్ లైట్లను ఇప్పటివరకు తిరిగి ఏర్పాటు చేయలేదని విమర్శించారు. రాత్రి వేళల్లో మహిళలు, వృద్ధులు గోదావరిఖనికి వెళ్లి తిరిగి వచ్చే సమయంలో ఇబ్బందులు పడుతున్నారని, ప్రమాదాలు, దొంగతనాలకు ఆస్కారం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. అధికారులు తక్షణమే జనగామ ప్రధాన రోడ్డుకు సోలార్ లైట్లు ఏర్పాటు చేయాలని, లేకపోతే ప్రజలతో కలిసి ఆందోళన చేపడతామని హెచ్చరించారు.

## గాజుల శ్రీనివాస్ మృతి బాధాకరం

అంతిమయాత్రలో పాల్గొన్న కేడీసీసీ బ్యాంక్ వైస్ చైర్మన్ పింగళి రమేష్



**జమ్మికుంట, జూలై 27 (నినాదం) :** జమ్మికుంట మండలం తనుగుల గ్రామానికి చెందిన గాజుల శ్రీనివాస్ సోమవారం మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న కరీంనగర్ జిల్లా కేడీసీసీ బ్యాంకు వైస్ చైర్మన్ పింగళి రమేష్ తనుగుల గ్రామానికి చేరుకుని గాజుల శ్రీనివాస్ అంతిమయాత్రలో పాల్గొన్నారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను ఓదార్చి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ, గాజుల శ్రీనివాస్ ఆకస్మిక మృతి ఆ కుటుంబానికి తీరనిలోటు అని చిన్ననాటి నుండి శ్రీనివాస్ తనకు మంచి స్నేహితుడు అని తెలిపారు. శ్రీనివాస్ ఆకస్మిక మృతి తో ఆ కుటుంబానికి పెద్దదిక్కు లేకుండా పోయిందని ఆ భగవంతుడు ఆ కుటుంబానికి అండగా నిలవాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట మాజీ మండల సర్పంచ్ల పోరం అధ్యక్షుడు వెంకటరెడ్డి తోపాటు పలువురు గ్రామస్తులు మహిళలు పాల్గొన్నారు.

## అర్జీలను సత్వరమే పరిష్కరించాలి

జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష



**పెద్దపల్లి, జూలై 27(సింగిడి):** ప్రజావాణి అర్జీలను పెండింగ్‌లో ఉంచకుండా సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ కోయ శ్రీహర్ష అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టర్ ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించారు. ఉద్యోగం, భూ వారసత్వ హక్కులు, ఆస్తి వివాదాలకు సంబంధించిన పలు వినతులను స్వీకరించి సంబంధిత అధికారులకు తగిన చర్యల కోసం ఆదేశాలు జారీ చేశారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ బి. శ్రీరాములు, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# సేవకు వారధి.. జయన్న ఫౌండేషన్



**జమ్మికుంట, జూలై 27 (సింగిడి):** హుజూరాబాద్ నియోజకవర్గ ప్రజల సంక్షేమం, విద్యార్థుల ఆరోగ్యం వారి భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని జయన్న ఫౌండేషన్ ఆధ్వర్యంలో హుజూరాబాద్ మండలంలోని పలు ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో ఏర్పాటు చేసిన ఆధునిక వాటర్ ప్యూరిఫైర్లను ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ప్రారంభించారు. అలాగే రాజపల్లి గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన తాగునీటి వాటర్ ప్లాంట్‌ను కూడా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నిస్వార్థంగా పేద విద్యార్థులు చదువుకునే ప్రభుత్వ పాఠశాలలో వారికి స్వచ్ఛమైన త్రాగునీరు అందించాలని సంకల్పంతో జయన్న ఫౌండేషన్ ద్వారా ఏర్పాటు చేసిన వాటర్ ప్యూరిఫైయర్లు వాటర్ ప్లాంట్లను ప్రారంభించడం సంతోషంగా ఉందని ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి అన్నారు. హుజురాబాద్ నియోజకవర్గం పరిధిలోని సుమారు పది ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు స్వచ్ఛమైన త్రాగునీరు అందించాలనే సంకల్పంతో లక్షల రూపాయల విలువచేసే వాటర్ ప్లాంట్లను ఏర్పాటు చేసిన జయన్న ఫౌండేషన్ సభ్యులను ఆయన అభినందించి కృతజ్ఞతలు తెలిపారు. "విద్యార్థులే దేశ భవిష్యత్తు వారికి నాణ్యమైన విద్యతో పాటు స్వచ్ఛమైన తాగునీరు, మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించడం మనందరి బాధ్యత అని ప్రభుత్వ పాఠశాలల్లో చదివే ప్రతి విద్యార్థి ఆత్మవిశ్వాసంతో ఉన్నత లక్ష్యాలను సాధించేలా అవసరమైన అన్ని వసతులు కల్పించేందుకు నేను ఎల్లప్పుడూ కృషి చేస్తానని పేర్కొన్నారు. విద్యార్థుల భవిష్యత్తులో పెట్టే ప్రతి అడుగు సమాజ అభివృద్ధికి బలమైన పునాది అవుతుందని తెలిపారు. ఈ సందర్భంగా చెల్పూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలను దత్తత తీసుకుని దశలవారీగా అన్ని మౌలిక సదుపాయాలతో అభివృద్ధి చేస్తానని ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ప్రకటించారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యాభ్యాస వాతావరణం కల్పించేందుకు అవసరమైన తరగతి గదులు, తాగునీటి సౌకర్యం, పారిశుద్ధ్యం, ఇతర మౌలిక వసతుల అభివృద్ధికి తనవంతు పూర్తి సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. ప్రభుత్వ పాఠశాలలను ఆదర్శ విద్యాసంస్థలుగా తీర్చిదిద్దడమే తన లక్ష్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ బండ శ్రీనివాస్ గందె శ్రీనివాస్, తిరుమల్, ముత్యం రాజు,సర్పంచ్ మల్ల రెడ్డి, రాజు , స్థానిక నాయకులు, జయన్న ఫౌండేషన్ ప్రతినిధులు గుడిపాటి సరిత జైపాల్ రెడ్డి ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు గ్రామస్తులు పాల్గొన్నారు.

### పాఠశాలలో స్వచ్ఛమైన నీరు అందించడం అభినందనీయం

వాటర్ ప్యూరిఫైయర్లు, వాటర్ ప్లాంట్లను ప్రారంభించిన ఎమ్మెల్యే



# ప్రభావిత ప్రాంతాల అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం

ప్రభుత్వ ఆసుపత్రి అపరిశుభ్రతపై మేయర్ ఆగ్రహం

మేయర్ మహంకాళి స్వామి



**గోదావరిఖని, జూలై 27(సింగిడి):** రామగుండం నగర మేయర్ మహంకాళి స్వామి సోమవారం 32వ డివిజన్ అన్నపూర్ణ కాలనీలో పర్యటించి స్థానిక సమస్యలను పరిశీలించారు. ఎన్టీపీసీ ప్రభావిత ప్రాంతాల అభివృద్ధి సంస్థ బాధ్యత అని పేర్కొంటూ, సీఎస్ఆర్ నిధులను స్థానిక అభివృద్ధికే వినియోగిస్తున్నట్లు తెలిపారు. కాలువల పూడిక తొలగింపు, చెట్ల తొలగింపు పనులను పర్యవేక్షించిన ఆయన, త్వరలోనే డివిజన్‌ను పరిశుభ్రంగా, సుందరంగా తీర్చిదిద్దుతామని వెల్లడించారు. అనంతరం రామగుండం ప్రభుత్వ సార్వజనిక ఆసుపత్రిని ఆకస్మికంగా సందర్శించిన మేయర్ అక్కడ నెలకొన్న అపరిశుభ్రతపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ఎస్టీపీ నిర్మాణ పనులు మూడేళ్లుగా నిలిచిపోవడంపై అధికారులను ప్రశ్నిస్తూ, వెంటనే పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. ఆసుపత్రిలో పారిశుద్ధ్య సమస్యల పరిష్కారానికి నగర పాలక సంస్థ తరఫున పూర్తి సహకారం అందిస్తామని, సమస్యలను ఎమ్మెల్యే, జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

# రైతులు ఆరుతడి పంటలవైపు దృష్టి సారించాలి

మండల వ్యవసాయ అధికారి షేక్ ఖాదర్ హుస్సేన్

అందుబాటులో ఆరుతడి పంటల విత్తనాలు



**జమ్మికుంట, జూలై 27 (సింగిడి):** ప్రస్తుతం నెలకొన్న ఎల్నినో వాతావరణ పరిస్థుల కు అనుగుణంగా రైతాంగం ఆరుతడి పంటల వైపు దృష్టి సారించాలని సూచిస్తూ మండల స్థాయిలో అందుబాటులో ఉన్న ప్రత్యామ్నాయ పంటల విత్తనాలను రైతు వేదికల్లో ఈనెల 27 నుండి 29 వరకు రైతులకు అందుబాటులో ఉంచాలని రాష్ట్రప్రభుత్వ ఆదేశించడం జరిగిందని జమ్మికుంట మండల వ్యవసాయ అధికారి షేక్ ఖాదర్ హుస్సేన్ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వ ఆదేశాలు అనుసరించి జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని ఆబాది జమ్మికుంట రైతువేదిక నందు కంది, పెసర, మొక్కజొన్న, నువ్వులు, కూరగాయ విత్తనాలనుఅందుబాటులో ఉంచడం జరిగిందని మండల వ్యవసాయ అధికారి షేక్ ఖాదర్ హుస్సేన్ తెలిపారు. అందుబాటులో ఉన్న విత్తనాలే కాకుండా ఆముదం, వేరుశెనగ, మినుములు మరే ఇతర పంటలను సాగు చేయదలచిన రైతులు ఆబాది జమ్మికుంట రైతువేదిక నందు ఉన్న స్టాల్ యజమానికి గాని, సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారి కి గానీ తెలియపరిస్తే, వాటిని సమకూర్చడానికి ప్రయత్నం చేయడం జరుగుతుందని మండల వ్యవసాయ శాఖ అధికారి తెలిపారు. ఎల్ నీనో ప్రభావం తో వర్షలోటు నవంబర్ నెల వరకు ఉండే అవకాశం ఉన్నందున, తక్కువ నీటితో సాగు అయ్యే ఆరుతడి పంటలను మాత్రమే సాగు చేయాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ఎప్పటికప్పుడు నేరుగా రైతులకే వారి మొబైల్ నంబర్లపై వాతావరణ సూచనలు అందిస్తూ ఆరుతడి పంటలను సాగు చేయాలని అప్రమత్తం చేయడం జరిగింది. గ్రామాలలో ఉన్న వ్యవసాయ శాఖ అనుబంధ వాట్సప్ గ్రూపులలో కూడా ఇట్టి వాతావరణ పరిస్థితులలో సాగు చేయవలసిన పంటలపై ఎప్పటికప్పుడు సమాచారాన్ని వ్యవసాయ విస్తరణ అధికారులు పంచుకోవడం జరుగుతుందని, రైతు సోదరులు ప్రభుత్వ సూచనలననుసరించి పంటల సాగు చేసుకుని వర్షాభావ పరిస్థితులను అధిగమించగలరని కోరడం జరిగింది. పత్తి పంట బెట్ట పరిస్థితులకు లోనట్టయితే 19-19-19 లేదా 13-0-45 ఎరువులను ఎకరాకి ఒక కిలో చొప్పున నానో యూరియాతో కలుపుకొని పిచికారి చేయవచ్చును, తద్వారా పంట బెట్టను తట్టుకుంటుంది అని తెలిపారు.

# మున్సిపల్ ఉద్యోగులకు ఈపీఎఫ్‌పై అవగాహన సదస్సు

**జమ్మికుంట, జూలై 27 (సింగిడి):** జమ్మికుంట మున్సిపల్ కార్యాలయంలో సోమవారం మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులు, వాటర్ సప్లై సిబ్బంది కార్యాలయ సిబ్బందికి ఈపీఎఫ్ పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఈపీఎఫ్‌లో ఉద్యోగి నుంచి 12 శాతం, యాజమాన్యం (మున్సిపాలిటీ) నుంచి 12 శాతం చొప్పున జమ అవుతుందని వివరించారు. ఈపీఎఫ్ సభ్యుడు మరణించినట్లయితే నామినీకి సుమారు ?2. 5 లక్షల నుంచి ?7 లక్షల వరకు బీమా ప్రయోజనాలు లభించే అవకాశం ఉందని, అర్హత మేరకు భార్యకు పెన్షన్, పిల్లలకు విద్యా సహాయం (స్టైపెండ్) వంటి ప్రయోజనాలు కూడా అందుతాయని తెలిపారు. ప్రతి కార్మికుడు తప్పనిసరిగా ఈపీఎఫ్ నామినేషన్ పూర్తి చేసి, భార్య, పిల్లల వివరాలను నమోదు చేసుకోవాలని కార్మికులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మాజేటి రమేష్ సెక్షన్ సూపరింటెండెంట్, జి. అనిల్ సీనియర్ అసిస్టెంట్, మున్సిపల్ మేనేజర్ జి రాజిరెడ్డి, ఇల్లందుల రమేష్ శానిటరీ ఇన్‌స్పెక్టర్, మున్సిపల్ కార్మికులు, వాటర్ సప్లై సిబ్బంది, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# నృత్య నాటకాలు సంస్కృతికి పట్టుకొమ్మలు

• కళారత్న నరసింహా మూర్తి



**అల్వాల్, జూలై27 (సింగిడి):** రంగస్థలం పై నవరసాలను పండించే కళ నృత్య నాటక కళారూపాలు అవి మన సంస్కృతికి సంప్రదాయాలకు పట్టుకొమ్మ అని కళారత్న బి నరసింహమూర్తి అన్నారు, ఆదివారం మల్కాజ్ గిరి సఫిల్ గూడ లో లయన్స్ క్లబ్ హాల్ లో నల్లగొండ జిల్లాకు చెందిన నల్గొండవాసి సంగీత కళాశాల విశ్రాంత ప్రధానాచార్యులు డా పురుషోత్తమా చార్యులురచించిన స్వర నృత్య కేళిక నృత్య నాటక సంపుటి పుస్తకావిష్కరణ కార్యక్రమం మల్కాజ్ గిరి ప్రాంతానికి చెందిన భావనలయ నృత్య అకాడమీ వారి ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా విచ్చేసిన బి నరసింహ మూర్తి మాట్లాడుతూ సంగీత విద్వాంసుడి దృష్టి సాహిత్యానికి రాగం ఎలా ప్రాణం పోస్తుందో,తాళం ఎలా నడకలు నేర్పుతుందో ,స్వరం ఎలా భావాన్ని పండిస్తుందో పురుషోత్తమా చార్య కు వెన్నతో పెట్టిన విద్య అని అన్నారు,నృత్యానికి సంగీత స్వర మాధుర్యం చేరితే ఆ నృత్యం ఎంత రక్తి కడుతుందో దాన్ని చక్కగా వివరించారని అన్నారు. భావనలయ నృత్య అకాడమీ వ్యవస్థాపకులు డా . వట్టికోట యాదగిరా చార్యులు మాట్లాడుతూ స్వర నృత్య కేళిక అనే ద్వాదశ నృత్య నాటికల సంపుటి అందరికి అర్థమయ్యే రీతిలో సరళతరంగా ముద్రణ రూపంలో గ్రంథం వెలువడడం అభినందనీయం అని అన్నారు, ఆత్మీయ అతిథులుగా నృత్య గురువులు విచ్చేసిన డా సీహెచ్ మల్లికార్జున చారి ,డా కల్లూరి వెంకటేశ్వర్లు ,సునీలా ప్రకాష్ , పేరిణి నృత్య గురువు డా రంజిత్ కుమార్,డా రవళి రమేష్,మాట్లాడుతూ సాహిత్యం ,కళ, సంస్కృతి, అనే ప్రవాహాలు ఒకేచోట సంగమించి నప్పుడు కాలాతీతమైన సృజన జనిస్తుందని అన్నారు, ఆ విధంగా రూపుదిద్దుకున్న గొప్ప గ్రంథమే ఈ స్వర నృత్య కేళిక అని అన్నారు, కథారచయిత డా పురుషోత్తమా చార్యులు మాట్లాడుతూ లలిత కళలు మన జీవన గమనానికి ఒక దిక్సూచి అని అన్నారు,నాటి నుండి నేటివరకు నృత్య నాటక రంగంలో ఎన్నో మార్పులు చేర్పులు వచ్చాయి , భాష ఏదైనా భావ స్ఫూర్తి ప్రదానం అని అన్నారు. ఈ కార్యక్రమంలో భావనా లయ నృత్య విద్యార్థులు పలు ప్రదర్శనలు ప్రదర్శి ఆహుతులను ఆకట్టుకున్నారు, అనంతరం ముఖ్య అతిథుల చేతుల మీదుగా నాట్య విదార్థులకు బహుమతుల ప్రదానోత్సవం జరిగింది, ఈ కార్యక్రమ వ్యాఖ్యాతగా కవి రచయిత అర్చకులు డా తులసి వెంకట రమణా చార్యులు వ్యవహరించారు, ప్రార్థన గీతం కె రుక్మిణి ఆలపించారు.

# ప్రతినిత్యం ప్రజలకు అందుబాటులో ఎమ్మెల్యే

**కుత్బుల్లాపూర్, జులై 27 (సింగిడి):** కుత్బుల్లాపూర్ నియోజక వర్గం పేట్ బషీరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం వద్ద నియోజకవర్గానికి చెందిన పలువురు ప్రజా ప్రతినిధులు, నాయకులు, సంక్షేమ సంఘాల సభ్యులు, కార్యకర్తలు, అభిమానులు బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్ ను మర్యాదపూర్వకంగా కలిసి పలు ఆహ్వానాలు, వినతిపత్రాలు అందజేశారు. అనంతరం గాజుల రామారం డివిజన్ బిఆర్ఎస్ నాయకులు శ్రావణ్ తన పుట్టినరోజు సందర్భంగా ఎమ్మెల్యే ను మర్యాదపూర్వకంగా కలవగా, ఎమ్మెల్యే శ్రావణ్ ను శాలువాతో సత్కరించి పుట్టినరోజు ఆశీస్సులు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజా సంక్షేమమే పరమావధిగా, ప్రతినిత్యం నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యలను పరిష్కరిస్తూ ప్రజలతో మమేకమై ఉండడమే తన జీవిత లక్ష్యం అని వివరించారు.



### బిఏఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులుగా పల్లె మహేష్ గౌడ్



**జమ్మికుంట, జూలై 27 (సింగిడి):** బీసీ అజాది స్టూడెంట్ ఫెడరేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు జక్కని సంజయ్ కుమార్ ఆదేశాల మేరకు రాష్ట్ర అధ్యక్షులు పంజాల రేవంత్ కరీంనగర్ జిల్లా అధ్యక్షులుగా పల్లె మహేష్ గౌడ్ ని నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. హుజూరాబాద్ మండలం పెద్ద పాపయ్య పల్లె గ్రామానికి చెందిన పల్లె మహేష్ గౌడ్ విద్యార్థుల సమస్యల పరిష్కారం, బీసీ విద్యార్థుల హక్కుల పరిరక్షణ, విద్యా రంగ అభివృద్ధి సంస్థ బలోపేతానికి కృషి చేయాలి అని రాష్ట్ర అధ్యక్షులు పంజాల రేవంత్ తెలిపారు. ఈ సందర్భంగా పల్లె మహేష్ గౌడ్ మాట్లాడుతూ, తనపై నమ్మకం ఉంచి కరీంనగర్ జిల్లా అధ్యక్షుడిగా బాధ్యతలు అప్పగించిన వ్యవస్థాపక అధ్యక్షులు జక్కని సంజయ్ కుమార్ కి, రాష్ట్ర అధ్యక్షులు పంజాల రేవంత్ కి కృతజ్ఞతలు తెలిపారు. సంస్థ ఆశయాలకు అనుగుణంగా జిల్లా వ్యాప్తంగా విద్యార్థుల సమస్యలపై నిరంతరం పోరాడుతూ, బీసీ అజాది స్టూడెంట్ ఫెడరేషన్‌ను మరింత బలోపేతం చేయడానికి కృషి చేస్తానని పేర్కొన్నారు.

### సర్పంచ్ భర్త జోక్యంతో విధులు చేయలేకపోతున్నా..

ఎంపీడీవోకు పంచాయతీ కార్మికురాలి ఫిర్యాదు



**మహాముత్తారం, జూలై 27 (నినాదం):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాముత్తారం మండలంలోని కొర్లకుంట గ్రామ పంచాయతీ కార్మికురాలు బొబ్బిలి సారక్క తనకు విధుల్లో ఆటంకాలు కల్పిస్తున్నారని ఆరోపిస్తూ ఎంపీడీవో ప్రకాష్‌కు ఫిర్యాదు చేశారు. సర్పంచ్ కోట రజిత భర్త అధికారిక హోదా లేకపోయినా తనను విధులకు రావద్దని అడ్డుకుంటున్నారని ఆరోపించారు. తన కుమారుడు సర్పంచ్ ఎన్నికల్లో వారికి వ్యతిరేకంగా పనిచేసినందుకే కక్ష సాధిస్తున్నారని పేర్కొన్నారు. చెత్త సేకరణ వాహనంలో విధులకు వెళ్ల కుండా అడ్డుకోవడంతో పాటు హాజరు నమోదు చేయనివ్వడం లేదన్నారు. ఈ విషయంపై సమగ్ర విచారణ జరిపి, బాధ్యులపై చర్యలు తీసుకుని ఎలాంటి ఆటంకాలు లేకుండా విధులు నిర్వహించే అవకాశం కల్పించాలని ఎంపీడీవోను కోరారు.

### జమ్మికుంట--భూపాలపల్లి బస్సు సర్వీసులు ప్రారంభం



**జమ్మికుంట, జూలై 27 ( సింగిడి ):** జమ్మికుంట నుంచి భూపాలపల్లికి కొత్త ఆర్టీసీ బస్సు సర్వీసులను ప్రారంభించినట్లు హుజూరాబాద్ డిపో మేనేజర్ రవీంద్రనాథ్ తెలిపారు. ఈ బస్సులు ప్రతిరోజూ జమ్మికుంట నుంచి ఉ.7.30, 9.45లకు, మ. 12.30, 2.45 గంటలకు బయలుదేరుతాయని తెలిపారు. జమ్మికుంట బస్టాండ్ నుండి ఇల్లంతకుంట సిరిసేడు మొగుళ్ళపల్లి, చిట్యాల, జడలపేట మీదుగా భూపాలపల్లి చేరుకుంటాయని పేర్కొన్నారు. ప్రయాణికులు, విద్యార్థులు ఈ రవాణా సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని డీఎం కోరారు.

# సుందిళ్ల భూ పరిహారంపై జీఎం మాయమాటలు..!

## ఆర్జీ-1కు గుండెకాయగా ఓసీపీ-5

- కోట్ల లాభాలు వస్తున్నా రైతులకు మాత్రం పరిహారం కరువు
- రెండేళ్లుగా హామీలతో కాలయాపన
- ఓబీలో వ్యవసాయానికి సిద్ధమవుతున్న భూ నిర్వాసితులు

ఒకవైపు ఆర్జీ-1కు గుండెకాయగా మారిన ఓసీపీ-5 ద్వారా సింగరేణి కోట్ల రూపాయల లాభాలను ఆర్జిస్తుంటే.. మరోవైపు తమ భూములను కోల్పోయి జీవనాధారాన్ని కోల్పోయిన సుందిళ్ల రైతులు మాత్రం పరిహారం కోసం కళ్లు కాయలు కాచేలా ఎదురుచూస్తున్నారు. 'ఇదిగో వస్తుంది.. అదిగో వస్తుంది' అంటూ రెండేళ్లుగా హామీలతో కాలయాపన చేస్తున్న యాజమాన్యం తీరుపై రైతులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా న్యాయం చేయకపోతే ఓబీ భూముల్లోనే వ్యవసాయం చేపడతామని, బొగ్గు వెలికితీత ఎలా జరుగుతుందో చూస్తామని భూ నిర్వాసితులు హెచ్చరిస్తుండటం ప్రాధాన్యత సంతరించుకుంది.

– గోదావరిఖని, జూలై 27(సింగిడి)





**గ్రామ సభలో హామీ ఏది...**

కొత్త పాలకవర్గం ఏర్పాటైన అనంతరం గ్రామసభ నిర్వహించి భూ పరిహారం సమస్యను త్వరలోనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చిన అధికారులు, "ఇదిగో వస్తుంది.. అదిగో వస్తుంది" అంటూ రెండేళ్లుగా కాలయాపన చేస్తున్నారని రైతులు ఆరోపిస్తున్నారు. ఆర్జీ-1 జనరల్ మేనేజర్ లలిత్ కుమార్ పదవీ కాలంలో భూ నిర్వాసితుల సమస్యల పరిష్కారానికి ఎలాంటి చర్యలు చేపట్టలేదని వారు విమర్శిస్తున్నారు.

**సర్వే కాగితాలకే పరిమితం..**

భూములపై ఎంజాయ్‌మెంట్ సర్వే నిర్వహించినప్పటికీ, అది కాగితాలకే పరిమితమైందని రైతులు పేర్కొంటున్నారు. ఒకవైపు ఓసీపీ-5 ద్వారా సింగరేణికి కోట్ల రూపాయల లాభాలు సమకూరుతుండగా, మరోవైపు భూములు కోల్పోయిన రైతులు ఆర్థిక ఇబ్బందులతో జీవనం సాగించడం బాధాకరమని అంటున్నారు.

**ఓబీలో వ్యవసాయం రైతులు..**

ఇప్పటికైనా భూ నిర్వాసిత రైతులకు న్యాయమైన పరిహారం చెల్లించాలని, లేకుంటే త్వరలో ఓబీ (ఓవర్ బర్డెన్) భూముల్లో వ్యవసాయం చేపడతామని రైతులు హెచ్చరిస్తున్నారు. "ఓబీలో రైతులు వ్యవసాయం చేస్తే బొగ్గు వెలికితీత ఎలా జరుగుతుందో" అని రైతులు హెచ్చరించారు.





## ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలి



**కరీంనగర్, జూలై 27(సింగిడి):** ప్రజావాణిలో స్వీకరించిన దరఖాస్తులను అత్యంత ప్రాధాన్యంతో క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టర్ ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. మొత్తం 250 మంది తమ వినతిపత్రాలను సమర్పించారు. వాటిలో కొన్ని దరఖాస్తులను అక్కడికక్కడే పరిష్కరించగా, మిగిలిన వాటిని సంబంధిత శాఖల అధికారులకు పంపించారు. పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను సైతం వేగంగా పరిష్కరించి ప్రజలకు సకాలంలో సేవలు అందించాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు అశ్విని తానాజీ వాకడే, శ్రీనివాసరెడ్డి తదితర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## సీపీఎస్ రద్దుకు జన జాగరణ, ఎమ్మెల్యేకు వినతి



- పాత పెన్షన్ పునరుద్ధరణ కోసం అసెంబ్లీలో గళం విప్పుతామని గంగుల కమలాకర్ హామీ

**కరీంనగర్, జులై27(సింగిడి):** కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ (సీపీఎస్)ను తక్షణమే రద్దు చేసి, పాత పెన్షన్ విధానం (ఓపీఎస్)ను పునరుద్ధరించాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ స్టేట్ కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ ఉద్యోగుల సంఘం (టీఎస్‌సీపీఎస్‌ఈయూ) ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న జన జాగరణ కార్యక్రమం కొనసాగుతోంది. ఈ కార్యక్రమంలో భాగంగా సంఘం ప్రతినిధులు కరీంనగర్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి గంగుల కమలాకర్‌ను ఆయన శిబిర కార్యాలయంలో కలిసి వినతిపత్రం సమర్పించారు. ఉద్యోగులు, ఉపాధ్యాయుల సమస్యలను విన్న గంగుల కమలాకర్.. సీపీఎస్ ఉద్యోగుల తరపున అసెంబ్లీలో గళం విప్పుతామని, వారి న్యాయమైన డిమాండ్ల సాధనకు ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా టీఎస్‌సీపీఎస్‌ఈయూ రాష్ట్ర అధ్యక్షులు స్థిత ప్రజ్ఞ మాట్లాడుతూ, జూలై 11న ప్రారంభమైన జన జాగరణ కార్యక్రమంలో భాగంగా రాష్ట్రంలోని 33 జిల్లాల్లో పర్యటిస్తూ 119 మంది ఎమ్మెల్యేలను కలుస్తున్నామని తెలిపారు. రాష్ట్రంలో ఉన్న సుమారు 2.60 లక్షల మంది సీపీఎస్ ఉద్యోగులు, ఉపాధ్యాయుల ప్రధాన ఆకాంక్ష పాత పెన్షన్ విధానం పునరుద్ధరణేనని పేర్కొన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు ప్రభుత్వం సీపీఎస్‌ను రద్దు చేసి ఓపీఎస్‌ను అమలు చేయాలని డిమాండ్ చేశారు. సీపీఎస్ విధానం వల్ల పదవీ విరమణ పొందిన ఉద్యోగులకు నెలకు కేవలం రూ. 3,000 నుంచి రూ. 4,000 వరకు మాత్రమే పెన్షన్ అందుతోందని, ఈ మొత్తంతో కుటుంబ పోషణ కూడా కష్టసాధ్యమవుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే స్పందించి సీపీఎస్‌ను పూర్తిగా రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని కోరారు. కార్యక్రమంలో టీఎస్‌సీపీఎస్‌ఈయూ ప్రతినిధులు, ఉద్యోగ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## రైల్వే ఓవర్‌బ్రిడ్జి పనులు వేగవంతం చేయాలి

### జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా



**కరీంనగర్,జులై27(సింగిడి):** చొప్పదండి ప్రధాన రహదారిపై తీగలగుట్టపల్లి వద్ద నిర్మాణంలో ఉన్న రైల్వే ఓవర్‌బ్రిడ్జి పనులను మరింత వేగవంతం చేసి నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా రహదారులు, భవనాల శాఖ అధికారులను ఆదేశించారు. సోమవారం నిర్మాణ పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించిన కలెక్టర్, పనుల పురోగతి, మిగిలిన నిర్మాణం, సర్వీస్ రోడ్లు, భూసేకరణ, డ్రైనేజీ తదితర అనుబంధ పనులపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. పనుల్లో ఎలాంటి జాప్యం లేకుండా ప్రతిరోజూ పర్యవేక్షణ చేపట్టాలని, నాణ్యత విషయంలో రాజీ పడొద్దని సూచించారు. నిర్మాణ ప్రాంతంలో ప్రయాణికులు, వాహనదారులకు ఇబ్బందులు కలగకుండా ట్రాఫిక్ నిర్వహణతో పాటు భద్రతా ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని ఆదేశించారు. సర్వీస్ రోడ్ల నిర్మాణానికి అవసరమైన భూసేకరణ ప్రక్రియను వేగవంతం చేయాలని, సంబంధిత రెవెన్యూ అధికారులకు ఇప్పటికే ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. ఓవర్‌బ్రిడ్జి పూర్తయితే కరీంనగర్--చొప్పదండి మార్గంలో ట్రాఫిక్ సమస్యలు తగ్గడంతో పాటు రైల్వే గేటు వద్ద ఎదురయ్యే నిరీక్షణకు ముగింపు లభిస్తుందని కలెక్టర్ పేర్కొన్నారు. ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యం కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని, పనుల అమలులో ఎదురయ్యే సమస్యలను వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని అధికారులకు సూచించారు. ఈ పరిశీలనలో రహదారులు--భవనాల శాఖ కార్యనిర్వాహక ఇంజనీర్ కుమారస్వామి, ఉప కార్యనిర్వాహక ఇంజనీర్ కిరణ్, సహాయ ఇంజనీర్ మధు తదితర అధికారులు పాల్గొన్నారు.

## యువతపై దమనకాండకు కేంద్రమే బాధ్యత

- యువతపై కేసులు ఎత్తివేసి, బాధిత కుటుంబాలను ఆదుకోవాలని, బండి సంజయ్ స్పందించాలని డిమాండ్
- మాజీ సుడా ఛైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి





**కరీంనగర్, జులై27(సింగిడి):** నీట్ పరీక్షా పత్రాల లీక్ వ్యవహారంపై నిరసన వ్యక్తం చేసిన యువతపై పోలీసులు బాష్పవాయువు, లాఠీచార్జి, పెల్లెట్ గన్స్‌తో దాడి చేయడం కేంద్ర ప్రభుత్వ వైఫల్యమేనని మాజీ సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి విమర్శించారు. ఈ ఘటనపై కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ మౌనం వీడి యువతకు సమాధానం చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. సోమవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ఆవేశపూరిత ప్రసంగాలతో యువతను రెచ్చగొట్టడం కాకుండా, వారి హక్కుల కోసం పోరాడిన సమయంలో చిత్తశుద్ధితో స్పందించాల్సిన బాధ్యత ప్రజాప్రతినిధులపై ఉందన్నారు. నీట్ అంశంలో ప్రాణాలు కోల్పోయిన కుటుంబాలను కేంద్ర ప్రభుత్వం ఆదుకోవాలని, నిరసనల్లో పాల్గొన్న యువతపై నమోదైన క్రిమినల్ కేసులను వెంటనే ఉపసంహరించుకోవాలని కోరారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతిపాదించిన విధంగా యువతకు 21 ఏళ్ల వయస్సులోనే చట్టసభలకు పోటీ చేసే అవకాశం కల్పించే బిల్లును కేంద్ర ప్రభుత్వం ఆమోదించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే ఈ ఘటనపై ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా దేశ యువతకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. స్థానిక ఎమ్మెల్యే గంగుల కమలాకర్‌పై కూడా ఆయన విమర్శలు గుప్పించారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో ప్రశ్నాపత్రాల లీకులు, పోటీ పరీక్షల రద్దులు జరిగినప్పటికీ నిరుద్యోగ యువతకు ఉద్యోగాల కల్పనలో విఫలమయ్యారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పారదర్శకంగా గ్రూప్-1తో పాటు పలు పోటీ పరీక్షలు నిర్వహించి సుమారు 70 వేల ఉద్యోగాలు భర్తీ చేసిందని పేర్కొన్నారు. ఈ సమావేశంలో మైనారిటీ సెల్ జిల్లా అధ్యక్షుడు తాజొద్దీన్, గుండాటి శ్రీనివాస్ రెడ్డి, జీడీ రమేష్, ఎల్లారెడ్డి, మిర్యాల శ్రీధర్ రెడ్డి, షబానా మహ్మద్ షెహన్షా, సాయిరాం, ముల్కల యోన, మాసుం ఖాన్, జిలుకర రమేష్, బత్తుల రాజ్‌కుమార్, ఇమామ్, ఖలీల్ తదితరులు పాల్గొన్నారు.

## నా భూమిని కబ్జా చేసేందుకు కుట్ర జరుగుతోంది

- బీఎస్పీ సీనియర్ నాయకుడు పేగ నరేష్



**గోదావరిఖని, జూలై 27(సింగిడి):** నాకు చెందిన 7 ఎకరాల భూమిని అక్రమంగా కబ్జా చేసేందుకు కొందరు రాజకీయ నాయకులు ప్రయత్నిస్తున్నారని బీఎస్పీ సీనియర్ నాయకుడు పేగ నరేష్ ఆరోపించారు. సోమవారం ఆయన విడుదల చేసిన పత్రికా ప్రకటనలో ఈ మేరకు పేర్కొన్నారు. రామగిరి మండలం సుందిళ్ల గ్రామ శివారులో మంథనికి వెళ్లే కొత్త రహదారి నుంచి నరసింహనగర్ వరకు సర్వే నంబర్ 369లో తనకు మొత్తం 7 ఎకరాల భూమి ఉందని తెలిపారు. అందులో తన భార్య పేరుపై 3 ఎకరాల 20 గుంటలు, తన పేరుపై 3 ఎకరాల 20 గుంటల భూమి ఉందని, గత 40 సంవత్సరాలుగా తాము కబ్జాలో ఉన్నామని పేర్కొన్నారు. ఈ భూమికి సంబంధించిన అన్ని పత్రాలు తమ వద్ద ఉన్నాయని, 2025లో హైకోర్టు నుంచి తమకు అనుకూలంగా ఉత్తర్వులు వచ్చాయని, 2026లోనూ మరోసారి హైకోర్టు ఉత్తర్వులు లభించాయని వెల్లడించారు. అయితే గత బి ఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఓ బీఆర్ఎస్ నాయకుడు తన భూమిలో కమ్యూనిటీ హాల్ నిర్మించి, మధ్యలో నుంచి రహదారి వేయించారని ఆరోపించారు. దీనిపై ప్రశ్నించగా, సింగరేణి భూసేకరణలో భూమి పోతుందని, తగిన పరిహారంతో పాటు అదనంగా రెండు ఎకరాల భూమి ఇప్పిస్తానని హామీ ఇచ్చారని తెలిపారు. కానీ ప్రస్తుతం ఉన్న భూమినే కబ్జా చేసేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని తెలిపారు. హైకోర్టు ఉత్తర్వులు ఉన్నప్పటికీ, కొందరు కాంగ్రెస్, బీఆర్ఎస్ నాయకులు కలిసి భూమిని స్వాధీనం చేసుకునేందుకు ప్రయత్నిస్తున్నారని ఆరోపిస్తూ, దీనిపై అధికారులు జోక్యం చేసుకుని న్యాయం చేయాలని కోరారు.

## మధ్యవర్తులు అవసరం లేదు..

### నేరుగా పోలీసులను ఆశ్రయించండి

### సీపీ అంబర్ కిశోర్ ఝా

**గోదావరిఖని, జూలై 27(సింగిడి):** మధ్యవర్తుల ప్రమేయం లేకుండా నేరుగా పోలీసు సేవలను వినియోగించుకోవాలని సిపి అంబర్ కిశోర్ ఝా అన్నారు. పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన గ్రీవెన్స్ డే కార్యక్రమంలో సి పి ప్రజల నుంచి ఫిర్యాదులను స్వీకరించారు. ఫిర్యాదుదారులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్న ఆయన, అందిన వినతిపత్రాలను చట్టబద్ధంగా, పారదర్శకంగా పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. పెద్దపల్లి, మంచిర్యాల జిల్లాల నుంచి వచ్చిన ఫిర్యాదులను పరిశీలించిన పోలీస్ కమిషనర్, సంబంధిత పోలీస్ స్టేషన్ల ఎస్ఐలు, సీఐలతో ఫోన్‌లో మాట్లాడి కేసుల పురోగతిని తెలుసుకున్నారు. ప్రజలకు చేరువగా ఉండి పారదర్శకమైన సేవలు అందించడమే పోలీస్ కమిషనరేట్ లక్ష్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు డీసీపీ (పరిపాలన) కె. శ్రీనివాస్ పాల్గొన్నారు.

## పీహెచ్ సీలో సాధారణ ప్రసవాలకు ప్రోత్సాహం



**నూతనకల్,జూలై 27(సింగిడి):** ప్రభుత్వ దావఖానలో సురక్షితమైన సాధారణ ప్రసవాలు చేస్తున్నట్లు డాక్టర్ నగేష్ తెలిపారు. మండల కేంద్రం చిల్పకుంట్ల గ్రామానికి చెందిన హిమబిందు కు పీహెచ్ సీ లో సోమవారం సాధారణ ప్రసవం చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ మాట్లాడుతూ.. సర్కార్ దావఖానల్లో సురక్షితమైన కాన్పులు జరుగుతాయని.. అనవసరంగా ప్రైవేట్ వైద్యశాలలకు వెళ్లి డబ్బులతోపాటు ఆరోగ్యం పాడు చేసుకుంటున్నారు. ప్రైవేట్ లో అవసరం లేకుండా సిజేరియన్ చేసి డబ్బులు దండుకుంటున్నారన్నారు. ప్రభుత్వ దవఖానల్లో అనుభవిజ్ఞులైన సిబ్బంది ఉండడంతో సాధారణ ప్రసవాలకే ప్రాధాన్యత ఇస్తామన్నారు.

## రహదారి నిర్మాణ పనులు నాణ్యత ప్రమాణాలతో పూర్తిచేయాలి

### మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు





**కుత్బుల్లాపూర్, జులై 27 (సింగిడి) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ప్రజలు ఎన్నో సంవత్సరాలుగా ఎదురుచూస్తున్న ప్రధాన రహదారుల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. కొంపల్లి--బహదూర్‌పల్లి రహదారి విస్తరణకు రూ. 130 కోట్లు, గండిమైసమ్మ--మియాపూర్ రహదారి నిర్మాణానికి రూ. 140 కోట్లు, మొత్తం రూ. 270 కోట్లతో చేపట్టిన అభివృద్ధి పనులను తెలంగాణ రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సోమవారం స్థానిక పార్టీ ముఖ్యఅతిలతో కలిసి పరిశీలించి సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ, గత దశాబ్ద కాలంగా అటవీ శాఖ అనుమతులు లభించక ఈ రహదారి పనులు నిలిచిపోయాయని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం అవసరమైన అనుమతులను వేగంగా సాధించి పనులు ప్రారంభించినట్లు పేర్కొన్నారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి ప్రత్యేక కృషితో ఈ రహదారి అభివృద్ధి పనులు వేగవంత మయ్యాయని మంత్రి తెలిపారు. అనంతరం బౌరంపేట్ రోడ్డులో జరుగుతున్న రహదారి విస్తరణ పనులను జిల్లా కలెక్టర్, సంబంధిత శాఖ కమిషనర్, మల్కాజ్‌గిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు, మేడ్చల్--మల్కాజ్‌గిరి జిల్లా కాంగ్రెస్ కమిటీ (డీసీసీ) అధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్, మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్, టీపీసీసీ మాజీ ప్రధాన కార్యదర్శి నర్సారెడ్డి భూపతి రెడ్డి, టీపీసీసీ ప్రోటోకాల్ వైస్ చైర్మన్ బొంగునూరి కిశోర్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బొంగునూరి శ్రీనివాస్ రెడ్డి, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఆర్ లక్ష్మీ, టీపీసీసీ మహిళా ఉపాధ్యక్షురాలు గంగుల అంజలి యాదవ్ లతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా సంబంధిత అధికారులతో మంత్రి సమీక్ష నిర్వహించి, రహదారి నిర్మాణ పనులను నాణ్యతా ప్రమాణాలతో నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ అభివృద్ధి పనులు పూర్తయిన అనంతరం కొంపల్లి, బహదూర్‌పల్లి, గండిమైసమ్మ, బాచుపల్లి, మియాపూర్ ప్రాంతాల మధ్య ట్రాఫిక్ రద్దీ గణనీయంగా తగ్గడంతో పాటు ప్రజలకు వేగవంతమైన, సురక్షితమైన రవాణా సౌకర్యాలు అందు బాటులోకి వస్తాయని మంత్రి వివరించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు, మాజీ కౌన్సిలర్లు, మాజీ సర్పంచ్‌లు, డీసీసీ కమిటీ సభ్యులు, డివిజన్ అధ్యక్షులు, మహిళా కాంగ్రెస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి ధరఖాస్తులను త్వరగా పరిష్కరించాలి

- జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్



**డోర్నకల్, జులై 27(సింగిడి):** ప్రజావాణిలో వచ్చిన ధరఖాస్తులను త్వరగా పరిష్కరించాలని, జిల్లాలోని అన్ని విభాగాల ఫ్లాగ్ షిప్ ప్రోగ్రామ్స్ అమలుకు యాక్షన్ ప్లాన్ ప్రకారం ముందుకు సాగాల న్నారు. జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్. సోమవారం జిల్లా కలెక్టరేట్ లోని ప్రధాన సమావేశ మందిరంలో . అదనపు కలెక్టర్ రెవెన్యూ కె.అనిల్ కుమార్, ఇన్చార్జి అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు హౌసింగ్ పిడి పురుషోత్తం, డిఆర్డిఓ ప్రాజెక్ట్ డైరెక్టర్ మధుసూదన రాజు, డి.ఆర్.ఓ నాగలక్ష్మి, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ నితీష్ కుమార్ ల తొ కలిసి ప్రజల నుండి వినతులను స్వీకరించారు. ఈ సందర్భంగా కేసముద్రం మండలం నారాయణపురం గ్రామానికి చెందిన సంది మహబూబ్ రెడ్డి తనకు ఉన్న భూమిలో గల సర్వే నెంబర్ లో ఈ మధ్య జరిగిన భూభారతి డిజిటల్ సర్వేలో తొమ్మిది గుంటలు తక్కువగా చూపిస్తుందని, అట్టి భూమి సర్వేయర్ ద్వారా తిరిగి సర్వే చేపించి సరిచేసి ఇవ్వగలరని కోరారు. మహబూబాబాద్ పట్టణం సిగ్నల్ కాలనీ కి చెందిన శ్రీ రామ మౌనిక తాము నిరుపేద కుటుంబానికి చెందిన వారమని, ఇందిరమ్మ ఇల్లు మొదటి జాబితాలో ఇల్లు మంజూరు అయింది కానీ రేషన్ కార్డు లేక పోవడంతో ఇందిరమ్మ ఇవ్వడానికి నిరాకరించారని రెండవ విడతలో నైనా ఇందిరమ్మ ఇల్లు ఇప్పించి న్యాయం చేయాలని కోరారు. సీరోలు మండలం మన్నెగూడెం గ్రామానికి చెందిన రుద్ర భాస్కర్ తన పాత పాస్ బుక్ లోని పట్టా భూమి ప్రభుత్వం జారీ చేసిన కొత్త పాస్ బుక్ నమోదుకు వచ్చే సరికి మొత్తం భూమి రికార్డు కాలేదని కార్యాలయాల చుట్టూ ఎంత తిరిగిన సమస్యకు పరిష్కారం అవట్లేదని దయచేసి తన సమస్య పరిష్కరించాలని కోరారు. ఈ రోజు నిర్వహించిన ప్రజావాణిలో (184) దరఖాస్తులు వచ్చిన వినతులను వివిధ శాఖల అధికారులకు పరిష్కారం కొరకు ఆదేశించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని అన్ని విభాగాల వారు ప్రస్తుతం చేస్తున్న కార్యక్రమాలు, భవిష్యత్తులో నిర్వహించబోయే కార్యక్రమాలు ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాల అమలు శాఖలకు సంబంధించిన యాక్షన్ ప్లాన్ ను రూపొందించాలని తద్వారా నిర్దిష్టమైన వేగమైన పనులు జరుగుతాయని అట్టి నివేదికలను ప్రతి తనకు సమర్పించాలని కలెక్టర్ సంబంధిత విభాగాలను ఆదేశించారు, ముఖ్యమంత్రి గ్రీవెన్స్, జిల్లా గ్రీవెన్స్ లపై శాకలవారీగా సమీక్ష సమావేశం నిర్వహించి దరఖాస్తుదారులకు వెంటనే లిఖితపూర్వకంగా సమాధానాలు పరిష్కారాలు చూపాలని, జిల్లాలోని అన్ని సంక్షేమ వసతి గృహాలకు ప్రత్యేక అధికారులను నియమించడం జరిగిందని, వారు క్షేత్రస్థాయిలో పిల్లలతో కలిసి భోజనం చేసి వసతి గృహం లోని సౌకర్యాలను తనిఖీ చేయాలని అట్టి నివేదికను వెంటనే తమకు అందించాలని కలెక్టర్ సంబంధిత అధికారు లను ఆదేశించారు.

## పుట్టినరోజు వేడుకలు... బంగారు భవిష్యత్‌కు ఆలంబనలు



- ప్రేమ భావంతో ముందు కెళ్తే అన్ని విజయాలే
- ఘనంగా నితిన్ ముదిరాజ్ పుట్టినరోజు వేడుకలు
- ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి

**జవహర్ నగర్, జులై 27 (సింగిడి):** పుట్టినరోజు వేడుకలు బంగారు భవిష్యత్తుకు ఆలంబనలు అని ప్రేమ భావంతో ముందుకెళ్తేనే జీవితంలో అన్ని విజయాలు మన దరికి చేరుతాయని మేడ్చల్ ఎమ్మెల్యే మాజీ మంత్రి చామకూర మల్లారెడ్డి పేర్కొన్నారు. మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని కీసర సర్కిల్ జవహర్ నగర్ బిఆర్ఎస్ అధ్యక్షుడు కొండల్ ముదిరాజ్ తనయుడు నితిన్ ముదిరాజ్ జన్మదినాన్ని పురస్కరించుకొని సోమవారం మాజీ మంత్రి మల్లారెడ్డి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసిన నితిన్ ముదిరాజుని ఆశీర్వదించారు. ఈ సందర్భంగా వారితో మల్లారెడ్డి మాట్లాడుతూ పుట్టినరోజు వేడుకలు బంగారు భవిష్యత్తునకు ఆలంబనలని ఏదైనా ప్రేమ భావంతో ముందుకెళ్తేనే విజయాలు మన దరికి చేరతాయి అన్నారు. మనిషి జీవితంలో కష్టపడినప్పుడే విజయాలు తనంతట తానే వస్తాయని నితిన్ ముదిరాజ్ ఇలాంటి మరెన్నో పుట్టినరోజు వేడుకలు జరుపుకొని జీవితంలో ఉన్నత స్థానంలోకి ఎదగాలని దీవించినట్టు తెలిపారు. ఈ సందర్భంగా జవహర్ నగర్ బిఆర్ఎస్ అధ్యక్షుడు కొండల ముదిరాజు మాట్లాడుతూ పెద్దల ఆశీర్వాదంతో తన కుమారుడు జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించి జవహర్ నగర్ ప్రజలకే కాక జిల్లా ప్రజలకు సేవ చేసుకునే భాగ్యం దక్కాలని ఆ భగవంతుని వేడుకున్నట్టు తెలిపారు. మాజీ మంత్రివర్యులు మల్లారెడ్డి ఆశీస్సులు లభించడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కొండల ముదిరాజ్ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# బంగాళాదుంప మజ్జిగ పులుసు రెసిపీ..

## వేడి అన్నంలోకి సూపర్ కాంబినేషన్!



కావాల్సిన పదార్థాలు: ఒక కప్పు పెరుగు, పావుకిలో బంగాళా దుంపలు , 1 టేబుల్ స్పూన్ ఆవాలు, అర టేబుల్ స్పూన్ టీస్పూన్ జీలకర్ర, 4 పచ్చిమిర్చి , అరటేబుల్ స్పూన్ పసుపు, పావు టీ స్పూన్ ఇంగువ, కరివే పాకు ఆకులు వేసుకోవాలి.

బంగాళా దుంప మజ్జిగ పులుసు తీసుకుని కడిగి క్లీన్ చేసి వాటిని ముక్కలుగా కట్ చేసుకుని ఒక గిన్నెలోకి తీసుకోవాలి. పాత కాలంలో ఈ కూరను ఎంతో ఇష్టంగా తిన్నారు. మీరు దీనిని ఒకసారి వండితే మీ ఫేవరేట్ అవ్వడం పక్కా.

ఇప్పుడు రెండు కప్పులు పెరుగును తీసుకుని, దానిలో మూడు గ్లాస్ లు నీళ్ళు పోసి మజ్జిగలాగా చేసుకోవాలి. ఇప్పుడు దీనిలో మసాలా పేస్ట్, అర టేబుల్ స్పూన్ పసుపు, రుచికి తగినంత ఉప్పును వేసి మిక్స్ అయ్యేలా కలుపుకోవాలి

ఈ మజ్జిగను తీసుకుని దానిలో బంగాళా దుంపలు వేసి మీడియం మంటపై తక్కువగా పెట్టి 15 నిముషాల పాటు బాగా వేయించుకోవాలి. బంగాళా దుంపలకు మజ్జిగ రసం పట్టే అలాగా ఉడికించుకోవాలి.

ౘా చివర్లో మళ్ళీ పాన్ తీసుకుని దానిలో కొద్దిగా ఆవాలు, అర టేబుల్ స్పూన్ జీలకర్ర, రెండు ఎండుమిర్చి , నాలుగు కరివేపాకు ఆకులు వేసి వాటిని బాగా వేయించుకోవాలి. ఈ బంగాళా మజ్జిగ పులుసును వేడి అన్నంలో తింటే రుచి అదిరిపోతోంది.



### వాట్సాప్ వినియోగదారులకు షాకింగ్ న్యూస్..

# 'ఈ యాప్ నమ్మదగినది కాదు': ఎలాన్ మస్క్

ప్రముఖ్య సోషల్ మీడియా సంస్థ మెటా ఈ సంవత్సరం ఒక అమెరికా కోర్టులో పెద్ద సామూహిక దావాకు గురైంది. ఎండ్–టు–ఎండ్ ఎన్‌క్రిప్షన్ ఉందని వినియోగదారులను తప్పుదారి పట్టిస్తూ, రహస్యంగా ప్రైవేట్ సందేశాలకు యాక్సెస్ కల్పిస్తోందని ఆ కంపెనీపై ఆరోపణలు ఉన్నాయి.

మెటా ఈ ఆరోపణలను తీవ్రంగా ఖండించినప్పటికీ, వాట్సాప్ వినియోగదారులకు సురక్షితం కాదని టెస్లా సీఈవో ఎలాన్ మస్క్ అనడంతో ఈ వివాదం మళ్లీ తెరపైకి వచ్చింది. ఇది మార్క్ జుకర్‌బర్గ్‌తో ఆయనకు చాలాకాలంగా ఉన్న వైరాన్ని తిరిగి రగిలించింది. మెసేజింగ్ గోప్యతపై ఒక పెద్ద చర్చకు దారి తీసింది.

న్యాయపరమైన కేసును ఎత్తిచూపుతున్న ఒక వైరల్ పోస్ట్‌కు స్పందిస్తూ, మస్క్ 'వాట్సాప్‌ను నమ్మలేం' అని రాశారు. మరో పోస్ట్‌లో, మరింత సురక్షితమైన ఆడియో, వీడియో కాల్స్ కోసం తన సొంత ప్లాట్‌ఫామ్ అయిన 'ఎక్స్'కు మారమని ఆయన వినియోగదారులను కోరారు. మస్క్ ఈ ప్లాట్‌ఫామ్‌ను లక్ష్యంగా చేసుకోవడం ఇది మొదటిసారి కాదు, ఆయన తరచుగా జుకర్‌బర్గ్, అతని కంపెనీ ప్లాట్‌ఫామ్‌ను విమర్శిస్తూనే, 'ఎక్స్



చాట్'ను మరింత సురక్షితమైన, గోప్యమైన ఎంపికగా ప్రచారం చేస్తున్నారు.

ఈ వివాదం ప్రధాన అంశంలోకి వెళ్లాం. వాట్సాప్ తన ఉద్యోగులు, కాంట్రాక్టర్లు, మూడవ పక్షాలకు ప్రైవేట్ సందేశాలను యాక్సెస్ చేయడానికి అనుమతిస్తుందని వాట్సాప్‌పై అమెరికా కోర్టులో దాఖలైన సామూహిక పిటిషన్ ఆరోపిస్తోంది. వాట్సాప్ మాతృ సంస్థ అయిన మెటా, తన అంతర్గత వ్యవస్థల ద్వారా ఎన్‌క్రిప్షన్‌ను దాటవేయగలదని, తద్వారా సందేశాలను సమీక్షించడానికి వీలు కల్పిస్తుందని ఫిర్యాదులో పేర్కొన్నారు.

ఈసారి మస్క్ ఒక్కరే కాదు. వైరల్ అయిన ఒక థ్రెడ్‌లో, టెలిగ్రామ్ సీఈఓ పావెల్ దురోవ్ కూడా వాట్సాప్‌ను విమర్శించారు. ఆ యాప్ ఎన్‌క్రిప్షన్ తప్పుదోవ పట్టించేదిగా ఉండవచ్చని, అలాగే అది వినియోగదారుల డేటాను థర్డ్ పార్టీలతో పంచుకుంటోందని ఆయన ఆరోపించారు. ఈమేరకు ఆయన ౘ అనే బ్లాగ్‌లో పేర్కొన్నారు. 'వాట్సాప్ ఎన్‌క్రిప్షన్ చరిత్రలోనే అతి పెద్ద వినియోగదారుల మోసం కావచ్చు. అది చేసే వాదనలకు విరుద్ధంగా, అది సందేశాలను చదివి మూడవ పక్షాలతో పంచుకుంటుంది. టెలిగ్రామ్ ఇలా ఎప్పుడూ చేయలేదు, ఎప్పటికీ చేయదు.' అని రాసుకొచ్చారు.

టెలిగ్రామ్ డిఫాల్ట్‌గా ఎండ్–టు–ఎండ్ ఎన్‌క్రిప్షన్‌ను అందించదని గమనించాలి. దీని ప్రామాణిక చాట్‌లు క్లౌడ్–ఆధారిత ఎన్‌క్రిప్షన్‌ను ఉపయోగిస్తాయి. అంటే సందేశాలు టెలిగ్రామ్ సర్వర్‌లలో నిల్వ చేయవు. కేవలం దీని సీక్రెట్ చాట్స్ ఫీచర్ మాత్రమే పూర్తి ఎండ్–టు–ఎండ్ ఎన్‌క్రిప్షన్‌ను ఉపయోగిస్తుంది. అందువల్ల దీని గోప్యతా విధానం వాట్సాప్ డిఫాల్ట్ ఎన్‌క్రిప్షన్ సిస్టమ్ కంటే గణనీయంగా భిన్నంగా, తక్కువ పటిష్టంగా ఉంటుందని టెలిగ్రామ్ సీఈఓ పావెల్ దురోవ్ పేర్కొన్నారు.




# త్వరలో ఆర్‌బీఐ కొత్త 'ప్లాస్టిక్ నోట్లు'..

## కాగితం నోట్లలా మడతబెట్టొచ్చా? మీ అతిపెద్ద డౌట్‌కు క్లారిటీ..!

ఇందుకోసం ఇప్పటికే టెండర్లను పిలిచారు. ఈ కొత్త ప్లాస్టిక్ నోట్ల గురించి సామాన్య ప్రజల మదిలో అనేక ప్రశ్నలు మెదులుతున్నాయి. ఇవి ప్లాస్టిక్ నోట్లు కాబట్టి, డెబిట్ కార్డులు, క్రెడిట్ కార్డుల వలె దృఢంగా ఉంటాయా? ప్లాస్టిక్ నోట్లను మడవవచ్చా?

రిజర్వ్ బ్యాంక్ ప్రస్తుతానికి పైలట్ ప్రాజెక్ట్‌గా రూ. 10, రూ. 20 నోట్లను ప్రవేశపెట్టాలని యోచిస్తోంది. ఈ నోట్లకు ప్రజల నుంచి మంచి స్పందన లభిస్తే, మిగిలిన నోట్లను కూడా ప్లాస్టిక్ నోట్లుగా మార్చడం జరుగుతుంది. ఈ ప్లాస్టిక్ నోట్లు చాలా మన్నికగా ఉంటాయని ఆర్‌బిఐ తెలిపింది. వాటి చెల్లుబాటు కాలం కూడా చాలా ఎక్కువ ఉంటుంది. ప్లాస్టిక్ నోట్లపై తలెత్తిన ప్రశ్నలకు ఇప్పుడు సమాధానాలు లభించాయి.

**ప్లాస్టిక్ కరెన్సీ నోట్లను మడవవచ్చా?**

పాలిమర్ నోట్లు ప్లాస్టిక్‌లా కనిపించినప్పటికీ, అవి




డెబిట్, క్రెడిట్ కార్డులంత బలంగా ఉండవు. ఈ నోట్లు చాలా పలుచగా ఉంటాయి. ఫలితంగా ఈ నోట్లను మడవడంలో ఎలాంటి ఇబ్బంది ఉండదు. ప్రస్తుతం కాగితపు నోట్లను డబ్బు సంచులలో లేదా జేబులలో ఎలాగైతే ఉంచుకుంటారో, అలాగే ప్లాస్టిక్ నోట్లను కూడా మడవవచ్చు. కాగితపు నోట్లకు, ప్లాస్టిక్ నోట్లకు మధ్య ఉండే అతి పెద్ద తేడా ఏమిటంటే, ప్లాస్టిక్ నోట్లను మడిచినప్పుడు వాటిపై ఎలాంటి గుర్తులు పడవు. మడత నుండి నోటును విప్పినప్పుడు, అది ముందులాగే ఉంటుంది.


**నోట్ల లెక్కింపు యంత్రాన్ని కూడా మార్చాలా?**

పాలిమర్ లేదా ప్లాస్టిక్ నోట్లు సాధారణ కాగితపు నోట్ల కంటే కొద్దిగా భిన్నంగా ఉంటాయి. అందువల్ల, ప్రస్తుత నోట్ల లెక్కింపు యంత్రాలు, నగదు నిర్వహణ యంత్రాలు, ఏటీఎంలను కూడా అప్‌డేట్ చేయాల్సి ఉంటుంది.

**ప్లాస్టిక్ లేదా పాలిమర్ కరెన్సీ నోట్ల వల్ల కలిగే ప్రయోజనాలు ఏమిటి?**

ఈ నోట్లు కాగితపు నోట్ల కంటే చాలా మన్నికైనవి. పాలిమర్ కరెన్సీ నోట్లు సాపేక్షంగా తక్కువ మురికిగా ఉంటాయి. ఇది తడిసినా పాడవదు. లాగడం వల్ల చిరిగిపోయే ప్రమాదం తక్కువ. ఈ నోటును నకిలీ చేసే అవకాశం తక్కువ.

# 200, 500 కరెన్సీని అనుమతించిన నేపాల్



భారత కరెన్సీపై నేపాల్ కీలక ప్రకటన చేసింది. గతంలో రూ. 100 నోట్లను మాత్రమే అనుమతించిన ఆ దేశం.. ఇకపై రూ. 200, రూ. 500 నోట్లు కూడా తమ దేశంలో వినియోగించవచ్చని పేర్కొంది. ఈ మేరకు నేపాల్ రాష్ట్ర బ్యాంక్ ప్రతినిధి గురు ప్రసాద్ పౌడెల్ వెల్లడించారు. భారత్‌లో పెద్ద నోట్ల రద్దు అనంతరం కేవలం రూ. 100 నోటును మాత్రమే నేపాల్ అనుమతిస్తూ వస్తోంది. ఇక నుంచి 2016 నవంబర్ 9 లేదా ఆ తర్వాత జారీ చేసిన రూ. 200, రూ. 500 భారత కరెన్సీని కూడా అనుమతిస్తామని నేపాల్ పేర్కొంది. తాజా నిబంధనల ప్రకారం... రూ. 100 లోపు విలువ కలిగిన నోట్లతో పాటు రూ. 200, రూ. 500 నోట్లను నేపాల్‌లోకి తీసుకురావొచ్చు లేదా బయటకు తీసుకెళ్లొచ్చన్నమాట. గరిష్ఠంగా రూ. 25 వేల వరకు పరిమితి విధించింది. దీనివల్ల భారత్, నేపాల్ సరిహద్దుల్లో నగదు బదిలీ మరింత సులభతరం కానుంది. నేపాలీ జాతీయులకు, భారత పర్యాటకులకు సౌకర్యంగా మారనుంది. అదే సమయంలో ఇతర దేశాల నుంచి తీసుకొచ్చిన భారత కరెన్సీని అనుమతించబోమని స్పష్టం చేసింది

# ఆగస్టులో ఐపీఓల క్యూ...

## డజను కంపెనీలు.. 25 వేల కోట్లు!

దిల్లీ: స్టాక్ మార్కెట్‌లో పరిస్థితులు కుదుటపడుతుండడంతో ప్రైమరీ మార్కెట్‌లో ఐపీఓల సందడి మళ్లీ మొదలైంది. దీంతో ఇన్నాళ్లు ఆచితూచి అడుగేసిన కంపెనీలు.. ఇప్పుడు పబ్లిక్ ఇష్యూకు వచ్చేందుకు ఆసక్తి చూపిస్తున్నాయి. అలా వచ్చే నెలలో (ఆగస్టు) డజనుకు పైగా కంపెనీలు పబ్లిక్ ఇష్యూకు సన్నాహాలు చేసుకుంటున్నాయి. ఇందులో ఇ–కామర్స్ సంస్థ జెప్టో, ట్రూహోమ్ ఫైనాన్స్, లాజిస్టిక్స్ సంస్థ షిప్‌రాకెట్ వంటి ప్రధాన కంపెనీలు ఉన్నాయి. మొత్తం రూ. 25వేల కోట్లు సమీకరించనున్నాయి.

అంతర్జాతీయ పరిణామాల కారణంగా స్టాక్ మార్కెట్ తీవ్ర ఒడుదొడుకులు ఎదుర్కొంది. దీంతో ఈ ఏడాది ఇప్పటి వరకు 36 కంపెనీలు మాత్రమే ఐపీఓ ద్వారా నిధులు సమీకరించాయి. ఒక్క జులై నెలలో 9 కంపెనీలు పబ్లిక్ ఇష్యూకు వచ్చాయి. మణిపాల్ హెల్త్ ఎంటర్‌ప్రైజెస్, జునిపెర్ గ్రీన్ ఎనర్జీ జులై 28, 30




తేదీల్లో సబ్‌స్క్రిప్షన్‌కు రానున్నాయి. మార్కెట్ పరిస్థితులు కాస్త చక్కబడడం, ఇన్వెస్టర్ల నుంచి ఆశించిన స్థాయిలో డిమాండ్ ఉంటుండడంతో మరిన్ని కంపెనీలు ఐపీఓల కోసం సన్నద్ధం అవుతున్నాయి.

**ఆ కంపెనీలు ఇవీ..**

ఆగస్టు నెలలో రాబోయే అతిపెద్ద ఐపీఓల్లో జెప్టో ఒకటి. ఇ–కామర్స్ సంస్థ జెప్టో ఐపీఓలో భాగంగా ఫ్రెష్ ఇష్యూ ద్వారా రూ. 8010 కోట్లు, ఆఫర్ ఫర్ సేల్ ద్వారా 11.34 కోట్ల ఈక్విటీ షేర్లను విక్రయించనుంది. హౌసింగ్ ఫైనాన్స్ కంపెనీ ట్రూహోమ్ ఐపీఓ ద్వారా రూ. 3వేల కోట్లు సమీకరించనుంది. ఫ్రెష్ ఇష్యూ ద్వారా రూ. 1500 కోట్లు, ఆఫర్ ఫర్ సేల్ రూపంలో అంతేమొత్తం సమీకరించనుంది. ఎలివేట్ క్యాంపసెస్ రూ. 2550 కోట్లు, షిప్‌రాకెట్ రూ. 2342 కోట్లు, ఇన్నోవేటివ్ వ్యూ ఇండియా రూ. 2వేల కోట్లు చొప్పున నిధులు సమీకరించనున్నాయి. మిల్క్‌మిస్ట్ డెయిరీ ఫుడ్ కూడా వచ్చే నెలలోనే రూ. 1553 కోట్ల ఐపీఓకు రానుంది. ఇవి కాకుండా ధూత్ ట్రాన్స్‌మిషన్, ఏఆర్‌సీఐఎల్ (అసెట్ రీకన్‌స్ట్రక్షన్ కంపెనీ ఇండియా లిమిటెడ్), అర్ధీ ఇండస్ట్రీస్, గజా ఆల్టర్నేటివ్ అసెట్ మేనేజ్‌మెంట్, రేస్ ఆఫ్ బీలీఫ్, హైటెక్ ఇంజినీర్స్, శంకేశ్ జువెలర్స్, లెర్న్‌ఫ్లూయెన్స్ ఎడ్యుకేషన్స్ కూడా ఆగస్టులో తొలి పబ్లిక్ ఆఫర్‌కు రానున్నాయి.

### భారత ఖ్యాతిని ప్రపంచానికి

# చాటిన అబ్దుల్ కలామ్

## నేడు మిస్సైల్ మ్యాన్ వర్ధంతి.. ప్రపంచ విద్యార్థుల దినోత్సవం



అబ్దుల్ కలామ్.. ఈ పేరు తెలియని భారతీయుడు ఉండడంటే ఆశ్చర్యం లేదు. భారతదేశ ఖ్యాతిని ప్రపంచానికి చాటిన మహనీయుడు ఆయన. ఓ మధ్య తరగతి కుటుంబంలో జన్మించి.. నిరంతర శ్రమతో ఉన్నత శిఖరాలు అధిరోహించిన ఆయన జీవిత ప్రస్థానం నిజంగా అద్భుతం. దేశం కోసం పెళ్లి చేసుకోకుండా బ్రహ్మచారిగా ఉండిపోయిన ఆయన జీవితం ఆదర్శం. అనితర సాధ్యమైన విజయాలను తన ఖాతాలో వేసుకోవడం గొప్పతనం. శాస్త్రవేత్తగా, రాష్ట్రపతిగా దేశానికి సేవలందించిన కలాం. హార్ట్ స్టంట్ రూపొందించడం లోనూ పాత్ర పోషించారు. శాస్త్ర సాంకేతిక రంగాల్లో భారత ఖ్యాతిని ప్రపంచానికి చాటిన గొప్ప వ్యక్తి అబ్దుల్ కలాం. భారతదేశంలో ఉన్న అతికొద్దిమంది గొప్ప శాస్త్రవేత్తల్లో ఏపీజే అబ్దుల్ కలాం ఒకరు. ఆయన జయంతి ప్రపంచ విద్యార్థుల దినోత్సవంగా జరుపుకుంటారు. అబ్దుల్ కలాం తమిళనాడు రాష్ట్రంలోని రామేశ్వరం లో ఒక ముస్లిం కుటుంబంలో 1931 అక్టోబర్ 15న జన్మించాడు. తండ్రి పేరు జైనలబుద్దీన్ మరాకాయర్, తల్లి పేరు అషియమ్మా జైనబుల్బుద్దీన్. అబ్దుల్ కలాం పూర్తి పేరు అవుల్ పకీర్ జైనులబ్దీన్ అబ్దుల్ కలాం ఆర్థికంగా వెనుకబడిన, కుటుంబానికి సహాయం చేయడానికి చిన్న వయసు లోనే న్యూస్ పేపర్లు వేసేవాడు. రామేశ్వరానికి కొద్ది దూరంలో ఉన్న రామనాథపురంలో స్కెచ్ మెట్రిక్యులేషన్ స్కూల్లో పదో తరగతి వరకు చదువు కున్నాడు. చదువు అంత అంత మాత్రమే అయినప్పటికీ నేర్చుకోవాలనే తపన ఎక్కువగా ఉండేది. స్కూల్లోనే ఉపాధ్యాయుడు ఒకసారి సముద్రపు ఒడ్డుకు తీసుకువెళ్లి పక్షి ఎలా ఎగురుతుందో చూపించాడు. అప్పటి నుండి కలాం కూడా పక్షిలా ఎగరాలను కున్నాడట. ఎలాగైనా పైలెట్ కావాలని అనుకున్నాడు. తరువాత తిరుచ్చిలో సెయింట్ జోసెఫ్ కళాశాలలో డిగ్రీ పట్టా పొందాడు. కలాం తన చిన్ననాటి కోరిక నిజం చేసు కోవడానికి మద్రాసులోని ఎన్ఐటీల్లో చేరాడు. ఐతే ఇన్స్టిట్యూట్ లో చేరాలంటే వెయ్యి రూపాయలు ఫీజు కట్టాల్సి వచ్చింది. కానీ ఆయన తండ్రి దగ్గర లేనపుడు కలాం అక్క తన రెండు గాజులు అమ్మి ఫీజ్ కట్టింది. ఎలాగైనా బాగా చదివించాలని ఉన్నతమైన స్థానంలో చూడాలని తన కుటుంబ సభ్యులు పడుతున్న కష్టాన్ని తన మీద వాళ్లకు నమ్మకాన్ని చూసి చలించి పోయాడు. చివరకు స్కాలర్షిప్ సహాయంతో ఎం ఐ టి లో ఎరోనాటికల్ ఇంజనీరింగ్ పూర్తి చేయగా, అందులో నాటికల్ ప్రవేశ పరీక్షల్లో 8 ఉద్యోగాలు ఉంటే తనకు 9వ స్థానం రావడంతో తృటిలో పైలెట్ అయ్యే అవకాశాన్ని కోల్పోయాడు. కలాం తన చిన్ననాటి కల చేజారి పోయింది. 1960 కలాం డీఆర్డీఓ (ఢ=ఢూ)లో ఏరోనాటికల్ డెవలప్మెంట్ ఎస్టాబ్లిష్మెంట్ లో శాస్త్రవేత్తగా చేరారు. అక్కడ భారత సైన్యం కోసం ఒక ఓవర్ క్రాఫ్ట్ డెవలప్ చేయడం ఆయన పని. కొన్ని రోజులకి ఇండియన్ నేషనల్ కమిటీ ఫర్ స్పేస్ రీసెర్చ్ నుండి కలాం కి ఇంటర్వ్యూకు రమ్మని పిలుపు వచ్చింది. ఇప్పుడు దీనినే ఇస్రోగా (×ూ=ూ) పిలుస్తున్నారు. ప్రొఫెసర్ విక్రం సారాభాయ్ ఇంటర్వ్యూ చేశారు. అలా కలాం రాకెట్ ఇంజినీరుగా సెలక్ట్ అయ్యారు. విక్రం సారాభాయ్, కలాం కలిసి ఇస్రో ను ఎంతగానో అభివృద్ధి చేశారు. 1962లో భారతీయ అంతరిక్ష పరిశోధనా సంస్థ ఇస్రోలో చేరి, ఇతర శాస్త్రవేత్తలతో కలసి అనేక కృత్రిమ ఉపగ్రహాలను విజయ వంతంగా ప్రయోగించారు. రోహిణి ఉపగ్రహాన్ని జూలై 1980లో విజయవంతంగా భూమి సమీప కక్ష్యలోకి వదిలిన భారత దేశపు తొలి స్వదేశీ ఉపగ్రహ ప్రయోగ వాహనం (ూఎ–×××)ని అభివృద్ధి చేయడంలో ప్రాజెక్టు డైరెక్టరుగా ఆయన కృషి ఎంతో ఉంది. శాస్త్ర సాంకేతిక రంగాల్లో భారత ఖ్యాతిని ప్రపంచానికి చాటిన గొప్ప వ్యక్తి అబ్దుల్ కలాం. క్రమంలో ఆరు నెలలపాటు రాకెట్ లాంచింగ్ టెక్నిక్ మీద ట్రైనింగ్ కోసం అమెరికాలోని "నాసా" వెళ్లే అవకాశం దక్కింది. భారత్ నుండి అంతరిక్షంలోకి శాటిలైట్ పంపాలనేది ప్రొఫెసర్ సారాభాయ్ కోరిక. శిక్షణ పూర్తి అయిన తర్వాత కలాం... సారాభాయ్ మరియు సతీష్ సహకారంతో "రోహిణి" అనే శాటిలైట్ ని అంతరిక్షంలోకి పంపడానికి ఎస్ఎల్వి–3 అనే రాకెట్ ని అభివృద్ధి చేశారు.

దేశంలోని ప్రజలందరికీ ఎస్ఎల్వి–3 మీదే కళ్ళు ఉన్నాయి. కలాంతో పాటుగా అక్కడ ఉన్న ఎంతోమంది కష్టపడి నిర్మించిన 22 మీటర్ల పొడవైన ఎస్ఎల్వి–3 లాంచ్ అయింది. 315 సెకండ్ తర్వాత సెకండ్ స్టేజ్ పేలిపోయి సముద్రంలో కుప్పకూలి పోయింది. కలాంకు ఏదో తెలియని ఆవేదన. దేశ ప్రజల అందరి కళ్లు ఆవిరై పోయాయి. మళ్ళి తిరిగి 1980 2 వ ఎస్ఎల్వి–3 రెడీ చేశారు. మొదటి దాని లాగానే ఇది కూడా ఫెయిల్ అవుతుందని వ్యాఖ్యానించారు. 18 జూలై 1980 లో ఎస్ఎల్వి–3 రోహిణి విజయ వంతంగా ప్రవేశ పెట్టింది.. అంతరిక్షం లోకి శాటిలైట్ ని పంపగలిగే కెపాసిటీ ఉన్న దేశాల లిస్టులో భారతదేశం కూడా చేరింది. భారత అంతరిక్ష ప్రయోగాలు పునాదులు పడ్డాయి. ఆ నాటి ప్రధానమంత్రి గాంధీ ఫోన్ చేసి ప్రత్యేకంగా అభినందించారు. ఆ తర్వాతి సంవత్సరం 1981లో కలాంకు పద్మభూషణ్ అవార్డు దక్కింది. ఆ తరవాత మన ఆర్మీ కోసం అగ్ని, పృథ్వి, నాగ్, ఆకాశ్ త్రిశూల్ వంటి శక్తివంతమైన మిస్సైల్ లు తయారు చేసి మన దేశాన్ని ఎవరి మీద ఆధారపడని ఒక శక్తివంతమైన దేశంగా మార్చారు. అందుకే కలాంను మిసైల్ మాన్ అంటారు. ఆయన నాయకత్వంలో ఇస్రో ఎంతో అభివృద్ధి చెందింది. 1982లో, ఆయన డీఆర్డీవో డైరక్టరుగా తిరిగి బాధ్యతలు చేపట్టి గైడెడ్ మిస్సైల్స్‌పై దృష్టి కేంద్రీకరించారు. అగ్ని, పృథ్వి, క్షిపణి మిస్సైళ్ళ అభివృద్ధి చేసి ప్రయోగించడంలో కీలక పాత్ర పోషించారు. అంటే దేశానికి తొలి మిస్సైల్‌ను అందించిన ఘనత ఆయనదే. అందుకే ఆయనకు "మిస్సైల్ మాన్" అనే పేరు కూడా వచ్చింది. ఆ తర్వాత జూలై 1992లో దేశ రక్షణ మంత్రికి సాంకేతిక సలహాదారుగా నియమితులయ్యారు. అలాగే, భారత ప్రభుత్వానికి ప్రధాన సాంకేతిక సలహాదారుగా కేబినెట్ హోదాలో కొనసాగారు. అబ్దుల్ కలాం కృషి ఫలితంగా 1998లో పోఖ్రాన్–×× అణుపరీక్షలు విజయ వంతంగా పూర్తి చేయడం జరిగింది. ఈ అణు పరీక్షతో భారతదేశాన్ని అణ్వస్త్ర రాజ్యాల సరసన చేర్చిన ఘనత ఆయనకే దక్కుతుంది. ఇంటిగ్రేటెడ్ గైడెడ్ మిస్సైల్ డెవలప్మెంట్ ప్రోగ్రాంలో భాగ స్వామిగా ఆయన్ను "మిస్సైల్ మాన్" అని పిలుస్తారు. 1898లో వాజ్ పేయి ప్రధానమంత్రి సమయంలో అమెరికన్ శాటిలైట్స్ కి దొరకకుండా "పోక్రాన్" అనే ప్రదేశంలో "ఆపరేషన్ శక్తి" అనే పేరుతో విజయవంతంగా న్యూక్లియర్ టెస్ట్ చేయడంలో కలాం పాత్ర ఎంతగానో వుంది.

గత ఎన్డీయే ప్రభుత్వ హయాంలో వాజ్‌పేయి ప్రధాన మంత్రిగా ఉన్న సమయంలో అంటే 2002 జూలై 18వ తేదీన భారత రాష్ట్రపతిగా ఎన్నిక కాగా, జూలై 25న రాష్ట్రపతి భవన్‌లో అడుగు పెట్టారు. ఆయనకు నాటి ఎన్డీయే మిత్రపక్షాలతో పాటు ప్రధాన ప్రతిపక్షమైన కాంగ్రెస్ పార్టీ కూడా మద్దతు ఇవ్వడంతో 90 శాతానికి పైగా ఓట్ల మెజార్టీతో రాష్ట్రపతిగా ఎన్నికయ్యారు. అబ్దుల్ కలాం మన దేశానికి ఏ రాజకీయ అనుభవం లేకుండా పదకొండవ రాష్ట్రపతిగా ఎన్నికైన జ్ఞాని. కలాం సమయంలో ఎక్కువ మందిని కలుసుకున్న రాష్ట్రపతిగా, పీపుల్స్ ప్రెసిడెంట్ అని అంటారు. అబ్దుల్ కలాం గారు పెళ్లి చేసుకోలేదు. అంతేకాదు, వైద్య రంగంలో పోలియో బాధితుల కోసం, తేలికపాటి పరికరాల రూపకల్పన చేయడానికి ఎంతో కృషి చేశారు. భారత ప్రభుత్వం "భారతరత్న"" "పద్మవిభూషణ్", "పద్మభూషణ్" పురస్కారాలతో గౌరవించింది. అబ్దుల్ కలాం పూర్తిగా శాకాహారి. మధ్యపాన వ్యతిరేకి. బ్రహ్మచారి. మత ఘర్షణలను నిరసించే శాంతి కాముకుడిగా పేరు గడించారు. ఈయన వింగ్స్ ఆఫ్ ఫైర్, సైంటిస్ట్ టు ప్రెసిడెంట్ వంటి అనేక పుస్తకాలను రచించారు. 84 సంవత్సరాల వయసులో జూలై 27, 2015 సోమవారం సాయంత్రం షిల్లాంగ్‌లోని ఏఐఎంలో విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తున్న ప్రొఫెసర్ అబ్దుల్ కలాం మధ్యలో కుప్పకూలి పోయి, స్థానిక బెథాని ఆస్పత్రికి తరలించబడి, 45 నిమిషాల వ్యవధిలోనే కన్నుమూశారు.

**రామ కిష్టయ్య సంగన భట్ల,**
**సీనియర్ ఇండిపెండెంట్ జర్నలిస్ట్ కాలమిస్ట్...**
**9440595494**

ప్రభాతనవ
SINGIDI తెలుగు దినపత్రిక
సింగిడి
ప్రతి రంగూ ఓ నిజం
Singidi
మంగళవారం
28-7-2026

# సైనికుల త్యాగాలతోనే మన దేశానికి నిత్య భద్రత

## విద్యా సామాజిక సేవకులను సత్కరించిన జిల్లా ఇంటిలిజెన్స్ ఎస్పీ రామోజీ రమేష్

**ఖమ్మం, (సింగిడి):** దేశంలో సైనికుల త్యాగాలతోనే మనకు నిత్యం భద్రత ఏర్పడి ప్రజలందరూ సుఖ సంతోషాలతో జీవించగలు గుతున్నారని జిల్లా ఇంటిలిజెన్స్ ఎస్పీ రామోజీ రమేష్ తెలిపారు. స్థానిక ఎన్ ఎస్ సి కాలనీలోని ఫ్రీడమ్ పార్కులో ఆదివారం జరిగిన కార్గిల్ విజయ్ దివాస్ ఉత్సవంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. తొలుత జిల్లా ఎస్పీ రామోజీ రమేష్, జిల్లా సైనిక సంక్షేమ అధికారి చంద్రశేఖర్, మాజీ సైనిక ఉద్యోగుల రాష్ట్ర అధికార ప్రతినిధి ఎస్ ఎం అరుణ్ తో కలిసి అమర జవాన్లకు ఘనంగా నివాళి అర్పించారు. ఎన్సిసి క్యాడట్లు, మాజీ సైనిక ఉద్యోగులు ఈ నివాళి కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం కార్గిల్ విజయ్ దివాస్ సభలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న జిల్లా ఇంటిలిజెన్స్ ఎస్పీ రామోజీ రమేష్ మాట్లాడుతూ అమర జవాన్ల ప్రాణ త్యాగంతోనే జమ్మూ కాశ్మీర్ లోని కార్గిల్ ప్రాంతం రక్షింపబడిందని తెలిపారు. మన జవాన్లు 60 రోజులపాటు శత్రువులతో గడ్డకట్టే చలిలో పోరాడి కార్గిల్ ప్రాంతాన్ని రక్షించారని, ఈ పోరాటంలో 567 మంది మన జవాన్లు అమరులయ్యారని వారి అమరత్వాన్ని గుర్తు చేసుకుంటూ ప్రతి సంవత్సరం జులై 26న కార్గిల్ విజయ్ దివాస్ ను



దేశమంతటా నిర్వహిస్తున్నామని తెలిపారు. కార్గిల్ విజయ్ దివాస్ స్ఫూర్తి మరో వందేళ్ల కలకాలం కొనసాగాలని తెలిపారు. విద్యార్థులు, యువత జవాన్ల జీవితాలను స్ఫూర్తిగా తీసుకొని దేశ రక్షణలో భాగస్వాములు కావడానికి అప్రమత్తంగా ఉండాలని కోరారు. జిల్లా సైనిక సంక్షేమ అధికారి చంద్రశేఖర్ మాట్లాడుతూ సైనికుల సంక్షేమానికి ప్రభుత్వం ఎల్లప్పుడూ అండదండగా ఉంటుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సైనిక ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి ఎస్ ఎం అరుణ్ , రాష్ట్ర అధ్యక్షులు రవీంద్రనాథ్, ఏపీ రాష్ట్ర అధ్యక్షులు రెడ్డి శ్రీనివాస్ వరప్రసాద్, మాజీ సైనిక ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు సుభాన్, ప్రధాన కార్యదర్శి కృష్ణమూర్తి, వెటర్న్ సైనికుల జిల్లా ప్రతినిధి హనుమంతరావు, మాజీ సైనిక ఉద్యోగులు, వివిధ పాఠశాలల, కళాశాలల ఎన్సిసి క్యాడెట్లు , తదితరులు పాల్గొన్నారు. అనంతరం విద్యా, సామాజిక సేవలు అందిస్తున్న ఫిట్ ఇండియా సంస్థ బాధ్యులు ఫర్హ, సంభాని నగర్ స్కూల్ ప్రధానోపాధ్యాయులు గౌరీ, ఉపాధ్యాయురాలు సూర్యకుమారి, స్టేట్ అవార్డు గ్రహీత వార్డెన్ కోటపాటి రుక్మారావు , నిర్మల హృదయ్ స్కూల్ కరస్పాండెంట్ సాంబ శివారెడ్డి లను జిల్లా ఇంటెలిజెన్స్ ఎస్పీ రామోజీ రమేష్ శాలువాలు, జ్ఞాపికలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎన్సిసి క్యాడెట్లు నిర్వహించిన ఎన్సిసి విన్యాసాలు అందరినీ ఆకట్టుకున్నాయి.

# కార్గిల్ విజయం ప్రతి భారతీయుడికి గర్వకారణం

## నివాళులర్పించిన అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్



**నిజామాబాద్ ప్రతినిధి, (సింగిడి):** కార్గిల్ విజయం ప్రతి భారతీయుడికి గర్వకారణం అని అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ గుప్తా తెలిపారు. కార్గిల్ విజయ్ దివస్ ను పురస్కరించుకొని ఆదివారం నగరంలోని ఎల్లమ్మ గుట్ట చౌరస్తాలో గల అమరవీరుల స్తూపానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. 1999 లో కార్గిల్ యుద్ధంలో భారత సైన్యం అసమాన ధైర్యసహసాలను ప్రదర్శించి, శత్రువులను తరిమి కొట్టి త్రివర్ణ పతాకాన్ని రెపరెపలాడించిందన్నారు. సుమారు 500 మంది సైనికులు తమ ప్రాణాలను అర్పించారని వారందరి త్యాగ ఫలితంతో స్వేచ్ఛగా ఉండగలుగుతున్నామన్నారు. వారి కుటుంబాలకు ఎల్లప్పుడూ రుణపడి ఉంటామని తెలిపారు. బీజేపీ ఎప్పటికీ దేశభద్రత సైనికుల సంక్షేమానికి అత్యున్నత ప్రాధాన్యమిస్తుందన్నారు. దేశ ప్రధాని మోదీ నేతృత్వంలో భారత రక్షణ వ్యవస్థ మరింత బలోపేతం అవుతుందన్నారు. అమర జవాన్ల త్యాగాన్ని స్మరించుకుంటూ దేశ సమైక్యతను సార్వభౌమత్వాన్ని కాపాడేందుకు అంకితభావంతో పనిచేద్దామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు దినేష్ కులాచారి, జిల్లా ప్రధాన కార్యదర్శి, 19వ డివిజన్ కార్పొరేటర్ నాగోల్ల లక్ష్మీనారాయణ, మహిళా మోర్చ అధ్యక్షురాలు వనిత, యువ మోర్చా అధ్యక్షులు వంశీ, కార్పొరేటర్లు బెల్లాల్ శశాంక్, మఠం పవన్, జ్యోతి మురళి, సుమిత్ర కిషోర్, ప్రసూన శ్రీనివాస్, మమత శివ, రాష్ట్ర కో కోశాధికారి విజయ్, సీనియర్ నాయకులు స్వామి యాదవ్ భూపతి తదితరులు పాల్గొన్నారు.

## ఆర్మీ జవాన్ ఆంజనేయులకు


# డాక్టరేట్ పురస్కారం




**నారాయణపేట ప్రతినిధి, (సింగిడి):** అసధ్యాలను సుసాధ్యం చేసుకుంటూ సంఘంలో తనదైన ముద్ర వేసుకుంటూ ముందుకు సాగుతున్న ఆర్మీ జవాన్ ఆంజనేయులుకు అరుదైన డాక్టరేట్ పురస్కారం లభించడంతో వారియర్స్ డి ఫెన్స్ అకాడమీ విద్యార్థులు ఆనందాన్ని వ్యక్తం చేశారు. సాధన చేయుము రా నరుడా... సాధ్యము కానిది లేదురా... అనే సినీ గీతాన్ని ఒడిసి పట్టుకున్న చందంగా ఆంజనేయులు సాధన చాలా గొప్పదని చెప్పవచ్చు. సాధన చేస్తూ విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలు చూపిస్తూ పలువురిని అగ్ని వీరులుగా, ఆర్మీ జవాన్లుగా, సివిల్ పోలీసులుగా, తీర్చిదిద్దిన ఘనత సాధించుకున్న ఆర్మీ ఆంజనేయుని పలువురు ప్రశంసించారు. యువత నిరుద్యోగులుగా ఉండకూడదని విషయాన్ని గమనించి వారి వారి ఇష్టాలను తెలుసుకొని ప్రోత్సహిస్తూ సొంతంగా వారియర్స్ డి ఫెన్స్ అకాడమీని స్థాపించి, ఎంతోమంది బీద కుటుంబాల నుండి వస్తున్న విద్యార్థులకు దిక్సూచిగా మారి నారాయణపేట జిల్లా కేంద్రంలోని పలువురి సహాయ సహకారాలు తీసుకుంటూ ఉచితంగా విద్యార్థులకు శారీరక, మానసిక శిక్షణ ఇస్తూ ప్రోత్సహిస్తూ వచ్చారు. ఈయన అకాడమీ నుండి ఎంతోమంది విద్యార్థులు అగ్ని వీరులుగా ఆర్మీ జవాన్లుగా సివిల్ పోలీసులుగా ఉద్యోగాల్లో స్థిరపడ్డారు. ఇలాంటి సేవలను గుర్తించి, డాక్టరేట్ పురస్కారంతో సత్కరించిన ప్రపంచ చారిటీ వెల్ఫేర్ ఫౌండేషన్, న్యూఢిల్లీ వారి ఆధ్వర్యంలో బెంగళూ రులోని గాంధీ భవన్‌లో ఘనంగా నిర్వహించిన అవార్డుల ప్రదానోత్సవంలో వారియర్స్ డి ఫెన్స్ అకాడమీ వ్యవస్థాపకులు ఆంజనేయులు (ఆర్మీ) కి గౌరవ డాక్టరేట్ పురస్కారం ప్రదానం చేశారు. ఆంజనేయులు 2019 సంవత్సరం నుండి వారియర్స్ డి ఫెన్స్ అకాడమీని స్థాపించి, పేద, మధ్యతరగతి విద్యార్థులకు ఆర్మీ, నేవీ, ఎయిర్ ఫోర్స్, పారా మిలిటరీ దళాలు, పోలీస్ కానిస్టేబుల్ వంటి రక్షణ శాఖ ఉద్యోగాలకు పూర్తిగా ఉచిత శిక్షణ అందిస్తూ ఎంతోమంది యువతను ఉద్యోగస్తులుగా తీర్చిదిద్దారు. అంతేకాకుండా నారాయణపేట జిల్లాలోని ప్రతి గ్రామానికి వెళ్లి, చదువును మధ్యలో నిలిపివేసిన విద్యార్థులను గుర్తించి వారికి ప్రేరణాత్మక అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ, దేశ రక్షణ, రాష్ట్ర రక్షణ శాఖల్లోని ఉద్యోగ అవకాశాలపై అవగాహన కల్పిస్తూ యువతలో దేశభక్తిని పెంపొందించేందుకు నిరంతరం కృషి చేస్తున్నారు. ప్రతి సంవత్సరం నారాయణపేట జిల్లాలో విద్యార్థుల కోసం కెరీర్ గైడెన్స్, అవగాహన సదస్సులను నిర్వహిస్తూ, సమాజ సేవతో పాటు దేశ సేవను కూడా తన జీవిత లక్ష్యంగా కొనసాగిస్తున్నా రు. సమసమాజ నిర్మాణం కోసం ఆయన చేస్తున్న విశిష్ట సేవలను గుర్తించిన ప్రపంచ చారిటీ వెల్ఫేర్ ఫౌండేషన్, న్యూఢిల్లీ వారు ఆయనను గౌరవ డాక్టరేట్ పురస్కారంతో సత్కరించడం నిజంగా గర్వించదగిన విషయం. ఈ సందర్భంగా ఆంజనేయులు (ఆర్మీ) కి హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తూ, ఆయన మరెన్నో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తున్నామని పలువురితో పాటు విద్యార్థుల తల్లితండ్రులు,ప్రజలు కోరారు.

# విజయవంతంగా ముగిసిన ఉచిత వైద్య సేవలు

## సర్పంచ్ మట్ట యాదమ్మ వెంకటయ్య గౌడ్



**కల్వకుర్తి (సింగిడి):** నిరుపేద ప్రజల కోసమే ఉచిత వైద్య శిబిరాలు నిర్వహిస్తున్న మని యెన్నమ్స్ చైర్మన్ డాక్టర్ హరికాంత్ రెడ్డి అన్నారు. వెల్దండ మండల కేంద్రంలోని పాత బ్యాంక్ దగ్గర యెన్నమ్స్ హాస్పిటల్ సహకారంతో ఏర్పాటు చేసిన మెగా ఉచిత వైద్య శిబిరాన్ని యెన్నమ్స్ చైర్మన్ డాక్టర్ హరికాంత్ రెడ్డి స్థానిక సర్పంచ్ మట్ట యాదమ్మ వెంకటయ్య గౌడ్ ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, మారుతున్న జీవనశైలి వల్ల వస్తున్న అనారోగ్య సమస్య ల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేయడం వల్ల నిరుపేదలకు ఆర్థిక భారం తగ్గుతుందని పేర్కొన్నారు. ఈ శిబిరంలో దాదాపు 550 మందికి షుగర్, బీపీ, ఈసీజీ, 2డీ ఎకో మరియు థైరాయిడ్ పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులను శాలువా, పూల బొకేలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ,సర్పంచ్ మట్ట యాదమ్మ వెంకటయ్య గౌడ్,మాజీ సర్పంచ్ జిల్ల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు యెన్నం భూపతి రెడ్డి, హాస్పిటల్ డైరెక్టర్ యెన్నం అంజన్ రెడ్డి, ఎముకల డాక్టర్ వెంకటేష్, జనరల్ సర్జన్ డాక్టర్ శ్రీనివాసులు,జనరల్ మెడిసిన్ దినేష్ కుమార్, స్త్రీల ప్రతేక వైద్యురాలు శ్రీవాస్తవి, డీఎంఓ అభిషేక్, జనరల్ మేనేజర్ కె రవి కుమార్, ఉప సర్పంచ్ ఎర్ర శ్రీనివాస్,వార్డు మెంబర్స్, నాయకులు పాలాది మల్లీశ్వరి రంగనాథం, గుద్దటి కిష్టల్, మారేపల్లి శ్రీనివాస్, మసిగుండ్ల వెంకటేష్, మట్ట భరత్ గౌడ్, జంగిలి ఆనంద్ రాజ్, గోరటి భరత్, సమీర్, శేఖర్ హాస్పిటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గ్రామసభలను విజయవంతంగా నిర్వహించాలి

## కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్



**నాగర్ కర్నూల్(సింగిడి):** రాష్ట్రంలో ఎల్‌నినో ప్రభావం కారణంగా నాగర్ కర్నూల్ జిల్లాలోనూ వర్షపాతం తగ్గిన నేపథ్యంలో గ్రామీణ ప్రజలు, రైతులను అప్రమత్తం చేయడంతో పాటు ముందస్తు చర్యలపై విస్తృత అవగాహన కల్పించేందుకు జూలై 30న జిల్లాలోని అన్ని గ్రామ పంచాయతీల్లో గ్రామసభలను విజయవం తంగా నిర్వహించాలని కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్ ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా స్థాయి అధికారులకు, మండల స్థాయి అధికారులకు, సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులకు ఈ మేరకు జిల్లా కలెక్టర్ స్పష్టమైన సూచనలు జారీ చేశారు. ఎల్‌నినో ప్రభా వంతో జిల్లాలో సాధారణం కంటే తక్కువ వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉందని, ఇప్పటికే చెరువులు, రిజర్వాయర్లు, భూగర్భ జలాల నీటిమట్టాలు తగ్గుముఖం పట్టే పరిస్థితులు నెలకొనే అవకాశమున్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ సూచించారు. వర్షాభావ పరిస్థితులు ఏర్పడితే వ్యవసాయం, పశుసంవర్ధక రంగం, గ్రామీణ ప్రజల జీవనోపాధిపై తీవ్ర ప్రభావం పడే అవకాశం ఉన్నందున ముందస్తు ప్రణాళికలు రూపొందించి వాటిని సమర్థవంతంగా అమలు చేయడం అత్యంత అవసరమని తెలిపారు.

ఈ నేపథ్యంలో నిర్వహించే గ్రామసభల్లో రైతులు, గ్రామస్థులకు ఎల్‌నినో ప్రభావం, దాని వల్ల ఏర్పడే పరిస్థితులు, తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ప్రభుత్వం చేపడుతున్న చర్యలపై పూర్తి స్థాయిలో అవగాహన కల్పించాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. గ్రామసభల్లో ముఖ్యంగా వ్యవసాయ పంటలకు సంబంధించి ప్రత్యామ్నాయ కార్యాచరణ ప్రణాళిక (కాంటింజెన్సీ ప్లాన్), తాగునీటి నిర్వహణ, నీటి సంరక్షణ చర్యలు, వ్యక్తిగత ఇంకుడు గుంతల నిర్మాణం, సామూహిక ఇంకుడు గుంతల ఏర్పాటు, వ్యవసాయ క్షేత్రాల్లో ఫార్మ్ పాండ్ల నిర్మాణం, పర్కొలేషన్ ట్యాంకుల ఏర్పాటు, బోర్‌వెల్ రీచార్జ్ నిర్మాణాలు, వర్షపు నీటి సంరక్షణకు చేపట్టాల్సిన చర్యలు తదితర అంశాలపై సమగ్రంగా చర్చించి ప్రజల్లో అవగాహన పెంపొందించాలని సూచించారు. జిల్లాలోని ప్రతి గ్రామ పంచాయతీలో జూలై 30న గ్రామసభలను తప్పనిసరిగా నిర్వహించి, రైతులు, మహిళా సంఘాలు, యువత, ప్రజాప్రతిని ధులు, గ్రామస్థులు అధిక సంఖ్యలో పాల్గొనేలా చర్యలు తీసుకోవాలని సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులను ఆదేశించారు. అలాగే మండల పంచాయతీ అధికారులు (ఎంపీవోలు), మండల పరిషత్ అభివృద్ధి అధికారులు (ఎంపీడీవోలు), డివిజనల్ పంచాయతీ అధికారులు, మండలాల ప్రత్యేక అధికారులు గ్రామసభల నిర్వహణ ను ప్రత్యక్షంగా పర్యవేక్షించి, ఎక్కడా నిర్లక్ష్యం చోటుచేసుకోకుండా చూడాలని కలెక్టర్ స్పష్టం చేశారు. గ్రామసభలు విజయవంతంగా నిర్వహించిన అనంతరం సంబంధిత వివరాలతో కూడిన సమగ్ర నివేదికలను జిల్లా పంచాయతీ కార్యాలయానికి వెంటనే పంపించాలని జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్ సంబంధిత అధికారులను ఆదేశించారు.

# మన్ కీ బాత్ వీక్షించిన అర్బన్ ఎమ్మెల్యే


**నిజామాబాద్ ప్రతినిధి, (సింగిడి):** ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 136వ "మన్ కీ బాత్" కార్యక్రమాన్ని అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ గుప్తా ఆదివారం పార్టీ జిల్లా కార్యాలయంలో వీక్షించారు. కార్గిల్ విజయ్ దివస్ సందర్భంగా అమరవీరులకు నివాళులర్పించి, భారత సైనికుల ధైర్యసాహసాలను ప్రధానమంత్రి కొనియాడారు. "ఆత్మనిర్బర్ భారత్" రక్షణ రంగం, గురించి మాట్లాడుతూ స్వదేశీ యుద్ధనౌక ఐఎన్ఎస్ మహేంద్రగిరి, డిఆర్డిఓ అభివృద్ధి చేస్తున్న రక్షణ సాంకేతికతలను ప్రశంసించారు. ముఖ్యంగా "క్యాచ్ ద రైన్" ఉద్యమం విజయవంతమైందని పేర్కొంటూ ప్రతి పౌరుడు వర్షపు నీటిని సంరక్షించాలని పిలుపునిచ్చారు. అలాగే యువత విజయాల గురించి మాట్లాడుతూ.. జపాన్ ఓపెన్ బ్యాడ్మింటన్ గెలిచిన తెలుగు తేజం పి.వి సింధును అభినందించారు అలాగే యువ శాస్త్రవేత్తలు, ఆవిష్కర్తలను ప్రశంసించారు. మణిపూర్ కు చెందిన ఖగోళ శాస్త్రవేత్త డాక్టర్ రోనాల్డ్ లైషరామ్ అంతర్జాతీయ స్థాయిలో సాధించిన పరిశోధన విజయాన్ని ప్రస్తావించి అభినందించారు. స్థానిక కళలు సంస్కృతి పరిరక్షణ పై దృష్టి సారిస్తూ కాశ్మీర్ కు చెందిన సంప్రదాయ " వాగూవ్" చాపల కలను, త్రిపురకు చెందిన చెంగ్ ప్రేంగ్ వాద్యాన్ని పెంచిన వారిని ప్రశంసిచారు. అలాగే పర్యావరణం విడుదల నిర్వహణ మహిళల సాధికారతకు సంబంధించిన పలు స్థానిక కార్యక్రమాలను ఉదాహరణలుగా ప్రస్తావించి దేశవ్యాప్తంగా జరుగుతున్న స్ఫూర్తిదాయక ప్రయత్నాలను కొనియాడారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ మాట్లాడుతూ..



ప్రధాని నరేంద్ర మోదీ 'మన్ కీ బాత్' రాజకీయ కార్యక్రమం కాదని, దేశంలో స్ఫూర్తిదాయకమైన వ్యక్తులు, జాతీయ విలువలు, ప్రజల భాగస్వామ్యంతో అభివృద్ధి అనే అంశాలను ప్రజలకు చేరవేసే వేదిక అన్నారు. కార్గిల్ వీరుల త్యాగం నుంచి నీటి సంరక్షణ వరకు, స్వదేశీ రక్షణ సామర్థ్యం నుంచి యువత విజయాల వరకు ప్రతి అంశం దేశాన్ని మరింత బలోపేతం చేసే దిశలో ప్రజలను ప్రేరేపించే సందేశాన్ని ఇచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు దినేష్ కులాచారి, ప్రధాన కార్యదర్శి, 19వ డివిజన్ కార్పొరేటర్ నాగోల్ల లక్ష్మీనారాయణ, మహిళా మోర్చ అధ్యక్షురాలు వనిత, యువ మోర్చా అధ్యక్షులు వంశీ, మైనార్టీ మోర్చా జస్పాల్ సింగ్, కార్పొరేటర్లు బెల్లాల్ శశాంక్, మఠం పవన్, జ్యోతి మురళి, ఇప్పకాయల సుమిత్ర కిషోర్, మమత శివ, యువ మోర్చా రాష్ట్ర నాయకులు విజయ్, పవన్ ముందడ తదితరులు పాల్గొన్నారు.

# విజన్ ఇండియా సదస్సును పాలమూరులోనే నిర్వహించాలి

## టీపీసీసీ అధికార ప్రతినిధి గాల్ రెడ్డి హర్షవర్ధన్ రెడ్డి డిమాండ్



**మహబూబ్ నగర్ బ్యూరో, (సింగిడి):** రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి సొంత జిల్లా అయిన పాలమూర్ జిల్లాలోనే ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహించే విజన్ ఇండియా సదస్సును నిర్వహించాలని టిపిసిసి అధికార ప్రతినిధి గాలి రెడ్డి హర్షవర్ధన్ రెడ్డి బహిరంగ ప్రకటనను ఆదివారం విడుదల చేశారు. దేశంలోని చాలా రాష్ట్రాలు ఈ సదస్సును నిర్వహించేందుకు పోటీపడ్డ పాలమూరు జిల్లాకు ఈ అవకాశం దక్కడం గర్వకారణమని ఆయన అన్నారు. ఇలాంటి అవకాశం రావడం పాలమూరు జిల్లా ప్రజల అదృష్టమని ఇలాంటి సదస్సును సౌకర్యాలు లేమి కారణంతో హైదరాబాద్ కు తరలించడం తగదన్నారు. పాలమూర్ జిల్లాలో ఉన్న పాలమూర్ యూనివర్సిటీకి చాలా కాలానికి ఒక సదస్సు నిర్వహించే అవకాశం వచ్చిందనీ, ఈ సదస్సును యూనివర్సిటీ ప్రాంగణంలో జరిపితే మన పాలమూర్ ప్రాశస్తం, పాలమూర్ సంస్కృతి దేశవ్యాప్తంగా విస్తరిస్తుందనీ సూచించారు. ఈ సదస్సు నిర్వహణకు పీఎం ఉష పథకంక్రింద ఇప్పటికే 100 కోట్లు మంజూరి అయ్యాయని, అదేవిధంగా విజన్ ఇండియా 2047 కింద సదస్సు నిర్వహణకు మరో 25 కోట్లు మంజూరి అయ్యాయనీ సూచించారు. దక్షిణ భారతదేశంలో అనేక యూనివర్సిటీలు పోటీ పడ్డ కూడా అదృష్టం కొద్దీ ఆ అవకాశం మన పాలమూర్ యూనివర్సిటీకి వచ్చిందనీ హర్షం వ్యక్తం చేశారు. దేశవ్యాప్తంగా 600 మంది ప్రతినిధులు హాజరవుతారనీ పీఎం ఉష పథకానికి పలు యూనివర్సిటీల వీసీలు, ప్రముఖ విద్యావేత్తలు, శాస్త్రవేత్తలు, పరిశోధకులు, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల అధికారులు, ప్రజాప్రతినిధులు హాజరు అవుతారనీ తెలిపారు. ఈ సదస్సులో ఉన్నత విద్య, పరిశోధన, పారిశ్రామిక భాగస్వామ్యం, పర్యావరణ అభివృద్ధి, నైపుణ్యం పై చర్చ, జాతీయ పురోగతి వంటి ఎన్నో అంశములపై వక్తల ప్రసంగాలు అంశాలుగా ఉంటాయనీ ఇది విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. కాగా ఇంత ఉపయోగకరంగా ఉండే అంశాలు ఉన్న సదస్సును పాలమూర్ పట్టణంలోని యూనివర్సిటీలోనే నిర్వహించాలనీ కానీ అధికారులు స్వార్థంతో ఎక్కడో ఉన్న కాన్వా శాంతివనం అనే ప్రైవేటు ఈవెంట్స్ జరిగే దగ్గర నిర్వహించాలనుకుంటున్నారనీ ఆందోళన వ్యక్తం చేశారు. దీనివల్ల యూనివర్సిటీలో చదివే, అనుబంధ యూనివర్సిటీలలో చదివే వేలాదిమంది విద్యార్థులు నష్టపోతారని, అసలు సదస్సు ఫలాలు విద్యార్థులకు దక్కే ప్రసక్తి లేదని ప్రశ్నించారు. పాలమూర్ ప్రాశస్తిని, యూనివర్సిటీ కీర్తిని ఒక ప్రైవేటు స్థలంలో నిర్వహించి కనుమరుగు చేస్తున్నారనీ ఆవేదన వ్యక్తం చేశారు. పాలమూర్ పట్టణంలో వసతుల కోసం అనేక హాస్టల్స్, ప్రైవేట్ కాలేజెస్, గెస్ట్ హౌస్, ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లు ఉన్నాయనీ సూచించారు. ముఖ్యమంత్రి పాలమూరు జిల్లాకు చెందిన వ్యక్తి, అలాగే, 14 మంది ఎమ్మెల్యేలు, ఇద్దరు మంత్రులు ఉన్నా కూడా మన యూనివర్సిటీలో సదస్సు నిర్వహించలేక పోతున్నామని వేలాదిమంది విద్యార్థులు మనోవేదనను పార్టీలో ఉన్న బాధ్యుడిగా మీ దృష్టికి తీసుకువస్తూ మన పాలమూర్ యూనివర్సిటీలోనే సదస్సు నిర్వహించాలని బాలుడు హర్షవర్ధన్ రెడ్డి పిలుపునిచ్చారు.

# మానస మృతి పట్ల పువ్వాడ అజయ్‌కుమార్ సంతాపం



**ఖమ్మం, (సింగిడి):** ఖమ్మం నగరంలోని జయనగర్ కాలనీకి చెందిన 56వ బూత్ డీఎల్ఓ శ్రీమతి స్వరూప రాణి , ఖాసిం ని మాజీ మంత్రి అజయ్ కుమార్ పరామర్శిం చారు. ఇటీవల అకాల మరణం చెందిన వారి కుమార్తె, విద్యార్థిని యమల మానస మృతి పట్ల ఆయన తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తూ యమల మానస చిత్రపటానికి ఘనంగా నివాళులర్పిం చారు. ఈ సందర్భంగా స్వరూప రాణి, ఖాసిం దంపతులను ఓదార్చిన పువ్వాడ అజయ్ కుమార్ గారు, మానస ఆత్మకు శాంతి చేకూరాలని, ఈ తీరని విషాదాన్ని భరించే మనోధైర్యాన్ని ఆ కుటుంబ సభ్యులకు భగవంతుడు ప్రసాదించాలని ఆకాంక్షించారు. అదేవిధంగా మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ గారి ఆదేశాలతో బాధిత కుటుంబానికి తన వంతు సహాయంగా కొనగంచి వరప్రసాద్ గారి చేతుల మీదుగా డివిజన్ నాయకులు ?20,000 (ఇరవై వేల రూపాయలు) ఆర్థిక సహాయాన్ని అందజేసి, ఈ క్లిష్ట సమయంలో తాము కుటుంబానికి అండగా ఉంటామని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆర్ జె సి కృష్ణ, మాజీ సుడా చైర్మన్ బచ్చు విజయ్ కుమార్, మాజీ నగర అధ్యక్షుడు పగడాల నాగరాజు పార్టీ నాయకులు కొనకంచి వరప్రసాద్, కాత్రాల శ్రీరాములు, సద్దాం షేక్, ఆకుల వెంకటేశ్వర్లు, డివిజన్ నాయకులు కాత్రాల దినేష్పురం వెంకన్న, పొన్నం సుబ్బారావు, ప్రసాద్, రాజుల రామారావు, వేముల నర్సయ్య, పురం రమేష్ తదితరులు పాల్గొని మానస మృతికి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

# గులాబీ జెండా గద్దె ప్రారంభోత్సవం

## పాల్గొన్న మాజీ మంత్రి పువ్వాడ



**ఖమ్మం, (సింగిడి):** ఖమ్మం నియోజకవర్గం 8వ డివిజన్ లో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గులాబీ జెండా గద్దెను మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ గారు ప్రారంభించారు. అనంతరం బీఆర్ఎస్ పార్టీ జెండాను ఆవిష్కరించి పార్టీ శ్రేణుల్లో నూతన ఉత్సాహాన్ని నింపారు. అనంతరం భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి. ఆర్. అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సామాజిక న్యాయం, సమానత్వం కోసం డాక్టర్ అంబేద్కర్ చూపిన మార్గం చిరస్మరణీయమని పేర్కొన్నారు.

# నవోదయ విద్యాలయ ప్రవేశ పరీక్ష దరఖాస్తుల ఆహ్వానం

**బోధన్ ప్రతినిధి, (సింగిడి):** జవహర్ నవోదయ విద్యాలయంలో ప్రవేశ పరీక్షకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామనిబోధన్,సాలూర మండలాల ఎంఈఓలు నాగయ్య, రాజీమంజుష సంయుక్త ప్రకటనలో తెలిపారు. ప్రస్తుతం 5వ తరగతి చదువుతున్న విద్యార్థులు 2027--28 విద్యా సంవత్సరానికి నిర్వహించనున్న జవహర్ నవోదయ విద్యాలయ ప్రవేశ పరీక్ష కు ఆన్‌లైన్ లో దరఖాస్తులు చేసుకోవాలని పేర్కొన్నారు. ఈనెల 31వ తేదీలోపు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ప్రభుత్వ, స్థానిక సంస్థలు, ఎయిడెడ్ మరియు గుర్తింపు పొందిన పాఠశాలల్లో ప్రస్తుతం 5వ తరగతి చదువుతున్న అర్హులైన విద్యార్థులందరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. దరఖాస్తు నమోదు ప్రక్రియలో ఏవైనా సందేహాలు ఉంటే సంబంధిత పాఠశాల ప్రధానోపాధ్యాయులు, మండల విద్యాశాఖ కార్యాలయంలో సంప్రదించాలని వారు సూచించారు.

# జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ ఫస్ట్ క్లాస్ కోర్టు ప్రారంభం

## గ్రామీణ ప్రాంతల ప్రజలకు మరింత సేవలు అందుబాటులో...

**ఆర్మూర్ (సింగిడి):** నిజామాబాద్ జిల్లా బాల్కొండ నియోజకవర్గం భీంగల్ మండలంలో నూతనంగా ఏర్పాటు చేసిన జూనియర్ సివిల్ జడ్జి – కం – జుడిషియల్ మెజిస్ట్రేట్ ఫస్ట్ క్లాస్ కోర్టును ఆదివారం రోజున జ్యోతిని వెలిగించి, పూజ కార్యక్రమాలు నిర్వహించి తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి, నిజామాబాద్ జిల్లా అడ్మినిస్ట్రేటివ్ జడ్జి జస్టిస్ తంగిరాల మాధవి దేవి ముఖ్య అతిథిగా విచ్చేసి న్యాయమూర్తి చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి మాట్లాడుతూ, మారుమూల ప్రాంతంలో న్యాయ సేవలు అందుబాటులోకి రావడం, డబ్బుతోపాటు సమయం ఆదా అవుతుందని, త్వరితగతిన సేవలు లభించనున్నాయని తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి పేర్కొన్నారు. న్యాయమూర్తి మాధవి దేవి మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంత ప్రజలకు, వాణిజ్య వ్యాపారస్తులకు, వేగవంతమైన సులువైన న్యాయ సేవలు అందించేందుకు స్థానికంగా కోర్టుల ఏర్పాటు ఎంతో దోదపడుతుందన్నారు. భీంగల్ ప్రాంత పరిసరాల ప్రజలకు ఇకపై కోర్టు పనుల నిమిత్తం దూర ప్రాంతాలకు వెళ్ళవలసిన అవసరం లేదన్నారు. దీంతో సమయం వృధా కాదని, ఆర్థిక భారం సైతం తగ్గుతుందని తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి తెలియజేశారు. ముందుగా భీంగల్ కు కొంత దూరంలో గల శ్రీ నింబాచాల లక్ష్మీ నరసింహ స్వామి వారి దైవ దర్శనానికి న్యాయమూర్తులు, న్యాయవాదులు స్వామివారి,తలంబ్రాలు పట్టు వస్త్రాలు, పలు ఇతరత్రా పూజ సామాగ్రి తలపై పెట్టుకుని పాదయాత్రగా తరలివెళ్లి స్వామివారికి ప్రత్యేక పూజలు జరిపి దైవదర్శనం చేసుకున్నారు. శ్రీ స్వామి వారు వేద పండితులచే ప్రత్యేక పూజలు జరిపి, తీర్థప్రసాదాలను అందజేశారు. అనంతరం తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి శుభ పర్వ దినోత్సవాన్ని పురస్కరించుకొని కేసులు పరిష్కరించినట్లు సమాచారం. ఈ కార్యక్రమంలో తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ లక్ష్మీనారాయణ అలిశెట్టి, జస్టిస్ గాడి



ప్రవీణ్ కుమార్, నిజామాబాద్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి జీ.వీ.ఎన్ భరత లక్ష్మి, ఆర్మూర్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు ప్రవీణ్ చందర్, న్యాయవాదులు చైతన్యం, సూర సురేష్, జగన్, ఏలేటి గంగాధర్, భూపతి రెడ్డి, ఆ వరి రమేష్, వివిధ పార్టీల ప్రజాప్రతినిధులు, నాయకులు, గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులు, నాయకులు, తదితరులు, పాల్గొన్నారు.

# బోనాల మహోత్సవాల్లో మేయర్

**మున్నూరు కాపు, పద్మశాలి సంఘాల ఆధ్వర్యంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని ప్రార్థన**



**కరీంనగర్, (సింగిడి):** కరీంనగర్ నగరంలోని చింతకుంట, రాంనగర్, కిసాన్‌నగర్, హనుమాన్‌నగర్ ప్రాంతాల్లో మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో, మార్కండేయనగర్‌లో పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన పోచమ్మ, పెద్దమ్మతల్లి బోనాల మహోత్సవాల్లో నగర మేయర్ కోలగాని శ్రీనివాస్ పాల్గొన్నారు. ఆషాఢ మాసాన్ని పురస్కరించుకుని అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించిన మేయర్, రాష్ట్రంలో సమృద్ధిగా వర్షాలు కురిసి రైతాంగం సుభిక్షంగా ఉండాలని, ప్రజలందరూ ఆయురారోగ్యాలు, సుఖశాంతులతో జీవించాలని ప్రార్థించారు. అనంతరం భక్తులతో కలిసి బోనాల ఊరేగింపులో పాల్గొని అమ్మవారికి బోనం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ, బోనాల పండుగ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచి ప్రజల్లో ఐక్యత, భక్తిభావాన్ని పెంపొందిస్తుందని అన్నారు. అమ్మవారి ఆశీస్సులతో కరీంనగర్ నగరం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని, ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు గాజరామ శివరాం, తెల్ల లక్ష్మీ రమేష్, బండ రమణారెడ్డి, ఎన్నం లక్ష్మీ ప్రకాష్, గడ్డి ప్రదీప్, భారీ అపర్ణ జితేందర్, మున్నూరు కాపు సంఘం, పద్మశాలి సంఘం ప్రతినిధులు, భక్తులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# ఎలగందులను దత్తత తీసుకుని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతా

**రూ.25 లక్షల సీసీ రోడ్డు పనులకు శ్రీకారం.. బ్రిడ్జి, ఇందిరమ్మ ఇళ్లు, ఇంటి పట్టాల సమస్యల పరిష్కారానికి హామీ**

**కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్‌చార్జి వెలిచాల రాజేందర్‌రావు**

**కరీంనగర్, (సింగిడి):** ఎలగందుల గ్రామాన్ని దత్తత తీసుకుని అన్ని రంగాల్లో ఆదర్శవంతమైన, ఎప్పటికీ పచ్చదనంతో కళకళలాడే గ్రామంగా తీర్చిదిద్దడమే తన లక్ష్యమని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్‌చార్జి వెలిచాల రాజేందర్‌రావు తెలిపారు. గ్రామ అభివృద్ధికి అవసరమైన నిధులను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, సంబంధిత మంత్రులతో మాట్లాడి మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చారు. ఆదివారం కొత్తపల్లి మండలం ఎలగందుల గ్రామంలో టీయూఎఫ్ఐడీసీ/ బీవీజీ రామ్‌జీ నిధుల ద్వారా రూ. 25 లక్షలతో చేపట్టనున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులను గ్రామ సర్పంచ్, ఉపసర్పంచ్, వార్డు సభ్యులు, కాంగ్రెస్ నాయకులతో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా రాజేందర్‌రావు మాట్లాడుతూ, ఎన్నో ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న ఎలగందుల బ్రిడ్జి నిర్మాణాన్ని యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. ఈ విషయమై రహదారులు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, జిల్లా ఇన్‌చార్జి మంత్రి



తుమ్మల నాగేశ్వరరావుతో ఇప్పటికే చర్చించినట్లు చెప్పారు. గ్రామ చెరువు సమస్యకు శాశ్వత పరిష్కారం చూపేందుకు చెరువులో పేరుకుపోయిన గ్రానైట్ ధూళి, మట్టిని తొలగించే చర్యలు తీసుకుంటామని తెలిపారు. ముదిరాజ్ సోదరుల ఉపాధి అవకాశాల కల్పన కోసం సాగునీటి శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి, జిల్లా కలెక్టర్, మత్స్యశాఖ అధికారులతో చర్చించినట్లు వెల్లడించారు. ఎలగందుల ముంపు గ్రామం కావడంతో ఇందిరమ్మ ఇళ్ల మంజూరులో జరిగిన అన్యాయాన్ని సరిదిద్దేం దుకు, అర్హులైన పేదలకు ఇంటి పట్టాలు, ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయించేలా జిల్లా కలెక్టర్‌తో మాట్లాడతానని హామీ ఇచ్చారు. గ్రామానికి మరిన్ని నిధులు తీసుకొచ్చి అన్ని మౌలిక సదుపాయాలు కల్పించడంతో పాటు ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని అన్నారు. గ్రామ సర్పంచ్ నిమ్మల అంజన్న మాట్లాడుతూ, గ్రామంలోని అర్హులైన పేదలకు ఇంటి పట్టాలు, ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయించేందుకు ప్రత్యేక చొరవ చూపాలని రాజేందర్‌రావును కోరారు. అలాగే రూ. 25 లక్షల సీసీ రోడ్డు నిర్మాణానికి నిధులు సమకూర్చినందుకు ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ ఆకుల నరసన్న, ఉపసర్పంచ్ గసికంటి కుమార్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పంజాల స్వామి, ఏఎంసీ డైరెక్టర్లు, వార్డు సభ్యులు, కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పలు కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి



**జమ్మికుంట, (సింగిడి):** ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన పలు కుటుంబాలను పరామర్శించిన హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి. కరీంనగర్ జిల్లా కేడీసీసీ బ్యాంకు వైస్ చైర్మన్ పింగళి రమేష్. వీణవంక మండలంలోని ఎల్బాక గ్రామంలో పోలు శ్రీని వాస్ తండ్రి వెంకటరాజం ప్రథమ వర్ధంతి కార్యక్రమంలో పాల్గొని ఘన నివాళులు అర్పించిన కేడీసీసీ బ్యాంకు వైస్ చైర్మన్ పింగళి రమేష్. ఈ కార్యక్రమంలో వంతడుపుల మాజీ సర్పంచ్ కంది దిలీప్ రెడ్డి బీఆర్ఎస్ విద్యార్థి నాయకులు జెకె జోడు కుమారస్వామి శ్రీకాంత్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు. జమ్మికుంట పట్టణంలోని ప్రముఖ వైద్యులు డాక్టర్ సుధాకర్ రావు మాతృమూర్తి ఇటీవల మృతిచెందగా వారి చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించిన ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ తక్కల్లపల్లి రాజేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



# అవోపా ఆధ్వర్యంలో విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు

**కష్టంతో కాకుండా ఇష్టంతో చదవాలి : అవార్డుల ప్రధానోత్సవంలో మున్సిపల్ చైర్మన్ ప్రశాంత్ కుమార్**

**ప్రతిభ గల విద్యార్థులకు అవార్డులు ప్రదానం**



**జమ్మికుంట, (సింగిడి):** ప్రతి విద్యార్థి కష్టంతో కాకుండా ఇష్టపడి చదవాలని అప్పుడే వారు అనుకున్న గమ్యానికి చేరుకుంటారని జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ ప్రశాంత్ కుమార్ అన్నారు. ఆదివారం జమ్మికుంట పట్టణంలోని స్థానిక వర్తక సంఘ భవనంలో ఆవోప ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ప్రతిభ పురస్కారాల కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర అధ్యక్షులు మల్లిపెద్ది శంకర్ కరీంనగర్ జిల్లా అధ్యక్షులు కొమురవెల్లి వెంకటేశం రాష్ట్ర ఉపాధ్యక్షులు వీర



బోయిన రమేష్ అతిథులుగా పాల్గొనగా జమ్మికుంట అధ్యక్షులు ఆకినపల్లి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా 10వ తరగతి, ఇంటర్, డిగ్రీ ఇతర పోటీ పరీక్షల్లో అత్యధిక మార్కులు సాధించిన ఆర్యవైశ్య విద్యార్థులను అవోపా సంఘం గుర్తించి మెమెంటోలు, ప్రశంసా పత్రాలతో సత్కరించింది. అనంతరం అతిథులు మాట్లాడుతూ, చదువులో ప్రతిభను చాటిన విద్యార్థులను గుర్తించి ఆవోప ఆధ్వర్యంలో వారిని సత్కరించి సన్మానించడం వల్ల వారిలో మరింత పట్టుదల పెరుగుతుందని భవిష్యత్తులో తద్వారా చదువుపై ఆసక్తి పెరిగి ఇలాంటి అవార్డులు తీసుకోవాలని ఆలోచన వారికి వస్తుందని పేర్కొన్నారు. ఆవోప ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం ఈ అవార్డులు అందించడం జరుగుతుందని ఇది కేవలం ఆర్యవైశ్య కుల బంధువుల విద్యార్థులను ప్రోత్సహించడానికి ఒక వేదిక అని అన్నారు. సుమారు 80 మంది విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలను అందించడం అభినందించదగ్గ విషయమని ఇలాంటి కార్యక్రమానికి తమ సహాయ సహకారాలు అందించిన జమ్మికుంట ఆవోప సభ్యుల ను వారు అభినందించారు. అనంతరం జమ్మికుంట ఆవోప అధ్యక్షులు ఆకిన్నపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రతి ఏటా ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించి విద్యార్థులకు అండగా ఉంటామని హామీ ఇచ్చారు. విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థాయిలో ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమానికి సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఆవోప అధ్యక్షులు మల్లిపెద్ది శంకర్, కరీంనగర్ జిల్లా అధ్యక్షులు కొమురవెల్లి వెంకటేశం, రాష్ట్ర ఉపాధ్యక్షులు వీరబోయిన రమేష్, సామానారాయణ, పివి రామకృష్ణ, జిల్లా బాధ్యులు ఐత సుధాకర్, మున్సిపల్ చైర్మన్ ప్రశాంత్ కుమార్, ఆర్యవైశ్య సంఘ అధ్యక్షులు లెంకల్లపల్లి శరత్ కుమార్‌జమ్మికుంట అవోపా అధ్యక్షులు అకినపల్లి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి నగేష్, మంచాల రాంబాబు,జోన్ ట్రెజరర్ బచ్చు రమేష్, సంఘ సభ్యులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## ముగిసిన సీబీఎస్ఈ క్లస్టర్ ఖోఖో పోటీలు

**క్రీడలు విద్యార్థుల వ్యక్తిత్వ వికాసంతో పాటు ఉపాధి అవకాశాలను కూడా మెరుగుపరుస్తాయి :**

**అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి. నరేందర్ రెడ్డి**




**కరీంనగర్, (సింగిడి):** కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఈ–టెక్నో పాఠశాలలో మూడు రోజులుగా నిర్వహించిన సీబీఎస్ఈ క్లస్టర్–7 ఖో–ఖో పోటీలు ఆదివారం ఉత్సాహంగా ముగిశాయి. ముగింపు సందర్భంగా నిర్వహించిన బహుమతి ప్రదానోత్సవంలో అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి. నరేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల జీవిత నిర్మాణంలో క్రీడలు కీలక పాత్ర పోషిస్తాయని, క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం, జట్టు స్ఫూర్తిని పెంపొందిం చడంతో పాటు ఉపాధి అవకాశాలకు కూడా దోహదపడతాయని అన్నారు. క్రీడల ప్రాధాన్యాన్ని గుర్తించి అల్ఫోర్స్ విద్యాసంస్థల్లో విద్యార్థులకు ప్రత్యేక శిక్షణతో పాటు వివిధ స్థాయిల పోటీల్లో పాల్గొనే అవకాశాలు కల్పిస్తున్నామని తెలిపారు. మూడు రోజుల పాటు జరిగిన పోటీల్లో క్రీడాకారులు అత్యుత్తమ క్రీడాస్ఫూర్తిని ప్రదర్శించి టోర్నమెంట్ విజయవంతం కావడానికి సహకరించారని పేర్కొన్నారు. పాల్గొన్న అన్ని జట్లకు అవసరమైన సౌకర్యాలు కల్పించినట్లు తెలిపారు. పోటీల విజయవంతానికి కృషి చేసిన రెఫరీలు, నిర్వహణ కమిటీ సభ్యులు, శిక్షకులు, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, నిర్వాహకులు, విద్యార్థులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

విజేతల వివరాలు.. అండర్–14
ప్రథమ స్థానం : ఏకశిలా హై స్కూల్, వర్ధన్నపేట
ద్వితీయ స్థానం : ఢిల్లీ పబ్లిక్ స్కూల్, నాచారం
తృతీయ స్థానం : ఎస్సార్ విద్యానికేతన్, గద్వాల్
నాలుగో స్థానం : అక్షర వాగ్దేవి అంతర్జాతీయ పాఠశాల, సికింద్రాబాద్ అండర్–17
ప్రథమ స్థానం: మాంటిస్సోరి ఎలైట్ ఇంగ్లీష్ మీడియం పాఠశాల, రాపాడు (అనంతపురం)
ద్వితీయ స్థానం : సూర్య అకాడమీ, బాచుపల్లి
తృతీయ స్థానం : బీవీ భువన్ రెసిడెన్సీ, తాడేపల్లిగూడెం
నాలుగో స్థానం: పల్లవి పాఠశాల, బండ్లగూడ (కీసర) అండర్–19
ప్రథమ స్థానం : శ్రీ ప్రకాష్ విద్యానికేతన్, ఆంధ్రప్రదేశ్
ద్వితీయ స్థానం : పల్లవి మోడల్ పాఠశాల, అల్వాల్
తృతీయ స్థానం : అక్షర విద్యాలయ, నెల్లూరు
నాలుగో స్థానం : హైదరాబాద్ పబ్లిక్ స్కూల్, హనుమకొండ

ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఖో–ఖో సంఘం రెఫరీల బోర్డు కన్వీనర్ వి. సూర్యప్రకాశ్, సీబీఎస్ఈ పరిశీలకుడు ఎం. భరత్ కుమార్, భారత మహిళా ఖో–ఖో జట్టు శిక్షకురాలు కే. నరేష్‌తో పాటు వివిధ జట్ల శిక్షకులు, నిర్వాహకులు, శారీరక విద్య ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

## కమాన్‌పూర్ బాధితుడికి ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కు అందజేత మంత్రి పొన్నం ప్రభాకర్ సహకారంతో లబ్ధిదారునికి ఆర్థిక సాయం



**కరీంనగర్, (సింగిడి):** రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ సహకారంతో కొత్తపల్లి మండలం కమాన్‌పూర్ గ్రామానికి చెందిన కుంట చైతన్యకు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కును మండల కాంగ్రెస్ అధ్యక్షుడు పంజాల స్వామి గౌడ్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ముఖ్యమంత్రి సహాయనిధి పేదలకు వరం లాంటిదని వైద్యం చేసుకొని పరిస్థితి లో ఉన్నా వారికీ తోడుగా ఉంటుంది అన్నారు. సిఏం సహాయనిది అందరు ఉపయోగించు కోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ పంజాల శ్రీనివాస్ గౌడ్, మండల కార్యదర్శి భూష సంపత్, కిసాన్ సెల్ గ్రామ శాఖ అధ్యక్షుడు భూష సంపత్, కుంట రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## దశదిన కర్మలో పలువురు సర్పంచులు.



**ధర్మారం (సింగిడి)::** మండలంలోని నర్సింహులపల్లి గ్రామ సర్పంచ్ ఆవుల మల్లయ్య మాతృమూర్తి లక్ష్మవ్వ దశదినకర్మలో ఈరోజు పలువురు గ్రామ సర్పంచులు పాల్గొని తోటి సర్పంచ్ కు మనో ధైర్యాన్ని వారి కుటుంబానికి నింపారు. చనిపోయిన లక్ష్మమ్మ కు ముగ్గురు కుమారులు, ఆవుల మల్లయ్య శంకరయ్య ఎల్లయ్య, కాగా ఆవుల మల్లయ్య జరిగిన ఎన్నికల్లో నియమితులయ్యారు. ఈ కార్యక్రమంలో బంజరు పల్లె సర్పంచ్ గంగారెడ్డి, ఎర్ర గుంటపల్లి మాజీ సర్పంచ్ కొత్త నరసింహులు కొండగట్టు మాజీ డైరెక్టర్ జక్కుల దామోదర్ రావు, మాజీ ఎంపీపీ కొడారి హన్మయ్య, వేల్పుల రేవతి నాగరాజు నందాల మల్లేశం చేపూరి లచ్చయ్య యాదవ సంఘం నాయకులు పవన్ కుమా రస్వామి లక్ష్మణ్ తదితరులు పాల్గొని, చిత్రపటానికి నివాళులర్పించారు.

## శాకంబరీ అవతారంలో చౌటపల్లి పెద్దమ్మ

**హుస్నాబాద్ (సింగిడి):** అక్కన్నపేట మండలం చౌటపల్లి గ్రామంలో శ్రీ పెద్దమ్మ తల్లి శాకంబరీ అవతార మహోత్సవం అత్యంత వైభవంగా నిర్వహించారు. కూరగాయలు, పండ్లు, ఆకుకూరలు, పుష్పాలతో సుందరంగా అలంకరించిన అమ్మవారి దివ్య రూపం భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. ఈ సందర్భంగా గ్రామస్తులు పెద్ద సంఖ్యలో ఆలయానికి తరలివచ్చి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు, అర్చనలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. శాకంబరీ దేవి ప్రకృతికి, పంటల సమృద్ధికి, అన్నపూర్ణ తత్వానికి ప్రతీకగా భావించబడుతుందని, అమ్మవారి అనుగ్రహంతో సకాలంలో వర్షాలు కురిసి రైతులకు మంచి పంటలు పండాలని, గ్రామంలో సుఖశాంతులు, ఆయురారోగ్యాలు, ఐశ్వర్యం నెలకొనాలని భక్తులు హృదయపూర్వకంగా ప్రార్థించారు. ఆధ్యాత్మిక వాతావరణంలో జరిగిన ఈ మహోత్సవం గ్రామంలో భక్తిశ్రద్ధలను మరింత పెంపొందించింది. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం కుల పెద్దలు గ్రామస్తులు పాల్గొన్నారు.

# చేవెళ్ల అంబేద్కర్ అభయహస్తం ఎక్కడ..?

**రూ.12 లక్షల హామీ ఏమైంది..? ఖర్గే, రాహుల్, రేవంత్ సమాధానం చెప్పాలి**

**జగిత్యాల ప్రతినిధి.. (సింగిడి)::** చేవెళ్ల ఎస్సీఎస్టీ డిక్లరేషన్‌లో కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన అంబేద్కర్ అభయహస్తం హామీని వెంటనే అమలు చేయాలని, ప్రతి ఎస్సీ––ఎస్టీ కుటుంబానికి రూ. 12 లక్షల ఆర్థిక సాయం అందజేస్తామని ఇచ్చిన ఎన్నికల హామీని నిలబెట్టుకోవాలని మాదిగ హక్కుల పరిరక్షణ సమితి (ఎంహెచ్‌పీఎస్) వ్యవస్థాపక అధ్యక్షుడు మైస ఉపేందర్ మాదిగ డిమాండ్ చేశారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా రెండేళ్లుగా కాలయాపన చేస్తోందని కాంగ్రెస్ ప్రభుత్వంపై ఆయన విమర్శలు గుప్పించారు. ఆదివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. చేవెళ్ల డిక్లరేషన్ సందర్భంగా కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ, ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి దళిత కుటుంబాలకు రూ. 12 లక్షల అంబేద్కర్ అభయహస్తం అందిస్తామని ప్రకటించారని గుర్తు చేశారు. అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ హామీ అమలుపై ప్రభుత్వం పూర్తిగా వెనక్కి తగ్గిందని



ఆరోపించారు.

దళితుల అభివృద్ధికి ప్రత్యేక బడ్జెట్ కేటాయిస్తామని చెప్పిన ప్రభుత్వం ఇప్పటి వరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని, ఎస్సీ––ఎస్టీల సంక్షేమాన్ని నిర్లక్ష్యం చేస్తోందని విమర్శించారు. అంబేద్కర్ అభయహస్తం అమలు అయ్యే వరకు మాదిగ హక్కుల పరిరక్షణ సమితి దళితుల పక్షాన ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తుందని స్పష్టం చేశారు. ఈ సమస్యలపై చర్చించి భవిష్యత్ కార్యాచరణ రూపొందించేందుకు ఆగస్టు 21న హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రజా సంఘాలు, రాజకీయ పార్టీలు, మేధావులు, ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో హాజరై దళితుల హక్కుల కోసం గొంతుకలవాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా జగిత్యాల జిల్లా ఎంహెచ్‌పీఎస్ నూతన జిల్లా అధ్యక్షుడిగా బొమ్మన తిరుపతి మాదిగను ఏకగ్రీవంగా ఎంపిక చేసినట్లు ప్రకటించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం దళిత బంధు పేరిట రూ. 10 లక్షల ఆర్థిక సాయం అందించిందని, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఆ పథకానికి అంబేద్కర్ అభయహస్తం అని పేరు మార్చడం తప్ప అమలు దిశగా ఎలాంటి చర్యలు తీసుకోలేదని విమర్శించారు. ఎన్నికల హామీలను నిలబెట్టుకుని ప్రతి దళిత కుటుంబానికి రూ. 12 లక్షల ఆర్థిక సాయం అందించేలా ప్రత్యేక నిధులు కేటాయించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కోరారు. సమావేశంలో ఎంహెచ్‌పీఎస్ రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడు సుంకె ప్రభాకర్, దొనకొండ శ్రీనివాస్, పిట్ల వెంకన్న, గుజ్జెరి తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి రూ.10 వేల ఆర్థిక సాయం

**అందించిన ఒకటవ వార్డు కౌన్సిలర్ చెన్నబోయిన అనూష విద్యాసాగర్**

**కష్టకాలంలో బాధిత కుటుంబానికి అండగా నిలిచిన కౌన్సిలర్.. సేవాభావాన్ని కొనియాడిన స్థానికులు**

**హుస్నాబాద్, (సింగిడి):** సేవాభావంతో ప్రజలకు అండగా నిలవడం ప్రజాప్రతినిధుల బాధ్యత అని ఒకటవ వార్డు కౌన్సిలర్ చెన్నబో యిన అనూష విద్యాసాగర్ యాదవ్ అన్నారు. హుస్నాబాద్ పట్టణంలోని ఒకటవ వార్డులో ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడిన మంద సదానందాన్ని పరామర్శించి, వారి కుటుంబానికి తన సొంత నిధుల నుంచి రూ. 10 వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. క్లిష్ట పరిస్థి తుల్లో ఉన్న కుటుంబాలకు ధైర్యం చెప్పడంతో పాటు వారికి అవసరమైన సహాయ సహకారాలు అందించడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని ఆమె



పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా సదానందం కుటుంబానికి అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ మున్సిపల్ చైర్పర్సన్ దండి లక్ష్మి, హుస్నాబాద్ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వి.వి. రమణ, మహిళా నాయకురాలు బోనగిరి రజిత, సీనియర్ కాంగ్రెస్ నాయకులు సింగరి, జాతీయ విద్యార్థి సంఘం పట్టణ అధ్యక్షుడు కూన విశ్వతేజ, ఒకటవ వార్డు యువ నాయకులు సావుల వెంకట్, సావుల మధు, కాటుకూరి రమేష్ తదితరులు పాల్గొని బాధిత కుటుంబానికి తమ సంఘీభావాన్ని తెలిపారు. సేవా కార్యక్రమాల ద్వారా ప్రజలకు అండగా నిలుస్తున్న కౌన్సిలర్ చెన్నబోయిన అనూష విద్యాసాగర్ సేవాభావాన్ని స్థానికులు అభినందించారు.

# పీఆర్సీ, డీఏలు వెంటనే అమలు చేయాలి

**అమల్లో జాప్యం కొనసాగితే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమం చేపడతాం: డీటీఎఫ్ జిల్లా అధ్యక్షులు ఆవాల నరహరి**

**కరీంనగర్, (సింగిడి):** కరీంనగర్‌లో ఆదివారం జరిగిన డెమొక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ (డీటీఎఫ్) జిల్లా శాఖ సమావేశంలో పీఆర్సీ, పెం డింగ్ డీఏలు, ఆరోగ్య బీమా, విద్యా విధానాలపై పలువురు నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జిల్లా అధ్యక్షులు ఆవాల నరహరి అధ్య క్షతన నిర్వహించిన ఈ సమావేశానికి రాష్ట్ర ఉపాధ్యక్షులు వి. రాజిరెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వి. రాజిరెడ్డి మాట్లాడుతూ, రాష్ట్రంలో మూడు సంవత్సరాలుగా పీఆర్సీ అమలు కాకపోవడం, ఆరు డీఏలు పెండింగ్‌లో ఉండడం వల్ల ఉద్యోగులు తీవ్రంగా నష్టపోతున్నారని అన్నారు. పీఆర్సీ కమిటీ నివేదికను వెంటనే అమలు చేసి, పెండింగ్ డీఏలను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. మరింత ఆలస్యం జరిగితే రాష్ట్రవ్యాప్తంగా తీవ్ర ఉద్యమం చేపడతామని హెచ్చరించారు. జిల్లా అధ్యక్షులు ఆవాల నరహరి మాట్లాడుతూ, మే నెల నుంచి ఆరోగ్య బీమా ప్రీమియం మినహా యింపులు చేస్తున్నప్పటికీ ప్రభుత్వం ఇప్పటివరకు అమలు విధివిధానాలు ప్రకటించలేదని విమర్శించారు. ఉద్యోగులకు నాణ్యమైన ఉచిత వైద్య సేవలు అందేలా వెంటనే మార్గదర్శకాలు విడుదల చేయాలని కోరారు. జిల్లా ప్రధాన కార్యదర్శి చకినాల రామ్‌మోహన్ మాట్లాడుతూ, ప్రాథమిక పాఠశాలలను ప్రభావితం చేస్తున్న జీవో నెం. 25ను సవరించి




ప్రతి తరగతికి ఒక ఉపాధ్యాయుడు ఉండేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి తూముల తిరుపతి మాట్లాడుతూ, ఉపాధ్యాయ అర్హత పరీక్షలో అన్ని వర్గాలకు ఒకే విధమైన అర్హత మార్కులు నిర్ణయించాలని, అభ్యర్థులు చదివిన సంబంధిత సబ్జెక్టులోనే పరీక్ష నిర్వహించాలని సూచించారు. ఈ సమావేశంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కె. రాజమౌళి, జిల్లా కమిటీ సభ్యులు టి. తిరుపతి, ఎ. శ్రీనివాస్, ఆర్. శంకరయ్య, బి. రమేష్, ఎం. సత్యనారాయణ రెడ్డి, బి. శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## మన్ కీ బాత్ కార్యక్రమాన్ని వీక్షించిన యాదగిరి సునీల్ రావు

**ప్రధాని మోదీ సందేశాలు ప్రజలకు స్ఫూర్తిదాయ కమని వ్యాఖ్య**

**కరీంనగర్, (సింగిడి):** కరీంనగర్ నగరపాలక సంస్థ డిప్యూటీ మేయర్, మాజీ మేయర్, బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి యాదగిరి సునీల్ రావు ఆదివారం తన శిబిర కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రధానమంత్రి



నరేంద్ర మోదీ నిర్వహించిన 136వ 'మన్ కీ బాత్' (మనసులోని మాట) రేడియో ప్రసారాన్ని పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలతో కలిసి వీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, దేశాభివృద్ధిలో ప్రజల భాగస్వామ్యం, వివిధ రంగాల్లో భారత్ సాధిస్తున్న పురోగతిపై ప్రధాని మోదీ చేసిన ప్రసంగం స్ఫూర్తిదాయకంగా, ఆలోచన రేకెత్తించేలా ఉందని పేర్కొన్నారు. ప్రజల భాగస్వామ్యంతో దేశ ప్రగతి మరింత వేగవంతమవుతుందనే సందేశాన్ని ప్రధాని స్పష్టంగా వివరించారని అన్నారు.

**పద్మనాయక వెలమ సంఘం ఆధ్వర్యంలో**

## సునీల్‌రావుకు ఘన సన్మానం

**ప్రజాసేవతో పాటు సామాజిక వర్గ అభివృద్ధికి కృషి చేయాలని సంఘం ఆకాంక్ష**



**కరీంనగర్, (సింగిడి):** కరీంనగర్‌లోని పద్మనాయక కళ్యాణ మండపంలో ఆదివారం నిర్వహించిన పద్మనాయక వెలమ సంఘం సర్వసభ్య సమావేశంలో భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి, కరీంనగర్ నగరపాలక సంస్థ డిప్యూటీ మేయర్, మాజీ మేయర్ యాదగిరి సునీల్‌రావును ఘనంగా సత్కరించారు. డిప్యూటీ మేయర్‌గా ఎన్నికైన సందర్భంగా సంఘం అధ్యక్షుడు హనుమంతరావు ఆధ్వర్యంలో కార్యవర్గ సభ్యులు శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా సంఘం ప్రతినిధులు మాట్లాడుతూ యాదగిరి సునీల్‌రావు ప్రజా సేవలో మరిన్ని ఉన్నత విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. అన్ని వర్గాల ప్రజలకు సేవలందిస్తూనే పద్మనాయక వెలమ సామాజిక వర్గ అభివృద్ధి, సంక్షేమానికి ప్రత్యేక కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర తొలి వెలమ కార్పొరేషన్ చైర్మన్ జువ్వాడి నర్సింగరావు, కరీంనగర్ పాల డెయిరీ చైర్మన్ చల్మెడ రాజేశ్వర్‌రావు, కరీంనగర్ రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు అన్నమనేని సుధాకర్‌రావు, ఇటీవల ఎన్నికైన వెలమ సంఘానికి చెందిన సర్పంచులు, కార్పొరేటర్లు, జిల్లా పద్మనాయక వెలమ సంఘం సభ్యులు, కార్యవర్గ సభ్యులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ప్రభాతనవ సింగిడి తెలుగు దినపత్రిక
సింగిడి
ప్రతి రంగూ ఓ నిజం
Singidi
మంగళవారం 28-7-2026

## డాక్టర్ గా ప్రజలకు సేవలు అందించిన ఎమ్మెల్యే మట్ట రాగమయి

### జక్కంపూడి క్రిష్ణమూర్తి దంపతులకి పూల మాల వేసి నివాళులు హార్పించిన ఎమ్మెల్యే రాగమయి దయనంద్





**తల్లాడ (సింగిడి):** తల్లాడ మండల కేంద్రం లోని బిల్లుపాడు గ్రామం లో జక్కంపూడి క్రిష్ణమూర్తి ప్రేమలత దంపతుల ద్వితీయ వర్ధంతి కార్యక్రమం కి సత్తుపల్లి ఎమ్మెల్యే మట్ట రాగమయి దయనంద్ హాజరై జక్కంపూడి క్రిష్ణ మూర్తి దంపతుల చిత్ర పటలకు పూల మాల వేసి నివాళులు హార్పించారు. అనంతరం జరిగే హెల్త్ క్యాంపు లో డాక్టర్ గా ప్రజలకు హెల్త్ చెకప్ చేస్తూ ప్రజలతో కొద్ది సేపు మాట్లాడారు. అనంతరం బ్లెడ్ క్యాంప్ లో రక్తదానం ఇచ్చే వారికి పండ్లు అందజేశారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలతో మాట్లాడుతూ బిల్లుపాడు గ్రామానికి క్రిష్ణ మూర్తి చేసిన సేవలని కొనియాడారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ మండల అధ్యక్షులు గొడుగు నూరి లక్ష్మరెడ్డి, సర్పంచ్ లు ఏనిక క్రిష్ణ వేణి,దీవెల వెంకటేశ్వర్లు, తోట రామారావు, పోట్రు స్వప్న, శరత్ బాబు, కటికి కిరణ్ కుమార్, గుర్రం. శ్రీనివాస రావు,ఉపసర్పంచ్ లు నునవత్ వెంకటేశ్వర్లు, రుద్రాక్ష రామక్రిష్ణ చారి,మాజీ ఎంపీటీసీ కొమ్మినేని ప్రభాకర్ రావు, మాజీ సర్పంచ్ వేమిరెడ్డి. క్రిష్ణ రెడ్డి, మాజీ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ దుండేటి వీర రెడ్డి, సొసైటీ చైర్మన్ తూము వీర భద్ర రావు, మాజీ జడ్పీటీసీ ముకరప్రసాద్, మండల కాంగ్రెస్ నాయకులు తుమ్మలపల్లి. రమేష్, రాయల రాము, గణేషుల రవి, సరికొండ. అప్పలరాజు, సామినేని. రామ అప్పారావు, రేగళ్ల రామారావు, షేక్ జమాల్ పాషా, అనుమోలు. బుద్ధి సాగర్, కోడూరు రాము,మరెళ్ల. మల్లి కార్జున్, తాళ్ల జోసెఫ్, పగడాల. లచ్చిరెడ్డి,రావుల గోపి గౌడ్, మాజీ సర్పంచ్ మేడి సితారములు, తదితరులు పాల్గొన్నారు.

## వనమా విశ్వేశ్వరరావును పరామర్శించిన మాజీ మంత్రి పువ్వాడ



**వైరా, (సింగిడి):** ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర కమిటీ ఉపాధ్యక్షుడు వనమా విశ్వేశ్వరరావు ఇటీవల అస్వస్థతకు గురయ్యారు. వైరా మున్సిపాలిటీ 12వ వార్డు మాజీ కౌన్సిలర్ గా, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులుగా సేవలందిస్తున్న విశ్వేశ్వర రావును ఆదివారం మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, బిఆర్ఎస్ పార్టీ వైరా నియోజకవర్గ ఇన్చార్జి ఆర్ జె సి కృష్ణ, పగడాల నాగరాజు, కట్టా కృష్ణార్జునరావ్, బాణాల వెంకటేశ్వరరావు, మాదినేని సునీత, ఏదునూరి శ్రీనివాసరావు, పలువురు బి ఆర్ఎస్ పార్టీ నాయకులు పరామర్శించారు.

## ముత్యాలమ్మ తల్లి కి నీళ్లు పోసి మొక్కులు చెల్లించుకున్న బిల్లుపాడు గ్రామ ప్రజలు



**తల్లాడ, (సింగిడి):** తల్లాడ మండలం బిల్లుపాడు గ్రామం లో మహిళలు అందరూ కలిసి బిందెలతో నీళ్లు తీసుకొని వర్షాలు పడాలని,వనరుడు కరుణించాలని, పంటలు పండాలని గ్రామం లో ఉన్న ముత్యాలమ్మ తల్లి బొడ్రాయి కి నీళ్లు పోసి పసుపు కుంకం వేసి, కొబ్బరికాయలు కొట్టి మొక్కులు చెల్లించుకున్నారు. ఇదే సమయంలో గ్రామం లో పండుగ వాతావరణం నెలకొన్నది అని తెలుస్తుంది.

## భిక్కనూర్‌కు గర్వకారణం..
## ప్రపంచ ఛాంపియన్‌షిప్‌కు రిశ్విత ఎంపిక

**భిక్కనూర్, (సింగిడి):** కామారెడ్డి జిల్లా భిక్కనూర్‌కు చెందిన యువ సెయిలర్ రిశ్విత జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ప్రతిభ చాటుతోంది. హైదరాబాద్‌లోని హుస్సేన్‌సాగర్‌లో నిర్వహించిన వై ఏ ఐ 6వ సికింద్రాబాద్ సెయిలింగ్ క్లబ్ యూత్ ఓపెన్ రెగట్టా--2026 పోటీల్లో వరుసగా రెండోసారి గోల్డ్ మెడల్ సాధించిన రిశ్వితకు తెలంగాణ గవర్నర్ చేతుల మీదుగా మెడల్, ట్రోఫీ అందజేశారు.



అంతేకాకుండా జూలై 30 నుంచి ఆగస్టు 7 వరకు ఇటలీలోని లేక్ గార్డాలో జరిగే కాడెట్ వరల్డ్ సెయిలింగ్ ఛాంపియన్‌షిప్--2026లో భారత్‌కు ప్రాతినిధ్యం వహించేందుకు రిశ్విత ఎంపికైంది. భిక్కనూర్‌కు చెందిన శ్రీకాంత్ గౌడ్--పద్మ దంపతుల కుమార్తె అయిన రిశ్విత ప్రస్తుతం హైదరాబాద్‌లోని యాచ్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్లో శిక్షణ పొందుతోంది. రిశ్విత సాధించిన విజయంపై స్థానికులు, క్రీడాభిమానులు హర్షం వ్యక్తం చేస్తూ ఆమెకు అభినందనలు తెలిపారు.



**కూతురు కలే మా కల..**

**ఆమె విజయమే మా గర్వం – తండ్రి శ్రీకాంత్ గౌడ్**

రిశ్విత తండ్రి శ్రీకాంత్ గౌడ్ మాట్లాడుతూ, సామాన్య కుటుంబానికి చెందిన తమ కుమార్తె ప్రపంచ స్థాయిలో పోటీపడే అవకాశం దక్కడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. చిన్నప్పటి నుంచే ఆమె ప్రతిభను గుర్తించి తమ శక్తిమేర ప్రోత్సాహం అందిస్తున్నామని తెలిపారు. ప్రపంచ ఛాంపియన్‌షిప్‌లోనూ రిశ్విత అత్యుత్తమ ప్రతిభ కనబర్చి దేశానికి, రాష్ట్రానికి, భిక్కనూర్‌కు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.

## కొండ ఉప్పలమ్మకు ఘన నివాళి..!

### సిఐటియురాష్ట్ర ప్రధాన కార్యదర్శిపాలడుగు భాస్కర్



**డోర్నకల్ /మరిపెడ (సింగిడి)::** సిఐటియు మహబూబాద్ జిల్లా నాయకులు భవన నిర్మాణ కార్మిక సంఘం మాజీ జిల్లా అధ్యక్షులు కొండ ఉప్పలయ్య సతీమణి కొండ ఉప్పలమ్మ (52) అకాల మరణం పొందడం బాధాకరమని సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్,భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వంగూరు రాములు,సిఐటియు రాష్ట్ర కార్యదర్శి జె వెంకటేష్, లు తెలిపారు. మండలంలోని అబ్బాయిపాలెం గ్రామంలో ఆదివారం ఆమే పార్ధేహానికి సందర్శించి పూలమాల లతో ఘనంగా నివాళులర్పించారు. కొండ ఉప్పల య్య ధైర్యంగా ఉండాలని కుటుంబ బాగోగులుచూసుకోవాలని నాయకులు భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండలకన్వీనర్ దుండి వీరన్న, కెవిపిఎస్ జిల్లా నాయకులు జిన్నా లచ్చయ్య, రైతు సంఘం నాయకులు నందిపాటి వెంకన్న, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు ఎర్ర వెంకన్న, తదితరులు ఉన్నారు.

## 28 ఎన్ హెచ్ ఎం ఉద్యోగుల ధర్నాను జయప్రదం చేయండి

### జిల్లా కార్యదర్శి ఏన్ సందీప్ ... వర్కింగ్ ప్రెసిడెంట్ వై సురేష్



**తల్లాడ, (సింగిడి):** జాతీయ ఆరోగ్య మిషన్ ఎన్ హెచ్ఎం ఉద్యోగుల ప్రధాన డిమాండ్ల సాధన కోసం జూలై 28, 2026న హైదరాబాద్ కోటి లోని కమిషనర్ ఆఫ్ ఫ్యామిలీ వెల్ఫేర్ కార్యాలయం ఎదుట భారీ శాంతియుత నిరసన కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలంగాణ వైద్య మరియు ప్రజారోగ్య ఉద్యోగుల సంఘం హెచ్1 యూనియన్ (ఐ ఎన్ టి యు సి) పిలుపునిచ్చింది. జీవో ఆర్ టి. నెంబర్. 1195 ప్రకారం పెరిగిన జీతాలను వెంటనే అమలు చేయాలని ఉద్యోగులు డిమాండ్ చేస్తున్నారు. రాష్ట్రవ్యాప్తంగా పనిచేస్తున్న ఎన్ హెచ్ ఎం ఉద్యోగులందరూ పెద్ద సంఖ్యలో హాజరై ఈ నిరసన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సంఘ నాయకులు జిల్లా కార్యదర్శి ఎన్ సందీప్ పిలుపునిచ్చారు. ఉద్యోగుల ఐక్యతే తమ హక్కుల సాధనకు బలమని, ప్రతి ఉద్యోగి తప్పనిసరిగా ఈ కార్యక్రమంలో పాల్గొని ప్రభుత్వానికి తమ గళాన్ని వినిపించాలని వారు కోరారు. "మన హక్కులు మన పోరాటం" అనే నినాదంతో నిర్వహించనున్న ఈ శాంతియుత నిరసనలో వేలాది మంది ఉద్యోగులు పాల్గొనే అవకాశం ఉందని తెలంగాణ వైద్య మరియు ప్రజా ఆరోగ్య ఉద్యోగుల ఉద్యోగుల సంఘం హెచ్1 యూనియన్ ఐ ఎన్ టి యు సి ఖమ్మం జిల్లా నాయకులు జిల్లా కార్యదర్శి ఎన్ సందీప్ వర్కింగ్ ప్రెసిడెంట్ వై సురేష్ ట్రెజరర్ శివ, జాయింట్ సెక్రెటరీ దేవయ్య ఉపేందర్, తెలిపారు

## దగ్గుల రఘుపతి రెడ్డి చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులు

### మంత్రి తుమ్మల నాగేశ్వరావు



**తల్లాడ, (సింగిడి):** మండల కేంద్రం లోని తల్లాడ బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాజీ ఎంపీటీసీ దగ్గుల రఘుపతి రెడ్డి గత కొంతకాలంగా అనారోగ్యం తో బాధపడుతూ హైదరాబాద్ లో ఒక ప్రవేట్ హాస్పటల్ లో చికిత్స పొందుతూ మృతి చెందినరు. విషయం తెలుసుకున్న వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు ఆదివారం రఘుపతి రెడ్డి కుటుంబన్ని పరామర్శించి,ఆయన చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులు హార్పించారు. రఘుపతి రెడ్డి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గొడుగునూరి. లక్ష్మరెడ్డి, మాజీ సర్పంచ్ వేమిరెడ్డి క్రిష్ణ రెడ్డి,మాజీ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ దుండేటి వీర రెడ్డి,కాంగ్రెస్ మండల నాయకులు తుమ్మలపల్లి. రమేష్,రాయల. రాము, దిరిశాల. నరసింహా రావు,అనుమోలు బుద్ధి సాగర్,సొసైటీ చైర్మన్ తూము. వీర భద్ర రావు,మాజీ సర్పంచ్ మేడి సీతారాములు తదితరులు పాల్గొన్నారు

## అల్లిబాబుకు నివాళులర్పించిన సత్తుపల్లి ఎమ్మెల్యే రాగమయి దయానంద్



**తల్లాడ, (సింగిడి):** ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతూ మృతిచెందిన తల్లాడ మండలంలోని బిల్లుపాడు గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు స్వర్గీయ బేగ్ అల్లిబాబుకు సత్తుపల్లి శాసనసభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ నివాళులర్పించారు. ఆదివారం ఆయన చిత్రపటానికి ఆమె పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. ఆయన సతీమణిని ఓదార్చి, కుమారుడు బేగ్ నాగులు మీరాను పరామర్శించారు. కుటుంబానికి అండగా ఉంటామని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఎనిక కృష్ణవేణి, కాంగ్రెస్ నాయకులు జక్కంపూడి కిషోర్, సామినేని రామ అప్పారావు, జానీమియా, జక్కంపూడి రమేష్, తదితరులు ఉన్నారు.

## కడుపునొప్పితో పురుగుమందు తాగి రైతు మృతి



**రేవల్లి (సింగిడి)::** వనపర్తి జిల్లా రేవల్లి మండలం తల్పునూరు గ్రామంలో విషాదం చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన కోల్ల బాలయ్య (39) గత కొంతకాలంగా కడుపునొప్పితో బాధపడుతున్నాడు. ఈ నెల 25వ తేదీ తెల్లవారుజామునసుమారు 3 గంటల సమయంలో నొప్పి తీవ్రంగా రావడంతో తట్టుకోలేక వ్యవసాయ పొలంలోచేనుకు కొట్టే పురుగుమందు తాగాడు. కుటుంబ సభ్యులు గమనించి వెంటనేనాగర్‌కర్నూల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు. అయితే చికిత్స పొందుతూ జులై 26వ తేదీ తెల్లవారుజామున సుమారు 1 గంట సమయంలోబాలయ్య మృతి చెందాడు. మృతుడి భార్య కోల్ల బంగారమ్మ ఫిర్యాదు మేరకుపోలీసులు కేసు నమోదు చేశారు. సంబంధిత ఎస్ఐ కేసు నమోదు చేసి దర్యాప్తుచేపట్టారు. మృతుడికి భార్యతో పాటు కేవలం 9 నెలల పాప ఉండటంతో కుటుంబంలోతీవ్ర విషాదం నెలకొంది. బాలయ్య మృతితో గ్రామంలో విషాదఛాయలుఅలుముకున్నాయి.

## రైతు వేదికలో విత్తనాల మేళ : కలెక్టర్ ఆదేశాలు

**వెల్దుర్తి, (సింగిడి):** రైతుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని, జిల్లా వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఈ నెల 27 నుండి 29 వ తేదీ వరకు జిల్లాలోని 12 రైతు వేదికల్లో విత్తన మేళా. కార్యక్ర మాలు నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఈ ఏడాది ఎల్ నినో ప్రభావం వలన వర్షపాతం లోటు ఏర్పడే అవకాశం ఉందని వాతావరణ శాఖ సూచించిందని తెలిపారు. ఈ నేపథ్యంలో తక్కువ నీటితో సాగు చేయ గల ప్రత్యామ్నాయ పంటలను ప్రోత్సహించడం ఈ విత్తన మేళా ముఖ్య ఉద్దేశమని ఆయన పేర్కొన్నారు. అనంతరం తక్కువ నీరు – ఎక్కువ లాభం ప్రత్యామ్నాయ పంటలు సాగుచేయాలని సూచించారు. రైతులు సాంప్రదాయ వరి సాగుకు బదులుగా ప్రత్యామ్నాయ పంటలను సాగు చేస్తే వర్షాభావ



పరిస్థితుల్లోనూ నష్టపోకుండా ఆర్థికంగా లాభపడ వచ్చని సూచించారు.

**మేళాలో అందుబాటులో ఉండే నాణ్యమైన విత్తనాలు**

కంది, పెసర, మినుము, మొక్కజొన్న, కూరగాయల విత్తనాలువిత్తన మేళాలు నిర్వహించే 21 రైతు వేదికలుఅల్లాదుర్గ్, రేగోడు శంకరంపేట(ఎ),టేక్మాల్, కౌడిపల్లి, చిల్పిచేడ్ కుల్చారం, వెల్దుర్తి,మాసాయి పేట, నర్సాపూర్, శివంపేట్, మనోహరాబాద్,తూప్రాన్, మెదక్, హవేలీఘన్పూర్, పాపన్నపేట్, శంకరంపేట ఆర్, చేగుంట,నర్సింగ్, నిజాంపేట, రామయంపేట, మండల క్లస్టర్ లలోవరి సాగుకు బదులుగా ప్రత్యామ్నాయ పంటలను సాగు చేయదలచిన రైతులు తమ సమీప రైతు వేదికలను సందర్శించి, అక్కడ అందుబాటులో ఉండే వ్యవసాయ శాఖ అధికారుల సూచనల మేరకు సరైన విత్తనాలను పొందాలని కలెక్టర్ సూచించారు. వ్యవసాయ శాఖ పర్యవేక్షణలో ఈ కార్యక్రమాలు సమర్ధవంతంగా నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. రైతులందరూ తేదీలు గుర్తుంచుకుని సమీప రైతు వేదికల్లో నిర్వహించే విత్తన మేళాలకు హాజరై ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఇట్టి కార్యక్రమాలకు ప్రజా ప్రతినిదులను ఆహ్వానించాలని వ్యవసాయ అధికారులను ఆదేశించారు.

## టిబిజికెఎస్‌లోకి సింగరేణి ఓవర్ మ్యాన్ల భారీ చేరికలు



**కొత్తగూడెం, (సింగిడి):** :యంలో తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం (టిబిజికెఎస్) ఆధ్వర్యంలో భారీ చేరికల కార్యక్రమం జరిగింది. కొత్తగూడెం ఏరియా పివికె-5 షాఫ్ట్ నుండి సూపర్ వైజర్లు (ఓవర్ మ్యాన్లు)గా విధులు నిర్వహిస్తున్న పలువురు బిఆర్ఎస్ రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర సమక్షంలో టిబిజికెఎస్ లో చేరారు. వారికి రవిచంద్ర గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి, సంఘంలోకి సాధరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా టిబిజికెఎస్ లో చేరిన గోల్కొండ నవీన్, ఎస్.కే. అలీమ్, సబ్బని వినీత్, వసీమ్, అజీజ్ లు మాట్లాడుతూ... "తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కెసిఆర్ చొరవతోనే తమకు ఓవర్ మ్యాన్లుగా ఉద్యోగాలు లభించాయి" అని హర్షం వ్యక్తం చేశారు. బిఆర్ఎస్ హయాంలోనే సింగరేణి కార్మికులకు కారుణ్య నియామకాల పునరుద్ధరణతో పాటు అనేక హక్కులు, సౌకర్యాలు లభించాయని, కెసిఆర్ గారి నాయకత్వంపై నమ్మకంతోనే తాము సంఘంలో చేరుతున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం ముఖ్య ప్రధాన కార్యదర్శి కాపు కృష్ణ, వైస్ ప్రెసిడెంట్ గడప రాజయ్య, సంయుక్త కార్యదర్శి వసికర్ల కిరణ్, మరియు సెంట్రల్ కమిటీ సభ్యులు బోరింగ్ శంకర్, ఈశ్వర్, వెంకటేష్, సూరజ్, అశోక్, రాములు, అన్వర్, వల్లల రాయాలింగు, కోటేశ్వరరావు, తిరుపతి తదితర ముఖ్య నాయకులు మరియు ప్రతినిధులు పాల్గొన్నారు



## న్యాయవాదిపై కౌంటర్ కేసు పెట్టిన ఎస్సై

### అక్రమ కేసు పై కోర్టులో తేల్చుకుంటానన్న న్యాయవాది



**అమరచింత, (సింగిడి):** ఉందే కోడ్ గ్రామానికి చెందిన పసుల నీరజ్ అడ్వకేట్ ప్రభుత్వ టెలికాం అడ్వైజరీ మెంబర్ తనపై నర్వ ఎస్సై పబ్బతి రమేష్ అక్రమ కేసు పెట్టాడని ఆదివారం స్థానిక విలేకరుల తో ఆయన అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ గ్రామంలో కుండల శ్రీనివాసులు అనే వ్యక్తి తన కులాన్ని దున్నుతుండగా తనపై ఆ కారణంగా పై దాడి చేస్తే న్యాయవాదులంతా సంఘటితంగా పోరాటం చేస్తే కుండల శ్రీనివాసులు పై కేసు నమోదు చేసి రిమాండ్ కు పంపారని తెలిపారు. ఈ విషయంపై కొందరు రాజకీయ స్వార్థంతో తన పై పక్షగట్టి కౌంటర్ కేసు ఎఫ్ ఐ ఆర్ 10/2026 సాక్షులుగా ఉన్న మరో ఇద్దరిపై అక్రమ కేసులు పెట్టారని ఆవేదన వ్యక్తం చేశారు. తన కేసును పట్టించుకోకపోవడంతో జిల్లా ఎస్పీకి ఫిర్యాదు చేసినందుకేఎస్ఐ తనపై కక్ష కట్టారని ఆరోపించారు. ఇలాంటి కేసులకు న్యాయవాదిలో వృత్తిలో ఉన్న తను అక్రమ కేసులకు భయపడనని ఈ విషయాన్ని కోర్టులో తేల్చుకుంటానని న్యాయవాది నీరజ్ అన్నారు.

## అలుపెరుగని కమ్యునిస్టు యోధుడు తరిమెల

### ... తరిమెల నాగిరెడ్డి వర్ధంతి

తరిమెల నాగిరెడ్డి (ఫిబ్రవరి 11, 1917 – జులై 28, 1976) అవిభక్త ఆంధ్ర ప్రదేశ్ కు చెందిన కమ్యూనిస్టు నాయకులలో ఒకరు. ఆయనను అందరూ టి.ఎన్ అని పిలిచేవారు. అనంతపురం జిల్లా తరిమెల గ్రామంలో ఫిబ్రవరి 11, 1917 న రైతు కుటుంబములో జన్మించారు.

పాఠశాల రోజుల నుండే సమాజం లోని




అసమానతలకు వ్యతిరేకంగా తిరుగుబాటు లక్షణాలు కనబరిచారు. మద్రాసు లోని లయోలా కళాశాలలో ఇంటర్మీడియట్ చదివేరోజుల్లో తన జాతీయతా భావాల కారణంగా కళాశాల యాజామాన్యానికి, ఆచార్యులతో నాగిరెడ్డికి పొసగ లేదు. లయోలా కళాశాల యాజమాన్యం నాగిరెడ్డికి జవహర్ లాల్ నెహ్రూ బహిరంగ ఉపన్యాసాలకు హాజరైనందుకూ, రామస్వామి ముదలి యారుకు, సత్యమూర్తికి మధ్య జరిగిన ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నందుకు, వ్యాసరచనా పోటీలలో మహమ్మద్ బిన్ తుగ్లక్‌ను ప్రశంసించినందుకు, అనేకసార్లు జరిమానా విధించింది.

నాగిరెడ్డి లయోలా కళాశాల తరువాత వారణాసి, బెనారస్ హిందూ విశ్వ విద్యాలయంలో విద్య నభ్యసించారు. వారణాసిలో ఉన్న నాలుగేళ్ళలో నాగిరెడ్డి కమలాదేవి ఛటోపాధ్యాయ, జయప్రకాశ్ నారాయణ్,అచ్యుత్ పట్వర్ధన్ వంటి వారిచే ప్రభావితు డయ్యారు. కమ్యూనిజం, మార్క్సిజంతో ఈయనకు వారణాసిలోనే పరిచయ మయ్యింది. రష్యన్ విప్లవము, స్టాలిన్ నాయకత్వం గురించి విస్తృతముగా చదివి, భారత దేశశంలో కూడా మార్క్సిజాన్ని అమలు చేయవచ్చని నమ్మటం ప్రారంభించారు. బెనారస్ హిందూ విశ్వవిద్యాలయం స్నాతకోత్సవంలో ఉపకులపతిని నిలదీశారు. మహాత్మా గాంధీకి అది తెలిసి తరిమెల నాగిరెడ్డి వైస్ ఛాన్సలర్‌కి క్షమాపణలు చెప్పాలని ఉత్తరం రాశారు. నాగిరెడ్డి అందుకు ఒప్పుకోలేదు. తిరస్కరించారు.

నాగిరెడ్డి తన ప్రభుత్వ వ్యతిరేక రాజకీయ కలాపల వల్ల అనేకమార్లు జైలుకు వెళ్లారి. 1940లో రెండవ ప్రపంచ యుద్ధ సమయంలో యుద్ధం, ఆర్థిక వ్యవస్థపై దాని ప్రభావం అన్న పుస్తకం వ్రాసి ప్రభుత్వము యొక్క ఆగ్రహానికి గురై జైలుకు వెళ్ళారు. తిరుచిరా పల్లి జైలునుండి విడుదల కాగానే తిరిగి 1941లో భారతీయ రక్షణ చట్టము కింద అరెస్టయ్యారు. 1946లో ప్రకాశం ఆర్డినెన్సు కింద అరెస్టయ్యి 1947లో విడుదల చేయబడ్డారు.

1952లో నాగిరెడ్డి మద్రాసు శాసన సభకు సి.పి.ఐ అభ్యర్థిగా అనంతపురం నియోజక వర్గం నుండి ఎన్నికయ్యారు. జైలులో ఉండి కూడా, ప్రముఖ కాంగ్రెస్ కాంగ్రేసు నాయకులు, తన బావ అయిన నీలం సంజీవరెడ్డిపై విజయం సాధించి సంచలనం సృష్టించిన ఘనత ఆయనకే దక్కింది. 1955లో కొత్తగా ఏర్పడిన పుట్లూరు నియోజక వర్గం నుంచి శాసనసభకు పోటీ చేసి తరిమెల రామచంద్రారెడ్డి చేతిలో ఓడిపోయారు. 1957లో అనంతపురం లోక్‌సభ నియోజక వర్గం నుండి 2వ లోక్‌సభకు ఎన్నికయ్యారు. తిరిగి 1962లో పుట్లూరు నియోజకవర్గం నుంచి ఆంధ్రప్రదేశ్ శాసనసభకు సి.పి.ఐ అభ్యర్థిగా పోటీచేసి తరిమెల రామచంద్రారెడ్డి ఓడించి ఎన్నికైనారు. 1967లో నియోజక వర్గాల పునర్విభజనలో పుట్లూరు నియోజకవర్గం రద్దుకాగా, సి.పి.ఐ (ఎం) అభ్యర్థిగా అనంతపురం నియోజకవర్గం నుండి మూడో సారి శాసనసభకు ఎన్నికయ్యారు. 1969లో మార్చి నెలలో శాసనసభా సభ్యత్వానికి రాజీనామా చేశారు. నాగిరెడ్డి రచనలలో ముఖ్యమైనది ఇండియా మార్ట్‌గేజ్డ్ (తాకట్టులో భారతదేశం).

1968లో నాగిరెడ్డి సి.పి.ఐ (ఎం) నుండి విడిపోయి ఆంధ్ర ప్రదేశ్ కోఆర్డినేషన్ కమిటీ ఆఫ్ కమ్యూనిష్ట్ రెవల్యూషనరీస్ (ఎ.పి.సి.సి.ఆర్) – ఆంధ్ర ప్రదేశ్ కమ్యూనిష్టు ఉద్యమకారుల సమన్వయ కమిటీని స్థాపించారు. సి.పి.ఐ (ఎం) కార్యకర్తలను కొత్తపార్టీలోకి ఆకర్షించడంలో సఫలం అయ్యారు. కొద్దికాలం ఎ.పి.సి.సి.ఆర్ అఖిల భారత కమ్యూనిష్టు ఉద్యమకారుల సమన్వయ కమిటీలో కలసివుంది. రెడ్డి 1976లో తను మరణించేదాకా ఎ.పి.సి.సి.ఆర్ నాయకునిగా కొనసాగారు. నాగిరెడ్డి 1976, జులై 28న మరణించారు.

**–రామ కిష్టయ్య సంగన భట్ల, సీనియర్ ఇండిపెండెంట్ జర్నలిస్ట్ కాలమిస్ట్...**
**9440595494**

## విఠలేశ్వర ఆలయం వద్ద మహాఅన్నదాన ం

**బోధన్ ప్రతినిధి, (సింగిడి):** బోధన్ మండలం కల్దుర్కి గ్రామంలో గల శ్రీ విఠలేశ్వర మందిరం వద్ద ద్వాదశి సందర్భంగా ఆదివారం మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ముందుగా వర్షాలు సమృద్ధిగా కురిసి పాడి పంటలు పండి ప్రజలు సుఖసంతోషా లతో జీవించాలని స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ జ్యోతి శంకర్ ,వీడిసి చైర్మన్ గంగాధర్ ,మాజీ సర్పంచ్ ప్రకాష్ పటేల్ ,గ్రామ పెద్దలు మొగులయ్య ,లక్ష్మణ్, రాంజీ ,దిగంబర్, గురూజీ ,అశోక్ , పిరాజీ, బాలు, శంకర్, పూజారులు సిద్దయ్యప్ప, ప్రసాద్, గ్రామస్తులు పాల్గొన్నారు.



## ఇంట్లో డ్యూటీకి వెళ్తున్నానని చెప్పి..

### పీఎస్‌లో ఫిర్యాదు చేసిన తండ్రి



**జవహర్ నగర్, (సింగిడి):** ఇంట్లో డ్యూటీకి వెళుతున్నాను అని చెప్పిన యువకుడు అదృశ్యమైన సంఘటన జవహర్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఎస్హెచ్ఓ సైదులు తెలిపిన కథనం ప్రకారం... మల్కాజిగిరి కి చెందిన ముఖిత్ (20) గత మూడు సంవత్సరాలుగా దమ్మాయిగూడ లోని 3ఎ వీల్స్ షాపులో పనిచేస్తున్నాడు. ముఖిత్ ఈనెల 24వ తేదీన తన సొంత ఇల్లు అయిన మల్కాజ్గిరి పరిధిలోని ఆనంద నగర్ కు వెళ్లి మరల తిరిగి ఈనెల 25వ తేదీన ఉదయం 9 గంటలకు దమ్మాయిగూడ లోని షాపుకు వెళ్తున్నానని చెప్పి దమ్మాయిగూడ కు వచ్చాడు. అయితే అదే రోజున ఉదయం 11 గంటలకు 3ఎ వీల్స్ షాప్ ఓనర్ అమరేందర్ రెడ్డి ముకిత్ తండ్రి జిలానికి ఫోన్ చేసి నీ కుమారుని స్కూటీ షాపు దగ్గర ఉందని డ్యూటీకి రాలేదని ఫోన్ ద్వారా తెలియజేశాడు. ఈ మేరకు వెంటనే జిలాని దమ్మాయిగూడకు వచ్చి తన కొడుకు గురించి చుట్టుపక్కల వెతికినా తెలిసిన వారి వద్ద వెతికినా, ముఖిత్ ఆచూకీ లభించలేదు. ఈ మేరకు తండ్రి జిలాని పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశాడు. మిస్సింగ్ కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## గోవుని జాతీయ జంతువుగా ప్రకటించాలి

### గోరక్ష అభియాన్ నాయకులు సుభాష్ చందర్



**సంగారెడ్డి బ్యూరో , (సింగిడి):** గోరక్ష అభియాన్ ఆధ్వర్యములో సోమవారం సంగారెడ్డి లో జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ కు వినతి పత్రం అందజేశారు. స్వామీజీ ల ఆదేశాల అనుసారం ఈ యొక్క కార్యకరమం నిర్వహించిందన్నారు. ఈ కార్యక్రమం స్థానిక హనుమాన్ మందిరం నుండి కలెక్టర్ ఆఫీస్ వరకు ర్యాలీ నిర్వహించారు. అయితే ఈ ర్యాలీలో గోమాతను తీసుకొని ఊరేగింపుగా కలెక్టర్ కార్యాలయం వరకు వచ్చారు. జిల్లా లోని సంతకాలు సేకరించిన 2 లక్షల సంతకాలను కలెక్టర్ కు పీడీఎఫ్ రూపములో ఇవ్వటం జరిగింది. అంతరం అక్కడ వచ్చిన కార్యకర్తలను ఉద్దేశించి అభియాన్ నాయకులు సుభాష్ చందర్ , షెరీన్ సింగ్ ,సోహన్ లాల్ దహిమ కాన్సిలర్ జగన్ .దామోదర్ రెడ్డి మాట్లాడుతూ దేశం మొత్తం ఒకే రోజున కలెక్టర్ లకు వినతి పత్రాలు ఇస్తున్నామన్నారు. దేశంలో గోసంతతిని కాపాడాలి గోమాత లేకుంటే దేశము లేదని వారు నినాదాలు చేస్తూ పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు.

1.గోవుని జాతీయ జెంతుగా ప్రకటించాలని
2.రాష్ట్రంలో దేశంలో ప్రత్యేకమైన మంత్రిశాఖ ఉండాలని
3.గోశాలకు ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకోవాలని
4 గో ఆధారిత వ్యవసాయం కోసం రైతులకు సహాయ ము అందించాలన్నారు. తెలంగాణ ప్రభుత్వం గో రక్షణ చట్టం ఉన్న అమలు చేయటం లో నిలక్ష్యం చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ద్వారకా రవి ప్రకాష్ జి . రాథోడ్ బద్రి మహారాజ్ ,పరమేష్, సునీల్ సాయి, సంతోష్ గో భక్త కార్యకర్తలు పాల్గొన్నారు.

## బచ్చయ్య కుటుంబానికి సాయం



**ఆమనగల్లు, (సింగిడి):** అమనగల్లు మండలం శెట్టిపల్లి గ్రామానికి చెందిన శెట్టిపల్లి బచ్చయ్య అనారోగ్యంతో మృతి చెందడంతో వారి కుటుంబం తీవ్ర విషాదంలో మునిగిపోయింది. ఈ నేపథ్యంలో బాధిత కుటుంబాన్ని పరామర్శించిన గ్రామ సర్పంచ్ తెల్గమల్ల జంగమ్మ వెంకటయ్య, ఉప సర్పంచ్ బాలగోని కృష్ణ ప్రసాద్ తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ ఆర్థిక సహాయం అందజేశారు. కుటుంబ పెద్దను కోల్పోవడం తీరని లోటని పేర్కొంటూ, కష్టకాలంలో అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు, గ్రామ నాయకులు పాల్గొని మృతుడికి నివాళు లర్పించారు.

### శాంతి భద్రతలు పరిరక్షించడానికి

## కృషి చేయాలి

### ఎస్‌ఎచ్ఓ వెంకటేశ్వర్లు




**ఆమనగల్లు, (సింగిడి):** ప్రజలకు అందుబాటులో ఉంటూ శాంతి భద్రతలు పరిరక్షించడానికి కృషి చేయాలనీ పోలీస్ స్టేషన్ ఎస్ఎచ్ఓ ఎస్. వెంకటేశ్వర్లు అన్నారు. 2020 బ్యాచ్‌కు చెందిన సబ్-ఇన్స్పెక్టర్ ఎ. సంతోష్ కుమార్ రెడ్డి సోమవారం ఆమనగల్లు పోలీస్ స్టేషన్‌లో ఎస్హెచ్ఓ వెంకటేశ్వర్లుకు రిపోర్ట్ చేసి విధుల్లో చేరారు. గతంలో చేవెళ్ల, శంకర్పల్లి పోలీస్ స్టేషన్లలో సమర్థవంతంగా సేవలందించిన సంతోష్ కుమార్ రెడ్డికి పోలీస్ స్టేషన్ సిబ్బంది ఘన స్వాగతం పలికారు. స్నేహపూర్వక పోలీసింగ్‌తో పాటు పెండింగ్ కేసుల సత్వర పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించాలని ఈ సందర్భంగా సూచించారు. అనంతరం సబ్-ఇన్స్పెక్టర్ ఎ. సంతోష్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ మండల ప్రజలకు అందుబాటులో ఉంటూ శాంతి భద్రతలు పరిరక్షించడానికి కృషి చేస్తానని, శాంతి భద్రతల పరిరక్షణ ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. అక్రమ వ్యాపారాలు చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని, మండలంలో ఎలాంటి ఫిర్యాదులు ఉన్న నేరుగా పోలీసు స్టేషన్ లో సంప్రదించాలన్నారు.

# పర్యావరణ పరిరక్షణ ప్రతిఒక్కరి రాజ్యాంగబద్ధమైన బాధ్యత

పర్యావరణ సమస్యలపై విద్యాధికారులు ఉద్యమస్ఫూర్తితో కదలాలి
ప్రతిఫలాల కోసం కాదు, పుడమి పరిరక్షణ కోసం నిస్వార్థ సేవ చేయాలి
విద్యాశాఖ అధికారుల శిక్షణ కార్యక్రమంలో పర్యావరణవేత్త ప్రొఫెసర్ పురుషోత్తం రెడ్డి పిలుపు








**ఆమనగల్లు, (సింగిడి):** ప్రకృతిని కాపాడటం, పర్యావరణాన్ని పరిరక్షించడం ప్రతి భారత పౌరుడి రాజ్యాంగబద్ధమైన ప్రాథమిక విధి అని ప్రముఖ పర్యావరణవేత్త ప్రొఫెసర్ పురుషోత్తం రెడ్డి పేర్కొన్నారు. కౌన్సిల్ ఫర్ గ్రీన్ రెవల్యూషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన రెండు రోజుల విద్యాశాఖ అధికారుల శిక్షణ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన, సమాజంలో పెరుగుతున్న పర్యావరణ, సామాజిక సమస్యలపై ముఖ్యంగా ఉపాధ్యాయులు బాధ్యతాయుతంగా స్పందించాలని పిలుపునిచ్చారు. ఉపాధ్యాయులు పాఠ్యాంశాల బోధనకే పరిమితం కాకుండా దేశంలో, ప్రపంచంలో చోటుచేసుకుంటున్న పర్యావరణ, సామాజిక పరిణామాలపై నిరంతరం అవగాహన పెంపొందించుకోవాలని సూచించారు. సమాజానికి సరైన దిశానిర్దేశం చేయడం ఉపాధ్యాయుల అసలైన బాధ్యత అని ఆయన స్పష్టం చేశారు. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 51ఏ ప్రకారం పర్యావరణ పరిరక్షణ ప్రతి పౌరుడి ప్రాథమిక విధి అని గుర్తు చేశారు. ప్రపంచం ప్రస్తుతం గ్లోబల్ వార్మింగ్, వాతావరణ మార్పులు, జీవ వైవిధ్య క్షీణత వంటి తీవ్రమైన సవాళ్లను ఎదుర్కొంటోందని ఈ తరుణంలో విద్యాధికారులు ఉపాధ్యాయులు సమాజంలో ఉద్యమాన్ని పర్యావరణ ఉద్యమాన్ని అద్భుతం చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం సీజీఆర్ వ్యవస్థాపకులు లక్ష్మారెడ్డి,మాజీ ఆర్టిఏ కమిషనర్ దిలీప్ రెడ్డి, ప్రముఖ విద్యావేత్త మాత్రమే ఉపేందర్ రెడ్డి లు మాట్లాడుతూ ప్రభుత్వ బాధ్యత మాత్రమే కాదని సమాజంలో వివిధ వర్గాలతో కలిసి పనిచేసినప్పుడే భావితరాలకు హరిత భవిష్యత్తును అందించగలమని అన్నారు. ఈ కార్యక్రమంలో పర్యావరణ శాస్త్రవేత్తలు సాయి భాస్కర్ రెడ్డి, ఉమామహేశ్వర్ రెడ్డి, వైఈఎల్పి రాష్ట్ర కోఆర్డినేటర్ యానాల వెంకటరెడ్డి, సుస్థిర పుడమి ఎడిటర్ రమేష్ రావు సిజిఆర్ ప్రతినిధులు నవ్య, వైష్ణవి, సాక్షి,రజినీకాంత్,నగేష్,శంకరయ్య,మద్దిలేటి, శివశంకర్, హనుమంత తదితరులు పాల్గొన్నారు.

### దరఖాస్తులనుజాప్యం లేకుండా

## వెంటనే పరిష్కరించండి

### అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ ఆదేశం



**మేడ్చల్ కలెక్టరేట్ ,(సింగిడి):** ప్రజావాణిలో స్వీకరించిన దరఖాస్తులను సంబంధిత శాఖల అధికారులకు అందజేస్తూ జాప్యం లేకుండా సత్వరమే అర్జీలను పరిశీలించి పరిష్కరించాలని మేడ్చల్ మల్కాజిగిరి అదనపు జిల్లా కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ అధికారులను ఆదేశించారు. సోమవారం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారులను అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి తో కలిసి అదనపు కలెక్టరు (106) దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టరు మాట్లాడుతూ ఎంతో వ్యయ, ప్రయాసలకోర్చుకొని వారి సమస్యలను పరిష్కరిస్తామనే నమ్మకంతో ప్రజలు మన వద్దకు వస్తారని, వారి నమ్మకాన్ని నిలబెట్టాల్సిన బాధ్యత మనందరి పైన ఉన్నదని అదనపు కలెక్టర్ తెలిపారు. ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని దరఖాస్తుల పరిశీలనలో ఏలాంటి జాప్యం లేకుండా చూడాలని అదనపు కలెక్టరు అన్నారు. అదేవిధంగా తిరస్కరించే దరఖాస్తుల గురించి తిరస్కరణకు గల కారణాలను తప్పనిసరిగా వివరంగా అర్జీదారులకు తెలియజేయాలని అధికారులకు సూచించారు. స్వీకరించిన దరఖాస్తులపై తీసుకున్న చర్యల వివరాలను ఆన్ లైన్ లో వెంట వెంట నమోదు చేయాలని సంబంధిత అధికారులకు అదనపు కలెక్టరు సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

### పట్నం కుటుంబాన్ని పరామర్శించిన

### ఎమ్మెల్యే మాధవరం కృష్ణా రావు, ఎమ్మెల్సీ శంబీపూర్ రాజు




**కుత్బుల్లాపూర్, (సింగిడి):** శాస్త్రమండలి ప్రభుత్వ విప్ పట్నం మహేందర్ రెడ్డి కుటుంబాన్ని కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎమ్మెల్సీ శంబీపూర్ రాజు సోమవారం పట్నం మహేందర్ రెడ్డి కుటుంబం నివసిస్తున్న షాబాద్ లోని ఆయన నివాసానికి వెళ్లి పరామర్శించారు. పట్నం మహేందర్ రెడ్డి, పట్నం నరేందర్ రెడ్డిల తల్లి రుక్కమ్మ మృతి చెందిన నేపథ్యంలో షాబాద్ లోని వారి నివాసానికి వెళ్లి ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వారితో పాటు పట్నం అవినాష్ రెడ్డి, కుటుంబానికి తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు. రుక్కమ్మ పవిత్ర ఆత్మకు భగవంతుడు శాంతిని ప్రసాదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కూకట్పల్లి నియోజకవర్గం బీఆర్ఎస్ కోఆర్డినేటర్ సతీష్ అరోరా, కొలన్ ప్రభాకర్ రెడ్డి, పూడూరు మాజీ జెడ్పిటిసి సత్యనారాయణ రెడ్డి, నర్సింగ్ రావు, ధర్మారెడ్డి , జిన్నారం వెంకటేష్ గౌడ్, భాస్కర్ రెడ్డి, బాలకృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## తలకొండపల్లిలో 'సర్' ని పరిశీలించిన ఎమ్మెల్యే నారాయణరెడ్డి





**ఆమనగల్లు, (సింగిడి):** తలకొండపల్లి మండల పరిధిలోని ఖానాపూర్ గ్రామంలో 36,37 భూత్‌లలో కొనసాగుతున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (సర్ )కార్యక్రమాన్ని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా పోలింగ్ కేంద్రాలను సందర్శించిన ఎమ్మెల్యే ఓటరు జాబితా సవరణ, కొత్త ఓటర్ల నమోదు, ఓటరు వివరాల మార్పులు, దరఖాస్తుల స్వీకరణ తదితర ప్రక్రియలను పరిశీలించి మిగిలిన ఓటర్ల జాబితాను పూర్తి చేయాలని బిఎల్ఎ ,బిఎల్ఓ లతో సమీక్ష నిర్వహించారు. ఎన్నికల సంఘం మార్గదర్శకాలకు అనుగుణంగా అర్హులైన ప్రతి ఓటరికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సర్ కార్యక్రమాన్ని పారదర్శ కంగా, వేగవంతంగా నిర్వహించాలని వారు సూచించారు. కార్యక్రమంపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించి, అర్హులైన ప్రతి ఒక్కరూ తమ ఓటరు వివరాలను నమోదు చేసుకోవడం లేదా సవరించుకోవడానికి అవసరమైన సహకారం అందించాలని ఆదేశించారు. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత విలువైనదని, అర్హులైన ప్రతి పౌరుడి పేరు ఓటరు జాబితాలో ఉండేలా అధికారులు బాధ్యతాయుతంగా, నిబద్ధతతో పనిచేయాలని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పిసిసి సభ్యులు శ్రీనివాస్ గౌడ్, గ్రామ సర్పంచ్ అనిత శ్రీనివాస్, ఉప సర్పంచ్ గోపాల్, ,వార్డ్ మెంబర్స్ రాజేందర్ నాయక్, రఘుమరెడ్డి, ప్రవీణ్, బాలరాజ్,కాంగ్రెస్ నాయకులు మాజీ సర్పంచ్ రమేష్ యాదవ్,భగవాన్ రెడ్డి దేవిడ్, నర్సింహా రెడ్డి జంగయ్య, గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### దళితుల జోలికొస్తే

## కఠిన చర్యలు తప్పవు

### గాలి వినోద్ కుమార్

### బాధిత కుటుంబాలకు న్యాయం జరగకపోతే ఆమనగల్ లో జెన్ జీ పోరాటానికి సిద్ధం



**ఆమనగల్లు, (సింగిడి):** ఆమనగల్లు పట్టణంలో దళిత కుటుంబాలపై అక్రమ కేసులు నమోదు చేయడం పట్ల రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా (ఆర్పీఐ) రాష్ట్ర అధ్యక్షులు గాలి వినోద్ కుమార్ తీవ్రస్థగ్రాన్ని వ్యక్తం చేశారు. సోమవారం ఆమనగల్లు పట్టణ కేంద్రంలోని డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి అంబేద్కర్ యువజన సంఘం ఉపాధ్యక్షులు వస్పుల సురేష్ ఆధ్వర్యంలో ప్రొఫెసర్ డాక్టర్"గాలి వినోద్ కుమార్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నవచైతన్య కాలనీలో ఎల్లమ్మ తల్లి ఆలయ భూమిని ఆక్రమించేందుకు కొంతమంది ప్రయత్నిస్తున్నారని, దీనిని అడ్డుకున్న 12 దళిత కుటుంబాలపై కౌలూరు కృష్ణదేవి అక్రమ కేసులు పెట్టించారని ఆరోపించారు. దళిత సమాజం ఆధిపత్యం చెరలో నిత్యం అణిచివేతకు గురవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. బాధిత కుటుంబాలకు తక్షణమే న్యాయం చేయాలని, లేనిపక్షంలో ఆమనగల్లు కేంద్రంలో పెద్ద ఎత్తున 'జెన్ జీ' తరహా పోరాటం నిర్వహిస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కందుకూరు డివిజన్ ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు జంతుక శంకర్, అంబేద్కర్ యువజన సంఘం ఉపాధ్యక్షులు వస్పుల సురేష్ అడ్వకేట్ జీవన్ కుమార్ ,డొక్కా పురుషోత్తం, హఫీజ్, రామచంద్రయ్యా,వస్పుల కృష్ణ,జంతుక శివ,మహేష్, యాదగిరి,శ్రీరామ్, అబ్రహం తదితరులు పాల్గొన్నారు.

### మృతుడి కుటుంబానికి

## హెల్పింగ్ హాండ్స్ చేయూత..



**రేవల్లి (సింగిడి):** వనపర్తి జిల్లా రేవల్లి మండల పరిధిలోని తల్పునూర్ గ్రామానికి చెందిన కోళ్ల బాలయ్య (39) కడుపునొప్పి భరించలేక శుక్రవారం తెల్లవారుజామున పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. కుటుంబ సభ్యులు వెంటనే ఆసుపత్రికి తరలించి చికిత్స అందించినప్పటికీ, పరిస్థితి విషమించ డంతో శనివారం తెల్లవారుజామున మృతి చెందాడు. ఈ ఘటనతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. విషయం తెలుసుకున్న గ్రామ డాక్టర్ బి. ఆర్. అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలోని హెల్పింగ్ హాండ్స్ గ్రూప్ సభ్యులు మృతుడి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా వారి కష్టసమయంలో అండగా నిలుస్తూ రూ. 5,000 నగదు ఆర్థిక సాయాన్ని అందజేశారు. కుటుంబానికి ధైర్యం చెబుతూ, ఇలాంటి క్లిష్ట పరిస్థితుల్లో సమాజం అండగా ఉంటుందని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ బి. ఆర్. అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు, హెల్పింగ్ హాండ్స్ గ్రూప్ సభ్యులు పాల్గొని మృతుడి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. గ్రామంలో అవసరమైన వారికి భవిష్యత్తు లోనూ హెల్పింగ్ హాండ్స్ ద్వారా సేవా కార్యక్రమాలు కొనసాగిస్తామని సభ్యులు తెలిపారు.



• సర్పంచ్ ఏల్పుల సరిత

## సిబ్బంది కొరతతో ఇబ్బంది

**మహాదేవపూర్ జులై 27, (నినాదం);** జయశంకర్ భూపాలపల్లి జిల్లా

మహాదేవపూర్ మండలం మద్దులపల్లి గ్రామపంచాయతీలో సిబ్బంది కొరతతో ఇబ్బందులు ఎదుర్కొం టున్నామని సర్పంచ్ ఎల్పుల సరిత మహాదేవపూర్ ఎంపీడీఓ రవీంద్రనాథ్ కు వినతిపత్రం అందజేశారు. గ్రామపంచా యతీలో సిబ్బంది కొరత కారణంగా గ్రామాభివృద్ధి, పారిశుద్ధ్య నిర్వహణలో తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని ఆమె ఎంపీడీఓకు తెలిపారు. ఈసంద ర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామపం చాయతీలో తగిన సిబ్బంది లేకపోవడంతో రోజువారీ పనులను సమర్థవంతంగా నిర్వహించడం కష్టంగా మారిందన్నారు. వర్షాకాలం మొదలైన నేపథ్యంలో పారిశుద్ధ్య కార్యక్రమాలు, చెత్త సేకరణ, సైడ్ కాలువల శుభ్రపరిచే పనులు చేపట్టడంలో తీవ్ర ఇబ్బందులు ఎదురవుతు న్నాయని తెలిపారు. అలాగే గ్రామపంచాయతీ ట్రాక్టర్‌కు డ్రైవర్ లేకపోవడంతో చెత్త తరలింపు, పారిశుద్ధ్య పనులు సకాలంలో నిర్వహించలేక పోతున్నామని ఎంపీడీవో దృష్టికి తీసుకెళ్లినట్లు ఆమె పేర్కొన్నారు. గ్రామ ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు అవసరమైన సిబ్బందిని, ట్రాక్టర్ డ్రైవర్‌ను వెంటనే నియమించి సమస్యను పరిష్కరిం చాలని ఎంపీడీఓకు అందించిన వినతిపత్రంలో కోరారు.

### ఫస్ట్ ఎయిడ్ సెంటర్ లో అర్హతకు మించి వైద్యం చేయొద్దు..

### డిఎంహెచ్ఓ డాక్టర్ రవి రాథోడ్



**డోర్నకల్ /(సింగిడి):** : మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండల కేంద్రంలో అర్హతలకు మించి వైద్య చికిత్సలు చేస్తున్న వెంకన్న ఫస్ట్ ఎయిడ్ సెంటర్ పై ఆకస్మిక తనిఖీలు చేసి సీజ్ చేసిన జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రవి రాథోడ్, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో అర్హతలకు మించి ప్రజలకు వైద్యం చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.




సిన్మా సింగిడి
Cinma Singidi

మంగళవారం
28-7-2026

singidinews@gmail.com


# 'మామ్' సీక్వెల్‌లో ఖుషీ.. నవంబరులో రిలీజ్?

ప్రముఖ నటి శ్రీదేవి చివరి చిత్రం 'మామ్' ప్రేక్షకుల మనసులో చెరగని ముద్ర వేసింది. ఇప్పుడు ఆ సినిమా సీక్వెల్‌తో ఆమె చిన్న కుమార్తె ఖుషీ కపూర్ ) ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారు.

'ది ఆర్చీస్' చిత్రంతో తెరంగేట్రం చేసిన ఖుషీ.. ఆ తర్వాత, 'నాదానియాన్', 'లవ్యాపా'వంటి చిత్రాల్లో నటించారు. కానీ అవి ఆశించిన విజయాలు సాధించలేదు. తాజాగా 'మామ్ 2'తో సరికొత్త అధ్యాయాన్ని ప్రారంభించేందుకు సిద్ధమయ్యారు. గిరీశ్ కోహ్లీ దర్శకత్వంలో, బోనీ కపూర్ నిర్మిస్తున్న ఈ చిత్రాన్ని నోయిడా, గ్రీస్ ప్రాంతాల్లో అత్యంత భారీ స్థాయిలో చిత్రీకరించారు. ఈ ఏడాది నవంబరులో థియేటర్లలో విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు సమాచారం. ఈ చిత్రంలో ఖుషీ ప్రధాన పాత్రలో, జిషు సేన్‌గుప్తా, కరిష్మా తన్నా కీలక పాత్రల్లో కనిపించనున్నారు.

ఇక, రవి ఉద్యావార్ దర్శకత్వంలో 2017లో వచ్చిన 'మామ్' చిత్రం శ్రీదేవి సుదీర్ఘ సినీ ప్రయాణంలో ఆఖరి చిత్రం. 2018 ఫిబ్రవరిలో ఆమె కన్నుమూసిన అనంతరం, ఈ చిత్రంలో ప్రదర్శించిన నటనకు ఉత్తమ నటి జాతీయ పురస్కారానికి లభించింది.

# స్పైడర్ మ్యాన్ బ్రాండ్ న్యూ డే'కి సెన్సార్ క్లియరెన్స్!



హాలీవుడ్ మోస్ట్ అవైటెడ్ మూవీ 'స్పైడర్ మ్యాన్: బ్రాండ్ న్యూ డే' భారత్‌లో విడుదలకు సిద్ధమవుతోంది. ఈ క్రమంలో భారత సెన్సార్ బోర్డు ఈ చిత్రానికి 'యూఏ 13' సర్టిఫికెట్‌ను జారీ చేసింది. సినిమాలోని కొన్ని సన్నివేశాలపై అభ్యంతరం వ్యక్తం చేసింది. భారత్‌లో విడుదలయ్యే వెర్షన్ కోసం సీబీఎఫ్‌సీ కొన్ని మార్పులను సూచించింది. మూవీలోని రెండు ముద్దు సన్నివేశాలను తొలగించింది. మూడు చోట్ల వచ్చే అభ్యంతరకర సంభాషణలను ఆడియోతో పాటు సబ్‌టైటిల్స్ నుంచి మ్యూట్ చేయాలని ఆదేశించింది. మద్యానికి సంబంధించి హెచ్చరిక బోర్డును ప్రదర్శించాలని మేకర్స్‌కు స్పష్టం చేసింది. సెన్సార్ పూర్తయిన తర్వాత ఈ సినిమా 144 నిమిషాల 52 సెకన్లతో విడుదల కానుంది.


మార్వెల్ సినిమాటిక్ యూనివర్స్‌లో ఇది 38వ చిత్రం కాగా.. 'స్పైడర్ మ్యాన్' సిరీస్‌లో నాలుగో భాగం. ఈ చిత్రంలో టామ్ హాలండ్ సరసన జెండాయా కథానాయికగా నటిస్తున్నారు. వీరితో పాటు సేడీ సింక్, జాకబ్ బాటలాన్ తదితరులు కీలక పాత్రలు పోషించారు. భారత్‌లో ఈ సినిమా జులై 30న ప్రేక్షకుల

21 పులులను వేటాడిన వీరుడిని మనువాడిన వీరనారి..

# ఎవరీ బెలవాడీ మల్లమ్మ?

ఛత్రపతి శివాజీ గురించి కొత్తగా పరిచయం చేయక్కర్లేదు. మరి ఆయన సైన్యంతో తలపడిన బెలవాడీ మల్లమ్మ పేరు ఎప్పుడైనా విన్నారా? ఆమె ప్రదర్శించిన ధైర్యసాహసాల గురించి తెలుసా? ఈ తరం ప్రేక్షకుల కోసం ఆమె చరిత్రను ఆవిష్కరించడానికి సిద్ధమైంది 'ది ప్రైడ్ ఆఫ్ భారత్: ఛత్రపతి శివాజీ మహారాజ్' చిత్రబృందం. పాన్‌ఇండియా హీరో రిషబ్ శెట్టి టైటిల్ రోల్ పోషిస్తున్న ఈ చిత్రంలో బెలవాడీ మల్లమ్మ పాత్రకు బాలీవుడ్ నటి భూమిపెడ్నేకర్ తాజాగా ఎంపికైంది. ఈ నేపథ్యంలో బెలవాడీ మల్లమ్మ జీవితంలోని ఆసక్తికరమైన అంశాలు మీకోసం.





# సెప్టెంబర్‌లో మహేంవద్రగిరి వారహి



సుమంత్ హీరోగా సంతోష్ జాగర్లమూడి ప్రధానపాత్రలో తెరకెక్కుతోన్న చిత్రం 'మహేంద్రగిరి వారాహి' సోషియో ఫాంటసీ చిత్రాన్ని సెప్టెంబర్ 11న విడుదల చేయనున్నట్లు టీమ్ వెల్లడించింది. ఈ సినిమా కోసం రెండున్నరేళ్లు చర్చలు జరిగినట్లు సుమంత్ తెలిపారు. మధ్యలో ఈ సినిమా సందిగ్ధంలో పడిందని గుర్తుచేసుకున్నారు. ఇందులో ట్విస్ట్‌లు చాలా ఉన్నాయని తెలిపారు. ఓ స్టార్ హీరో దాదాపు 20 నిమిషాలు కనిపిస్తారని నిర్మాత మధు వెల్లడించారు. కథ నచ్చడంతో వెంటనే ఓకే చేశారు. వారాహి అమ్మవారిగా నటించారా లేదా.. మరేదైనా పాత్రలో కనిపిస్తారా అనేది స్క్రీన్‌పై చూసి తెలుసుకోవాలి. సంతోష్‌కు ఆధ్యాత్మికత, చరిత్ర గురించి చాలా విషయాలు తెలుసు. మొదట అనుకున్న కథలో కొన్ని మార్పులు చేసి దీన్ని రూపొందించాం. ఇందులో నటించడం చాలా ఆసక్తిగా అనిపిస్తోంది.

Printed,published & Owned by P. Sunitha Reddy on behalf of Flamingo Media Networks, Printed at Sree Seshasai Enterprises Plot no.98/1, Co-operative Industrial Estate, Gandhi Nagar, Near Balanagar, Medchel Malkajgiri Dist.Hyderabad Telangana 500037.and Published from PLOT NO 74 A/D, KAMAKSHI NILAYAM, ESHWARIPURI COLONY, SAINIKPURI, MEDCHAL MALKAJGIRI, TELANGANA - 500094.
Editor : Dussa Shivaprasad, PRGI.NO. TGTEL/26/A4370. Cell 8179799090